


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 7 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శనివారం 27 సెప్టెంబర్ 2025 | పేజీలు : 12 | వెల : 2/-




# ఏపీ.. లాజిస్టిక్స్ హబ్

- టూరిజం, పరిశ్రమలు, క్వాంటమ్ కంప్యూటింగ్‌లోనూ నం.1 కావాలి
- రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధే లక్ష్యం
- విశాఖలో జీఎంఆర్ ఏవియేషన్ వర్సిటీ,లాజిస్టిక్స్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం
- పారిశ్రామికవేత్తలకు నాడు నరకం
- ఎమ్మెల్యేలూ..అభివృద్ధికి అడ్డుపడొద్దు
- అజమాయిషీకి ప్రయత్నిస్తే సహించను
- అసెంబ్లీలో సీఎం చంద్రబాబు స్పష్టీకరణ

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

లాజిస్టిక్స్, రవాణా, పరిశ్రమలు, క్వాంటమ్ కంప్యూటింగ్, టూరిజం రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తంచేశారు. తెలుగువారంతా నంబర్‌వన్‌గా ఉండాలని, ప్రపంచంలోనే భారత్ ముందుండాలని చంద్రబాబు ఆకాంక్షించారు. లాజిస్టిక్స్, పరిశ్రమలు, ఉపాధి, ఉద్యోగావకాశాలు తదితర అంశాలపై శుక్రవారం అసెంబ్లీలో జరిగిన ప్రత్యేక చర్చలో ఆయన మాట్లాడారు. లాజిస్టిక్స్ అంశంపై సభలో తొలిసారి మాట్లాడుతున్నానని చంద్రబాబు తెలిపారు. "వస్తురవాణాతోపాటు ప్రయాణికుల రవాణా రంగాలనూ మరింత అభివృద్ధి చేస్తాం. దేశ రవాణా రంగ వ్యయం రూ.24.07 లక్షల కోట్లు. జీడీపీలో లాజిస్టిక్స్ వాటా 7.97శాతం. రవాణారంగంలో రహదారి వాటా 41శాతం. లాజిస్టిక్స్ వ్యయాన్ని తగ్గించాల్సిన అవసరంఉంది. తూర్పు తీర ప్రాంతంలో ఉన్న రాష్ట్రం మనది. అందువల్ల వస్తురవాణా రంగంలో మనమే కీలకం. లాజిస్టిక్స్ యాజమాన్య నిర్వహణలో ప్రత్యేక ఎకో సిస్టమ్ అభివృద్ధి చేస్తాం. రైల్, రోడ్, విమాన, జల రవాణాతోపాటు పైప్‌లైన్‌ద్వారా గ్యాస్, నీరులాంటివి రవాణా చేయవ చ్చు. మల్టీ మోడల్ - మిగతా2లో






# లడ్డూ సిట్‌కు పచ్చజెండా

- హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టు స్టే
- తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యిపై సిట్ యథావిధిగా దర్యాప్తు చేయవచ్చు
- నిర్దిష్ట అధికారిని దర్యాప్తు బృందం నియమించుకుంటే తప్పేంటి?
- మొత్తం పర్యవేక్షణ సీబీఐ డైరెక్టర్‌దే కదా!.. చీఫ్ జస్టిస్ గవాయ్ అసహనం
- వైవీ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్నకు త్రిసభ్య ధర్మాసనం నోటీసులు

2000

## ఉక్రెయిన్ వ్యూహంపై పుతిన్‌తో మోదీ చర్చలు!



- ట్రంప్ సుంకాల ఫలితం
- నాటో చీఫ్ ప్రకటన
- ఉక్రెయిన్‌పై మీ వ్యూహమేమిటని భారత ప్రధాని మోదీ రష్యా అధ్యక్షుడు పుతిన్‌ని అడిగారు
- అమెరికా అధ్యక్షుడు విధించిన సుంకాలు ఎదుర్కొంటున్న కారణంగానే ఉక్రెయిన్‌పై మీ వ్యూహం ఏమిటని పుతిన్‌ని మోదీ అడిగారు

5లో



## ముగిసిన మిగ్-21 శకం

**చండీగఢ్‌లో తుది వీడ్కోలు**

**62 ఏండ్లు విశిష్ట సేవలు**

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

భారత వైమానిక దళంలో సుదీర్ఘ కాలం(62 ఏండ్లు) సేవలందించిన మిగ్–21 విమానాల శకం శుక్రవారం ముగిసింది. చండీగఢ్‌లో జరిగిన వీడ్కోలు కార్యక్రమంలో ఎయిర్‌చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ మిగ్–21 బైసన్‌ను చివరిసారిగా నడిపారు. ప్రియా శర్మ మిగ్‌ను నడిపిన చివరి మహిళా పైలట్‌గా నిలిచారు. రక్షణ మంత్రి రాజ్‌నాథ్, సీడీఎస్ అనిల్ చౌహాన్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పాంథర్స్‌గా పిలిచే మిగ్–21 జెట్స్ ల్యాండింగ్ సందర్భంగా జల ఫిరంగులతో వందనం చేశారు. 1966–1980 - మిగతా2లో

# ఇదేనా పద్ధతి?

- సభలో పలువురు ఎమ్మెల్యేల తీరుపై సీఎం ఆగ్రహం
- వ్యక్తిగత అజెండా, మంత్రులు లక్ష్యంగా వ్యాఖ్యలా?
- బొజ్జల సుధీర్ రెడ్డి 'లెటర్‌ప్యాడ్' వ్యాఖ్యలపై క్లాస్
- పితాని, బూర్ల ఆంజనేయులుపైనా అసహనం
- పీసీబీ చైర్మన్ లక్ష్యంగా బొండా ఉమా ఆరోపణలపై ఆగ్రహం
- కామినేని, బాలకృష్ణ సంవాదం జరగాల్సింది కాదనే అభిప్రాయం
- మంత్రి పయ్యావుల, చీఫ్ విప్, విప్‌లు చూసుకోవాలి కదా అని ప్రశ్న
- చాంబర్‌లో మంత్రులు, సీనియర్ ఎమ్మెల్యేలతో సీఎం భేటీ
- కొంత మంది ఎమ్మెల్యేలు పార్టీ లైన్ దాటి మాట్లాడుతున్నారు.
- వ్యక్తిగత అజెండాలు పెట్టుకుని మాట్లాడటం సరైన పద్ధతి కాదు.
- అసెంబ్లీని పైరవీలకు వేదికగా చేసుకోవడం సరైన విధానం కాదు!



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

శాసనసభలో 'ప్రతిపక్షం' లేని మాట నిజం! అధికార పార్టీ సభ్యులే ప్రతిపక్షపాత్ర పోషిస్తూ... ప్రజా సమస్యలను లేవనెత్తుతుండటమూ నిజం! కానీ... కొందరు టీడీపీ ఎమ్మెల్యేలు మరింత 'స్వేచ్ఛ' తీసుకుని మంత్రులపై తీవ్ర వ్యాఖ్యలతో విమర్శలకు దిగడం, సొంత అజెండాలతో ప్రశ్నలు సంధించడంపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. పలువురు ఎమ్మెల్యేల పేర్లను ప్రస్తావిస్తూ ఇటీవలి కాలంలో ఎన్నడూలేనట్లుగా ఆయన తీవ్ర స్వరంతో మండిపడ్డారు. ఎమ్మెల్యేలు అసెంబ్లీలో ఏం మాట్లాడుతున్నారు, ఎలాంటి ప్రశ్నలు అడుగుతున్నారో శాసనసభా వ్యవహారాల మంత్రిగా చూసుకోవాలి కదా అని పయ్యావుల కేశవ్‌నూ ప్రశ్నించినట్లు తెలిసింది. చీఫ్ విప్, విప్‌లూ దీనికి బాధ్యులే అని స్పష్టం చేసినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం ప్రకారం... శుక్రవారం మధ్యాహ్నం అసెంబ్లీకి వచ్చిన వెంటనే తన చాంబర్‌లో కొందరు పార్టీ సీనియర్ - మిగతా2లో

## సొమ్ము చెల్లిస్తే చెక్ బౌన్స్ నుంచి విముక్తి!



- చెక్‌బౌన్స్ కేసుల్లో సుప్రీంకోర్టు తాజా మార్గదర్శకాలు
- చెక్‌లోని మొత్తాన్ని చెల్లిస్తే.. న్యాయాధికారి, చెక్‌లో పేర్కొన్న మొత్తం మీద 5 శాతాన్ని న్యాయసేవల ప్రాధికార సంస్థకు లేదా సంబంధిత సంస్థకు చెల్లించాలని ఆదేశిస్తూ కేసును ముగించవచ్చు
- చెక్ బౌన్స్ కేసు సెషన్స్ కోర్టు లేదా హైకోర్టు వరకు వస్తే.. న్యాయమూర్తి చెక్‌లోని మొత్తం మీద అదనంగా 7.5 చెల్లింపునకు ఆదేశించవచ్చు
- సుప్రీంకోర్టుకు ఆ కేసు వస్తే అదనంగా 10 చెల్లింపునకు ఆదేశించి కేసును కొట్టేయవచ్చు

# ప్రజా పిటిషన్లకు ఆధార్ తప్పనిసరి

- భూ సమస్యలకు సర్వే నంబర్
- పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపైనా
- సంబంధిత వ్యక్తి పూర్తి వివరాలు ఉండాలి
- ప్రభుత్వానికి రెవెన్యూ శాఖ ప్రతిపాదనలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

ప్రజల నుంచి పిటిషన్ల స్వీకరణలో కీలక మార్పులు తీసుకురావాలని రెవెన్యూ శాఖ ప్రతిపాదించింది. వివిధ ప్రభుత్వ శాఖలకు ప్రజలు ఇచ్చే అర్జీల వాస్తవికతను తెలుసుకునేందుకు, ఆ తర్వాత ఆ అంశం పరిష్కారాన్ని పర్యవేక్షించేందుకు వీలుగా కీలక ప్రతిపాదనలు చేసింది. ప్రతీ పిటిషన్‌పై తప్పనిసరిగా పిటిషనర్ ఆధార్ నంబర్ నమోదు చేసే విధానం తీసుకువచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వానికి నివేదించింది. పిటిషన్‌పై ఆధార్, ఫోన్ నంబర్ ఉంటే వాస్తవికతను తెలుసుకుని, నిర్దిష్ట కాలవ్యవధిలో సమస్య పరిష్కారం కోసం ఆయా శాఖలు పనిచేస్తాయని, దీని వల్ల డూప్లికేషన్ సమస్య కూడా ఉండదని రెవెన్యూ శాఖ నివేదించినట్లు తె లిసింది. భూ సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చే పిటిషన్లపై తప్పనిసరిగా సంబంధిత రైతు భూమి సర్వే నంబర్ ఉండేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. - మిగతా2లో



# ఇదేనా పద్ధతి?



-మొదటిపేజీ తరువాయి

నేతలు, సీనియర్ మంత్రులతో చంద్రబాబు భేటీ అయ్యారు. గురువారం నాటి పరిణామాలపై వారితో చర్చించారు. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి గురువారం సభలో మాట్లాడుతూ.. 'ఓ ఉద్యోగి బదిలీ విషయంలో చంద్రబాబుకు, లోకేశ్‌కు, హోం మంత్రికి లేఖలు ఇచ్చీ ఇచ్చీ తన లెటర్‌ప్యాడ్ అయిపోయింది కానీ ఇంత వరకు బదిలీ జరగలేదు' అని వ్యాఖ్యానించారు. దీనిపై సీఎం తీవ్రంగా స్పందించారు. ఇది తీవ్ర ఆక్షేపణీయమన్నారు. ఆ తర్వాత లాబీల్లో తనకు కనిపించిన సుధీర్ రెడ్డిని అక్కడే మందలించారు. ఇక... రిటైర్డ్ ఐఏఎస్ అధికారి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు వైఖరి కూడా ఈ భేటీలో ప్రస్తావనకు వచ్చింది. అన్నీ తెలిసిన ఆయన... సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారిని తన్నాలన్నట్లుగా వ్యాఖ్యలు చేయడం ఏమిటని సీఎం సీరియస్ అయ్యారు. నిజానికి... బూర వ్యాఖ్యలపై సభలోనే మంత్రి అనిత స్పందించారు. 'మీరు సీనియర్ అధికారిగా వ్యవహరించారు. చట్టాల గురించి తెలుసుకదా' అని వ్యాఖ్యానించారు. ఇక... గురువారం సీఎం సభలో ఉన్న సమయంలోనే ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ సోషల్ మీడియా పోస్టుల విషయంలో హోంశాఖ తీరు సరిగా లేదంటూ తప్పు పట్టారు. ఈ విషయాన్ని ప్రస్తావించిన సీఎం... సీనియర్లు కూడా ఇలా మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గురువారం సభలో తన సమక్షంలోనే జరిగిన కైకలూరు, హిందూపురం ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, నందమూరి బాలకృష్ణ సంవాదంపై కూడా చంద్రబాబు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇది జరిగి ఉండాల్సిన పరిణామం కాదని ఆయన వ్యాఖ్యానించినట్లు సమాచారం. అసెంబ్లీ సమావేశాల రెండో రోజున ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు సభలో పీసీబీ చైర్మన్ మీద ఆరోపణలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పేరునూ ప్రస్తావించారు. దీనిపైనా చంద్రబాబు స్పందించారు. మొత్తంగా ఇలాంటి పరిణామాలు దురదృష్టకరమని, వ్యక్తులను, మంత్రులను లక్ష్యంగా చేసుకుని మాట్లాడటం సరికాదని అన్నట్లు తెలిసింది.

**తేడా ఉండాలి కదా...**

మనం అధికారంలో ఉండీ.. మనపై సోషల్ మీడియాలో పోస్టులు పెడుతుంటే సిగ్గుపడాల్సి వస్తోందని పలువురు ఎమ్మెల్యేలు సభలో చేసిన వ్యాఖ్యలపైనా చంద్రబాబు స్పందించారు. అక్రమ నిర్బంధాలు, అక్రమ కేసులు పెట్టి అరెస్టులు చేస్తే మనకూ వైసీపీకీ మధ్య తేడా ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి కొన్ని పరిమితులు ఉంటాయని... చట్టం, న్యాయం, నిబంధనలు పాటించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సభలో సీనియర్ ఎమ్మెల్యేలు కొందరు సబ్జెక్ట్ పరంగా మాట్లాడుతున్నారని... అలాంటి చర్చలను ఆహ్వానించాల్సిందేనని, మిగిలిన ఎమ్మెల్యేలు వారిని చూసి సభలో ఎలా మాట్లాడాలో తెలుసుకోవాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశాల్లో బుచ్చయ్య చౌదరి సబ్జెక్ట్ పరంగా మాట్లాడుతున్నారని, ఎక్కడా వ్యక్తులను లక్ష్యంగా చేసుకోవడంలేదని తెలిపారు. సభ్యుల తీరుపై చర్చించేందుకు శనివారం మధ్యాహ్నం టీడీఎల్పీ సమావేశం పెట్టాలని ఓ దశలో భావించారు. దీనిపై ఇంకా తుది నిర్ణయానికి రాలేదు.

**ఎమ్మెల్యేలు అప్‌డేట్ కావాలి**

ప్రపంచంలోనే నంబర్ 1 స్థానానికి చేరువయ్యే దిశగా భారత్ పయనిస్తోంది. ఒకప్పుడు అమెరికా అంటే భయపడేవాళ్లం. ఇప్పుడు వాళ్లతో మనమూ సమానం అంటున్నాం. అవకాశాలను అందిపుచ్చుకోవడం వల్లే ఈ స్థాయికి ఎదగగలిగాం' అని అసెంబ్లీలో శుక్రవారం లాజిస్టిక్స్‌పై చర్చ సందర్భంగా చంద్రబాబు చెప్పారు. తాను సుదీర్ఘ రాజకీయ జీవితంలో మనుగడ సాధించగలిగానంటే చేసిన కష్టమే దానికి కారణమని తెలిపారు. నాయకులు.. ముఖ్యంగా చట్టసభల సభ్యులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావాలని, నిరంతర సాధన చేయాలని ఉద్బోధించారు. మారుతున్న పరిస్థితులను, ఆధునికతను బాగా అర్థం చేసుకోవడంలో ప్రధాని మోదీ ముందుంటారని చెప్పారు. ఆయన అంతరిక్ష రంగాన్ని ప్రైవేటీకరించగా, తాను దానిని అందిపుచ్చుకుని ఆంధ్రప్రదేశ్‌లో స్పేస్ సిటీ ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించానని తెలిపారు. ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి కొత్త అంశాలను నేర్చుకుని మాట్లాడతారు. ఎమ్మెల్యేలు కూడా అలా నిరంతరం నేర్చుకోవాలి అని సూచించారు. తాను మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడు మూడు ల్యాండ్ ఫోన్లు, మూడు గ్యాస్ సిలిండర్లకు సిఫారసుతోపాటు రైల్వేపాసు, జీపు, ఆర్టీసీ బస్సులో సీటు వంటి సౌకర్యాలు మాత్రమే ఉండేవి. ఇప్పుడు ఎమ్మెల్యేలకు ఎన్నో సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో విద్యుత్తు సంస్కరణల కారణంగా 2004 ఎన్నికల్లో ఓటమి పాలయ్యానని వివరించిన చంద్రబాబు.. అయినా ఆ సంస్కరణల ఫలితాలు సంతృప్తి ఇచ్చాయని పేర్కొన్నారు.

**ఇది అసెంబ్లీ కాదు.. బిజినెస్ స్కూల్‌లా ఉంది**

అసెంబ్లీ అంటే రాజకీయాలకే పరిమితం అనే భావన ఉండేది. కొత్త ఎమ్మెల్యేలకు ఇప్పుడిది బిజినెస్ స్కూల్‌లా ఉంది. ఎన్నో అంశాలు నేర్చుకుంటున్నాం. మీలాంటి ముఖ్యమంత్రి హయాంలో ఎమ్మెల్యేలుగా ఉండటం మా అదృష్టం. ప్రజలకు కావాల్సింది రాజకీయం, సంక్షేమం కాదు. దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించి వారి జీవితాల్లో మార్పు తెచ్చేవారే.

**మేం నలభై ఏళ్ల తర్వాత పుట్టి ఉండాల్సింది**

మేం ఇంకో నలభయ్యేళ్ల తర్వాత పుట్టి ఉండాల్సిందని అనిపిస్తోంది. క్వాంటమ్, డిజిటల్ వంటి అంశాల గురించి మనవళ్లకు ఫోన్ చేసి తెలుసుకోవలసి వస్తోంది. మర్నాటి సభ కోసం రాత్రంతా ఎక్సర్‌సైజ్ చేస్తున్నాం. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రగతిపై దూరదృష్టితో ముందుకెళ్తున్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు.. విద్యుత్తు సంస్కరణలపై అప్పట్లో మహానాడులో నేనే మాట్లాడా. క్షీరసముద్రాన్ని చిలికినప్పుడు హాలాహలం పుట్టినట్లే సంస్కరణల కారణంగా ప్రతికూల ఫలితాలు వస్తే భరించాల్సి ఉంటుందని చెప్పాం. అదే జరిగింది. ఎన్నికల్లో ఓడిపోయాం. కానీ చంద్రబాబు వల్ల దేశవ్యాప్తంగా విద్యుత్తు రంగంలో సంస్కరణలు వచ్చాయి.

# ఏపీ.. లాజిస్టిక్స్ హబ్

-మొదటిపేజీ తరువాయి

ట్రాన్స్‌పోర్టు వ్యవ స్థ ద్వారా హయ్యర్ కార్గో చేయడంద్వారా రవాణా వ్యయం తగ్గించుకోవచ్చు. డ్రైపోర్టులు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. లాజిస్టిక్స్‌లో ఎకో సిస్టమ్ తీసుకువస్తాం. దీనికోసం బ్లూ ప్రింట్ తయారు చేస్తాం." అని చంద్రబాబు తెలిపారు. ఇంకా ఆయన ఏమన్నారంటే..

**బుల్లెట్ ట్రైన్ వచ్చేస్తోంది...**

"గత ప్రభుత్వం వ్యవస్థలను భ్రష్టు పట్టించింది. రాష్ట్రమంతా గుంతలు పడ్డ రోడ్లుతో అప్పట్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలోనే గుంతలు పూడ్చి రహదారులను అభివృద్ధి చేశాం. రాష్ట్రంలోని వేర్వే రు ప్రాంతాల్లో 14,966 కిలోమీటర్ల రోడ్లను రూ. 4,500 కోట్లతో త్వరలోనే చేపడతాం. జాతీయ రహదారుల పనులను రూ.లక్షన్నర కోట్లతో తలపెడుతు న్నాం. జాతీయ రహదారుల్లో రాష్ట్రం దేశంలోనే రెం డో స్థానంలో ఉంది. హైస్పీడ్ రోడ్ కారిడార్ ప్రాజెక్టులు రాష్ట్రాభివృద్ధిని మరోస్థాయికి తీసుకెళతాయి. గతంలో హైదరాబాద్ నుంచి కోల్‌కతాకు వెళ్లాలంటే నాలుగు రోజులు పట్టేది. హైదరాబాద్-అమరావతి, చెన్నై-బెంగళూరును కలుపుతూ బుల్లెట్ ట్రయిన్ రాబోతోంది. విశాఖ రైల్వే జోన్‌ను సాధించాం. ఇం దుకు ప్రధాని మోదీకి కృతజ్ఞతలు."

**లాజిస్టిక్స్‌లో అపార అవకాశాలు..**

"జాతీయ రహదారులు, రైల్వే స్టేషన్ల అభివృద్ధి, రైల్వే లైన్లపై స్థానిక ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి. ఈ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలి. ఇవి రాష్ట్ర ప్రాజెక్టులు కావని అశ్రద్ధ చేయొద్దు. కాంట్రాక్టు సంస్థలపై అజమాయిషీకి ప్రయత్నిస్తూ, వాటిని ఇబ్బంది పెట్టవద్దు. రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఐదు ఆపరేషనల్ నాన్‌మేజర్ పోర్టులున్నాయి. నాలుగు గ్రీన్ ఫీల్డ్ పోర్టులున్నాయి. నౌకాయానం లో దేశంలో రెండోస్థానంలో ఉన్నాం. ఈ విషయంలో గుజరాత్ తొలిస్థానంలో ఉంది. ప్రస్తుతం 182 మిలియన్‌టన్నుల కార్గోను మన పోర్టులు చేపడుతున్నాయి. 2.5 లక్షల కోట్ల మేర లాజిస్టిక్ రంగంపై వ్యయం చేసేందుకు అవకాశం మనకు ఉంది."

**డీఎస్సీపై వైసీపీ అక్కసు**

"15 నెలల్లోనే అన్ని రంగాల్లో 4,71,574 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీని నిలుపుకొంటాం. తాజాగా 15,941 ఉపాధ్యాయ నియామకాలను చేపట్టాం. ఉపాధ్యాయ నియామకాలు చేస్తే తెలుగుదేశం పార్టీ కి మంచిపేరు వస్తుందన్న ఆక్రోశంతో వైసీపీ 150 కేసులను న్యాయస్థానంలో వేసింది. కానీ, ఒక్క రూ పాయి అవినీతి లేకుండా మెగా డీఎస్సీ ప్రక్రియను పూర్తి చేశాం."

**పెత్తందారీలా జగన్ వ్యవహరించారు**

అంతఃరాష్ట్ర నదీజలాల రవాణాకు రాష్ట్రంలో అవకాశాలు మెండుగా ఉన్నాయి. లాజిస్టిక్ కనెక్టివిటీని పెంచడమే ప్రభుత్వ లక్ష్యం. అమరావతిలో ఎయిర్‌పోర్టు నిర్మిస్తున్నాం. రాష్ట్రవ్యాప్తంగా మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు ఏర్పాటుచేస్తాం. ఏపీ లాజిస్టిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నెలకొల్పుతాం. లాజిస్టిక్స్‌లో మనకు నైపుణ్యం తక్కువ. అందువల్లే లాజిస్టిక్ వర్సిటీ ఏర్పాటు చేస్తాం. లాజిస్టిక్ అంశం లో ప్రతిష్ఠాత్మక మెర్స్ అండ్ మార్స్క్ సంస్థ సహకారం అందిస్తోంది. ఏరో స్పేస్, ఎనర్జీ, అగ్రో ప్రాసెసింగ్, ఎలక్ట్రానిక్స్, ఐటీ, లైఫ్‌సైన్సెస్ తదితర రంగాలపై దృష్టి పెట్టాం. గత పాలకులు కియ కార్ల కంపెనీని వేధించారు. పారిశ్రామికవేత్తలతో జగన్ పెత్తందారీలా వ్యవహరించారు. అపోలో టైర్స్ యాజమాన్యం కంటనీరు పెట్టుకుంది. బెదిరించి మరీ ఎంఓయూలు రద్దు చేశారు.

**నిన్న స్టీల్ సిటీ..ఇకపై నాలెడ్జ్ సిటీ..**


"విశాఖ నిన్నటిదాకా స్టీల్ సిటీ.. ఇకపై నాలెడ్జ్ సిటీ. రూపాయికే ఎకరా భూమి ఇస్తున్నామంటూ వైసీపీ ఆక్రోశం వెళ్లగక్కుతోంది. టీసీఎసకు, కాగ్నిజెంట్‌కు భూములిస్తే తప్పేంటి? విశాఖకు గూగుల్ వస్తోంది. మిత్తల్ స్టీల్స్, అల్యూమినియం పరిశ్రమలు కూడా వస్తున్నాయి. రాష్ట్రంలో 50వేల హోటల్‌రూమ్‌లు అందుబాటులో ఉండేలా ఆ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నాం. విశాఖలో జీఎంఆర్ ఏవియేషన్ వర్సిటీ ఏర్పాటు చేయనుంది. భోగాపురం విమానాశ్రయంనుంచి వచ్చేఏడాది ఆగస్టునుంచి సేవలు ప్రారంభమవుతాయి."

**నిత్య విద్యార్థిని.. సంస్కరణలకు ఆద్యుడిని..**

"దసరా అంటే మైసూర్, కోల్‌కతా గుర్తుకువస్తాయి. ఇప్పుడు అదే స్థాయిలో విజయవాడ కనక దుర్గ ఉత్సవాలు దేశవ్యాప్తంగా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. ఎకో టూరిటాన్ని ప్రోత్సహిస్తున్నాం. ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త తయారుకావాలన్నదే నాలక్ష్యం. రాష్ట్రంలో డేటా లేక్ తయారుచేశాం. వాట్సప్ గవర్నెన్స్ ద్వారా 784 ప్రభుత్వసేవలు అందిస్తున్నాం. వచ్చేఏడాది జనవరిలో అమరావతికి క్వాంటం కంప్యూటర్ వస్తుంది. అమెరికాలోని జినోమ్ వ్యాలీ తరహాలోనే అమరావతిలో క్వాంటం వ్యాలీ స్థాపిస్తాం. క్వాంటం కంప్యూటర్‌లను ఉత్పత్తి చేసే కేంద్రంగా అమరావతి మారనుంది. నేను నిత్య విద్యార్థిని. సంస్కరణలకు ఆద్యుడిని. నా సంస్కరణలకు సీనియర్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరే సాక్షి. బుచ్చయ్య చౌదరి కూడా నిత్యవిద్యార్థి." అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ...చంద్రబాబు సాంకేతిక జ్ఞానాన్ని చూశాక, తాను 40 ఏళ్ల తర్వాత ఎందుకు పుట్టలేదా అని బాధపడుతున్నానన్నారు.

## నేడు కోస్తాలో వర్షాలు

అమరావతి



బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా%-%ఉత్తరాంధ్ర తీరాల మధ్య ఉన్న తీవ్ర అల్పపీడనం శనివారం ఉదయానికి వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆ తర్వాత దక్షిణ ఒడిశా%-%ఉత్తరాంధ్ర మధ్య తీరం దాటే అవకాశం ఉందని పేర్కొంది. దీని ప్రభావంతో కోస్తాంధ్రలోని పలు చోట్ల వర్షాలు కురుస్తున్నాయి. శుక్రవారం విజయనగరంలో 5.8 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలో 5.4, శ్రీకాకుళంలో 4.8, విజయనగరం జిల్లా నెల్లిమర్లలో 4.2, డెంకాడ, ప్రకాశం పెద్దారవీడులో 4.2 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. శనివారం కోస్తాంధ్రలోని కొన్ని ప్రాంతాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని హెచ్చరించింది. శనివారం కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు.. మిగతా జిల్లాల్లో పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.

## లడ్డూ సిట్‌కు పచ్చజెండా

న్యూఢిల్లీ

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగించారనే ఆరోపణలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) యథావిధిగా దర్యాప్తు కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ఈ సిట్‌లో తిరుపతి జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) జె.వెంకట్రావును దర్యాప్తు అధికారిగా నియమించడాన్ని సమర్థించింది. ఆయన విషయంలో హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను నిలిపివేసింది. సిట్ ఒక నిర్దిష్ట అధికారిని నియమించుకోవాలనుకుంటే.. అందులో తప్పేముందని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రశ్నించారు. 'దర్యాప్తు మొత్తం సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో జరుగుతున్నప్పుడు.. విచారణ బాధ్యతలను సిట్ మరో అధికారికి అప్పగించడంలో ఎటువంటి తప్పూ లేదు. సిట్ దర్యాప్తు పర్యవేక్షణను వదిలేయలేదు కదా! అది కేవలం తమ నియంత్రణలో పనిచేసే ఒక దర్యాప్తు అధికారిని మాత్రమే నియమించుకుంది' అని స్పష్టంచేశారు. జగన్ ప్రభుత్వ సమయంలో తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం జరిగిందనే ఆరోపణలపై అనేక మంది సుప్రీంకోర్టును ఆశ్రయించడం.. దీనిపై విచారణకు సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో స్వతంత్ర దర్యాప్తు బృందాన్ని (సిట్) సర్వోన్నత న్యాయస్థానం నియమించడం.. ఇందులో సీబీఐ నుంచి ఇద్దరు, రాష్ట్ర పోలీసు శాఖ నుంచి ఇద్దరు, భారత ఆహార భద్రత, ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) నుంచి సీనియర్ అధికారితో సిట్ ఏర్పాటు చేయడం తెలిసిందే. కేసు దర్యాప్తులో భాగంగా సిట్ పలువురిని విచారించింది. కొన్ని డెయిరీల ఉన్నతాధికారులను అరెస్టుచేసింది. ఈ క్రమంలోనే.. విచారణకు రావాలని దర్యాప్తు అధికారి వెంకట్రావు.. టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పీఏ కదురు చిన్నప్పన్నకు నోటీసులు ఇచ్చారు. అయితే సుప్రీంకోర్టు మార్గనిర్దేశం ప్రకా రం వెంకట్రావు నియామకం జరగలేదం టూ.. ఆయన ఇచ్చిన నోటీసులను చిన్నప్పన్న హైకోర్టులో సవాల్ చేశారు. వెంకట్రావు సిట్ సభ్యుడు కాదని, సుప్రీంకోర్టు నియమించలేదని.. ఆయన దర్యాప్తు అధికారిగా కొనసాగడానికి వీల్లేదని.. సీబీఐ డైరెక్టర్ సుప్రీంకోర్టు ఆదేశాలను ఉల్లంఘించారని హైకోర్టు జూలై 10న స్పష్టంచేసింది. కేసు దర్యాప్తుపై స్టే విధించింది. ఈ తీర్పును సీబీఐ డైరెక్టర్ గత నెల 5న సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. ఆ పిటిషన్ శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ ఎన్వీ అంజారియాతో కూడిన త్రిసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది. సీబీఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. సిట్ సంపూర్ణంగా సీబీఐ డైరెక్టర్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తోందని.. అందులోని సభ్యులందరితో ఆయన సమావేశమై.. దర్యాప్తును స్వయంగా పర్యవేక్షిస్తున్నారని.. వెంకట్రావును దర్యాప్తు అధికారిగా నియమించడాన్ని ఆయన ఆమోదించారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వెంకట్రావును పరిమిత పాత్రలో నియమించారని తెలిపారు. ఎంతో కీలకమైన కేసులో దర్యాప్తు అధికారి నోటీసులిస్తే విచారణకు రానని చెప్పడం సరికాదన్నారు. అయితే.. చిన్నప్పన్నపై వెంకట్రావు ఒత్తిడి చేస్తున్నారని, బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. ఈ వ్యాఖ్యలపై సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. 'అలా ఒత్తిడి చేస్తే, బెదిరింపులు వస్తే ఫిర్యాదు చేయండి. అంతేగానీ. విచారణకే రాబోమని చెప్పడమేంటి' అని ఆక్షేపించారు. హైకోర్టు ఉత్తర్వులపై ధర్మాసనం స్టే విధించింది. చిన్నప్పన్నకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నవంబరు 14కు వాయిదా వేసింది.

**సిట్ దర్యాప్తు ఇక వేగవంతం**

సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో తిరుమల లడ్డూప్రసాదంలో కల్తీ నెయ్యి కేసు దర్యాప్తు ఎట్టకేలకు తిరిగి ప్రారంభం కానుంది. సుమారు వంద రోజుల తర్వాత ఒకట్రెండు రోజుల్లో తిరుపతి కేంద్రంగా సిట్ విచారణ తిరిగి మొదలు కానుంది. ఇప్పటికే బాగా ఆలస్యమైన నేపథ్యంలో రెట్టింపు వేగంగా దర్యాప్తును సాధ్యమైన త్వరగా ముగించాలని సీబీఐ ఉన్నతాధికారులు భావిస్తున్నట్లు సమాచారం. గత మూడు నెలలుగా సిట్ దర్యాప్తుపై నెలకొన్న ప్రతిష్టంభన తొలగిపోవడంతో పెండింగ్‌లో ఉన్న నిందితులను, సాక్షుల విచారణ ప్రక్రియ మళ్లీ మొదలు కానుంది.

## ప్రజా పిటిషన్లకు ఆధార్ తప్పనిసరి




-మొదటిపేజీ తరువాయి

కూటమి సర్కారు ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సెల్ సిస్టమ్-పీజీఆర్ఎస)ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. గత ప్రభుత్వంలో సామాన్యులు, రైతులు, వ్యాపార, వాణిజ్య వర్గాలు, ఇతరులు ఎదుర్కొన్న సమస్యల పరిష్కారం కోరుతూ పెద్ద ఎత్తున ప్రభుత్వానికి విన్నపాలు వచ్చాయి. ఇవన్నీ ఐదారు లక్షలపైనే ఉన్నాయి. ఇందులో 80 శాతం రెవెన్యూవే ఉన్నాయని గుర్తించారు. ఇవికాకుండా రెవెన్యూ సదస్సుల నిర్వహణ ద్వారా మరో 2.80 లక్షల పిటిషన్లు వచ్చాయి. కొన్నింటిలో స్పష్టత కొరవడింది. పిటిషన్లలో భూమి సమస్యలు రాశారు కానీ సర్వే నంబర్, ఇతర వివరాలేవీ పొందుపరచలేదు. కొన్ని లక్షల పిటిషన్లపై వ్యక్తుల పేర్లు ఉన్నాయి కానీ అడ్రస్, ఫోన్ నంబర్ లేవు. దీంతో వాటి పరిష్కారం ప్రభుత్వ శాఖలకు పెద్ద పనిగా మారింది. పిటిషన్లు పరిష్కరించామని రెవెన్యూ శాఖ నివేదికలు ఇస్తుంటే, క్లోజ్ చేసిన అంశాలపై అవే విన్నపాలు పదేపదే వస్తున్నాయి. దీంతో సమస్యల పరిష్కారం సరిగ్గా జరగడం లేదని, క్షేత్రస్థాయి సమస్యలు ఎక్కడివక్కడే ఉంటున్నాయన్న భావన ప్రభుత్వ పెద్దల్లో నెలకొంది. తమకొచ్చే విన్నపాల్లో సింహభాగం డూప్లికేషన్, స్పష్టత లేనివే ఉంటున్నాయని రె వెన్యూ శాఖ భావిస్తోంది. ఈ నేపథ్యంలో దీనికి విరుగుడుగా కీలక ప్రతిపాదనలు చేసింది. పీజీఆర్ఎస్‌కు వచ్చే ప్రతీ ఫిర్యాదుపై సంబంధిత వ్యక్తి పేరు, అడ్రస్, ఆధార్, ఫోన్ నంబర్ ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఇతర వేదికల నుంచి తీసుకునే విన్నపాల్లో ఇవి ఉండేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించింది. దీనివల్ల పీజీఆర్ఎసకు వచ్చే పిటిషన్లలోని వాస్తవికత తెలిసిపోతుందని అధికారులు చెబుతున్నారు. పిటిషన్‌లోని అంశం తీవ్రమైనది అయితే వెంటనే పరిష్కారం కోసం తక్షణ ఆదేశాలు ఇవ్వడానికి అవకాశం ఉంటుందని వివరించారు. ఆ పిటిషన్‌ను పరిష్కరించాక నేరుగా సంబంధిత వ్యక్తితో మాట్లాడి సమస్య పరిష్కారమైందా? లేదా? తెలుసుకునే అవకాశం ఉంటుందని, దీనివల్ల పీజీఆర్ఎసకు వచ్చే ప్రజాస్పందన ఎలా ఉందో మరింత స్పష్టంగా తెలుస్తుందని ఓ సీనియర్ అధికారి చెప్పారు. భూ సమస్యల పరిష్కారం కోరుతూ రైతులు ఇచ్చే పిటిషన్లలో తప్పనిసరిగా రైతు ఊరు, ఆధార్, ఖాతా నంబర్‌తో పాటు సర్వే నంబర్‌ను తప్పనిసరిగా జత చేయించాలని ఇప్పటికే జిల్లాలకు ఆదేశాలు ఇచ్చారు. ఈ ప్రతిపాదనల అమలుతో ఫిర్యాదుల్లో పారదర్శకత, వాస్తవికత ఉంటాయని, నిజమైన సమస్యలన్నీ కాలనుగుణంగా పరిష్కారం అవుతాయని ఉన్నతాధికారి ఒకరు చెప్పారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శనివారం 27
సెప్టెంబర్ 2025

www.viswamvoice.com




# బాలకృష్ణ మాటలు అబద్ధమా..!

- చిరంజీవి మాటలు నిజమా..!

మేడా శ్రీనివాస్ , సందేశాత్మకమైన విశ్లేషణ , రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్..

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్** అసెంబ్లీ సాక్షిగా "బాలకృష్ణ"ను తరువాత చిరంజీవి ప్రకటన లోను అబద్దం చెప్పినట్టుగా చేసిన వ్యాఖ్యాల్లో ఎవరువు అబద్దాలో ఎంతమేరకు నిజం వుందో తేలాలి. చిరంజీవి "బాలకృష్ణ " అసెంబ్లీలో చెప్పిన మాటల్లో ఒక్కటి కూడా నిజం లేదు అన్నట్టు బాహటంగా చెబుతున్న మాటల్లో నిజమెంత,సినిమా పెద్దలను,ఆ పరిశ్రమను ఎవరు మోసం చేస్తున్నట్టు ! ప్రేక్షకులు అర్థం చేసుకోవాలి. పాపం సాక్షులుగా మిగిలిపోయిన మహేష్ బాబు,ప్రభాస్,రాజమౌళి వంటి పెద్దలకు లోగుట్టు పెరుమాళ్లకు ఎరుక అన్నట్టు అంతర్గతంగా జరిగిన వాస్తవాలు వీళ్లకు తెలియవు అన్నట్టుగానే బాలకృష్ణ - చిరంజీవి మాటలను బట్టి స్పష్టంగా కనపడుతుంది. బాలకృష్ణ - చిరంజీవి మాటల్లో నిజాన్ని తేల్చగల సామర్థ్యత పవన్ కళ్యాణ్ కు వుందా ! బాలకృష్ణ కూటమిలో బాస్ తరువాత బాస్ వంటి వారు. చిరంజీవి నేరుగా అన్నయ్య ఈ ఘటనలో నిజం చెప్పి చంద్రబాబు కూటమికి ఎదురు నిలవగలరా ! జరిగింది చెప్పి అన్న కు విరోధం కాగలరా! అసెంబ్లీ లో బాలకృష్ణ వేష దారణ మాటలు చేష్టలు అత్యంత అభ్యంతరకరంగా వున్నాయి.అసెంబ్లీ లో అవసరం లేని చర్చకు ఇచ్చే ప్రాధాన్యత ప్రజా సమస్యలకు



ఇవ్వకపోవటం అత్యంత బాదాకరం. ఆంధ్రప్రదేశ్ - తెలంగాణా రాష్ట్రాల పాలన మొత్తం సినిమా ధరలు పెంచుకోవటం కోసం సినిమా సమస్యల సొంత పరిష్కారాల కోసం మాత్రమే చర్చలు జరుగుతుండటం విచారకరం. సినిమా టిక్కెట్ ధరలు పెంచుకుందాం..ఇతర ప్రభుత్వ రాయితీలు పొందుదాం అనే ధ్యాస తప్ప ఎన్నడు సినిమా కార్మికులు , టెక్నీషియన్స్ సమస్యలు కోసం , వారి సంక్షేమం, వారి భవిష్యత్ భద్రత కోసం ప్రభుత్వాన్ని అభ్యర్ధించిన దాఖలాలు ఎన్నడు వీరిలో వుండవు . బాలకృష్ణ - చిరంజీవి మాటల నిజాలను నిగ్గు తేల్చాల్సిన అవసరం రెండు తెలుగు రాష్ట్రాలపై వుంది . సమస్య ఆంధ్రప్రదేశ్ సర్కార్ ది అయినప్పటికి వీరు ఉండేది బ్రతికేది హైదరాబాద్ కాబట్టి . భాగ్యనగర్ ప్రతిష్టను కూడా సినిమా కేంద్రంగా అగ్ర హీరోలుగా ప్రచారంలో వున్న బాలకృష్ణ - చిరంజీవి పై ఆదారపడి వుంది .. అసెంబ్లీ సాక్షిగా మాట్లాడిన బాలకృష్ణ మాటలు చెల్లుబాటు అవునా కాదా ! ఎందుకు చెల్లుబాటు అవునో కాదో కూడా చంద్రబాబు కూటమి సర్కార్ పవన్ కళ్యాణ్ సాక్షిగా స్పష్టత ఇవ్వాలి . చిరంజీవి ప్రకటన బాలకృష్ణ మాటలకు ఖండనగా భావించాలా ! ఆరోపణగా బావించాలా ! ప్రజలను ఈ ఇద్దరు హీరోలు వెర్రి పుష్పాలను చేసినట్టుగా అర్థం చేసుకోవాలా ! తెలుగు సినిమా పరిశ్రమ నుండి గతంలో జగన్ మోహన్ రెడ్డి ని కలిసిన చిరంజీవి బృందం బాలకృష్ణ మాటలను ముక్త కంఠంతో ఖండించాలి.బాలకృష్ణ మాటలను అసెంబ్లీ సాక్షిగా నిరూపించుకోవాలి.ఈ ఇద్దరి మాటలు తుఠాలు ఎవరి ప్రయోజనం కోసమో తెల్చాలి.

# సమాచార హక్కు చట్టం 20వ వార్షిక సభను విజయవంతం చేయండి.

సమాజం బాగుండాలంటే ఆర్టిఐ ప్రతీ ఒక్కరూ ఆయుధంగా చేసుకోవాలి

గార్డ్స్ ఫర్ ఆర్టిఐ రాజమండ్రి కన్వీనర్ గా రత్నకిషోర్ కుడెల్లి

కార్యకర్తలకు గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ కన్వీనర్ వరదా నాగేశ్వరరావు పిలుపు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** పాలనలో జవాబు దారీతనం పారదర్శకత నెలకొల్పే సహా చట్టం వచ్చి 20 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా అక్టోబర్ 11వ తేదీన జరుపుతున్న సభను ప్రతిఒక్కరూ విజయవంతం చేయాలనీ గార్డ్స్ ఫర్ ఆర్టిఐ కన్వీనర్ వరదా నాగేశ్వర రావు సహా కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ భవన్ లో 20వ ఆర్ టి ఐ వార్షికోత్యవ సన్నాహక కమిటీ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి గార్డ్స్ గౌరవ సలహాదారు సీనియర్ న్యాయవాది తోరాటి వసంతరావు,గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ జాతీయ మహిళా కన్వీనర్ ఆకుల విజయ భారతి,రాష్ట్ర



కన్వీనర్ డాక్టర్ పి వి బి సంజీవరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ సహా చట్టం వచ్చి 20 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుపుకునే సభను విజయవంతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు.వసంత రావు మాట్లాడుతూ సమాజం బాగుండాలంటే సమాచార హక్కు చట్టాన్ని ప్రతీ ఒక్కరూ ఆయుధంగా చేసుకోవాలని సూచించారు.భారతి మాట్లాడుతూ సహా చట్టం వార్షి కోత్సవం సందర్భంగా ఎక్కువ మందికి చేరేలా అందరూ పాటుపడాలన్నా రు. సంజీవరావు మాట్లాడుతూ అందరి అభిప్రాయాల మేరకు సహా చట్టం సభను విజయ వంతంగా జరిగేలా తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు, గార్డ్స్ ఫర్ ఆర్ టి ఐ రాజమహేంద్రవరం నగర కన్వీనర్ గా రత్నకిషోర్, రంపచోడవరం డివిజన్ కన్వీనర్ గా మురుకుర్తి చక్రి, నిడదవోలు మండల అధ్యక్షులుగా వెంకట్రావు, కార్యదర్శిగా అనిల్, రాజమండ్రి రూరల్ కన్వీనర్ గా మారిసా ప్రకాష్, కార్యదర్శిగా ముత్యాల పోషికుమార్, రాజమండ్రి డివిజన్ కన్వీనర్ గా దలిపర్తి వేమన, కార్యదర్శిగా ముద్దలా అను లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ రజాక్,దామిశెట్టి నాగరాజు, డి.జి.ప్రసాద్,ఎమ్.వసంత రాయుడు, టి.శ్రీగోపాల్,సి హెచ్ నాగేశ్వరరావు,కె. కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలు సరికావు

వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రెటరీ పెదపాటి

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యాఖ్యలను పూర్తిగా ఖండిస్తున్నానని వైఎస్ఆర్సిపి రాష్ట్ర వాలంటరీ వింగ్ జాయింట్ సెక్రెటరీ పెదపాటి రమేష్ (డాక్టర్ బాబు)ఓ ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బాబు విలేకరులకు తెలియజేస్తూ అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డి పై బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజానికి సిగ్గుచేటని అన్నారు. కోట్లాది మంది పేదలకు మంచి చేసిన వ్యక్తి జగన్ మోహన్ రెడ్డి అని బాలకృష్ణ వ్యాఖ్యలతో మాకు నందమూరి తారక రామారావు కుటుంబం పై ఉన్న గౌరవం పోయిందని అన్నారు. ఏ నాడైనా ఒక్క పథకానికైనా నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ పేరు పెట్టారా అని ప్రశ్నించారు.



కృష్ణా జిల్లాకు ఎన్టీఆర్ పేరు పెట్టిన దమ్మున్న నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అని అన్నారు.
గత వైకాపా పాలనలో ఐదేళ్లలో మీ సినిమాలకు ఏనాడూ అడ్డు చెప్పలేదని మీ బసవతారకం ఆసుపత్రికి మా నాయకుడు సహకరించారని మంచి చేసిన వారిని తూలనాడటం బాలకృష్ణకు సరి కాదని ఆ మాటలను ఖండిస్తున్నానని అన్నారు. బెజవాడ సాక్షిగా మోదీ తల్లిని తిట్టి మళ్లీ వాటేసుకున్న వ్యక్తి బాలకృష్ణయేనని బాలకృష్ణ వ్యాఖ్యలు దిగజారుడు తనానికి నిదర్శనంగా సభలో లేని అసలు సంబంధంలేని చిరంజీవిని కూడా తూలనాడారని చిరంజీవిని తూలనాడినా కనీసం స్పందించలేని స్థితిలో జనసేన మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్నారని అన్నారు. మంత్రి కందుల దుర్గేష్ కనీసం బాలకృష్ణ వ్యాఖ్యలను వ్యతిరేకించలేక పోయారని ఆరోపించారు. జనసేన పార్టీ ఎమ్మెల్యేలు బానిసత్వాన్ని వహిస్తున్నారనడంలో ఎలాంటి సందేహం లేదని అన్నారు. కూటమి ఎమ్మెల్యేలకు మంచి బుద్ధిని ప్రసాదించాలని ఆ అమ్మవారిని కోరుకుంటున్నానని అన్నారు.
80 ఏళ్ల వయస్సులో కైకలూరు శాసనసభ్యుడు కామినేని శ్రీనివాస్ అసెంబ్లీలో లేని జగన్ పై అసత్యాలు మాట్లాడం హేయమైన చర్య అని అన్నారు. బాలకృష్ణ తక్షణమే జగన్ మోహన్ రెడ్డికి క్షమాపణ చెప్పాలని అన్నారు.

## ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుపై దర్యాప్తు చేసిన డిఎస్పి వై శ్రీకాంత్

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం రఘుదేవపురానికి చెందిన మానుపాటి దుర్గా ప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సిద్ధా కోటేష్,సూరి లక్ష్మణ్ పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయగా శుక్రవారం డిఎస్పి వై శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు జరిపారు. చేతులతో కొడుతూ,కులం పేరుతో దూషించారని అడ్డుకోబోయిన



దుర్గాప్రసాద్ భార్యను దుర్భాషలాడుతూ దురుసుగా ప్రవర్తించారనీ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానికుల ద్వారా తెలుసుకొని కేసు నమోదు చేశారు.

## పురుషోత్తపట్నం మరియు రామచంద్రపురం గ్రామాల విభజనలో వార్డు మెంబర్లు ఓటింగ్




**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీలో పురుషోత్తపట్నం, రామచంద్రపురం గ్రామాలు కలిసి ఉన్నాయి. పురుషోత్తపట్నం గ్రామానికి వెళ్లి రామచంద్రపురం గ్రామ ప్రజలు తమ పంచాయతీ పనులు చేయించుకోవాలంటే సుమారు మూడు కిలోమీటర్లు ప్రయాణించే పరిస్థితి ఏళ్ల తరబడి ఎదురవడంతో రామచంద్రపురం గ్రామ ప్రజలు పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ నుండి తమ పంచాయతీని వేరు చేయాలని జిల్లా కలెక్టర్కు ఇటీవల కాలంలో వినతిపత్రం అందజేయడం జరిగింది. దాంతో స్పందించిన జిల్లా అధికారులు డిపిఓ శాంతిమణికి ఆదేశాలు జారీ చేయడంతో డిపిఓ ఆదేశాల మేరకు పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ కార్యదర్శి ఎస్ కే మద్దార్ బీబీ గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ల అభిప్రాయ సేకరణ కొరకు ఓటింగ్ పద్ధతిని ఏర్పాటు చేయడంతో పురుషోత్తపట్నం ,రామచంద్రపురం గ్రామాలను కలిపి ఉంచాలని 9 మంది వార్డ్ మెంబర్లు కోరగా ముగ్గురు మాత్రమే రెండు గ్రామాలను విడదీయాలని కోరారని కార్యదర్శి విలేకరులకు తెలిపారు . వార్డు మెంబర్ల నుండి వచ్చిన అభిప్రాయ సేకరణను ఉన్నతాధికారుల దృష్టిలో పెడతానని కార్యదర్శి అన్నారు. ఇదిలా ఉండగా తెలుగుదేశం పార్టీ పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ యూనిట్ ఇన్చార్జి మండ రాంబాబు మాట్లాడుతూ పురుషోత్తపట్నం,రామచంద్రపురం గ్రామాల మధ్య దూరం 3 కిలోమీటర్లు కలిగి ఉండడంతో రామచంద్రపురం నుండి పంచాయతీ పనుల కోసం వృద్ధులు,వికలాంగులు, ప్రజలు పురుషోత్తపట్నం గ్రామం రావాలంటే ఏళ్ల తరబడి అనేక ఇబ్బందులు పడుతూనే ఉన్నారని అన్నారు. రెండు గ్రామాలను వేరు చేయాలంటే ఆ గ్రామల పెద్దల మరియు ప్రజాభిప్రాయ సేకరణను తీసుకోవాలే తప్ప వార్డ్ మెంబర్ల సేకరణతో పంచాయతీ కార్యదర్శి సమస్య ముగిసిందని అనడం సరికాదని ఇరు గ్రామాల ప్రజలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. పురుషోత్తపట్నం గ్రామ పంచాయతీ నందు 12మంది వార్డు మెంబర్లలకు గాను పదిమంది వైసీపీ వార్డు మెంబర్లు ఉన్నారని,ఇద్దరు మాత్రమే తెలుగుదేశం పార్టీ వార్డు మెంబర్లు ఉండగా నేడు రెండు గ్రామాలను విడదీయాలని ముగ్గురు వార్డు మెంబర్లు స్వాగతించారని అన్నారు. అక్టోబర్ మూడో తారీఖున జరిగే ప్రజాభిప్రాయ సేకరణలో నేడు వైసిపి వార్డు మెంబర్లు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తామని అన్నారు. రామచంద్రపురం గ్రామం అభివృద్ధి చెందాలంటే, రామచంద్రపురం గ్రామ వృద్ధులు,వికలాంగులు ఇబ్బందులు పడకుండా ఆ గ్రామం అభివృద్ధి చెందాలంటే రామచంద్రపురం గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీగా తీర్మానించాలని ప్రజలే కోరుతున్నారని అన్నారు. ఉన్నతాధికారులు ప్రజల నిర్ణయాన్ని స్వాగతించాలే తప్ప ఒక వ్యక్తి నిర్ణయాన్ని స్వాగతించడం సరికాదని అన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా సీనియర్ నాయకుడు చల్లమళ్ళ సుజీరాజు,జడ్పిటిసి చల్లమళ్ళ వెంకటలక్ష్మి, ఎంపీటీసీ,గ్రామపంచాయతీ సర్పంచ్,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ర్యాంపుల్లో ఎప్పటికప్పుడు స్టాక్ ను నమోదు చేయాలి - ఆర్డీవో రాణి సుస్మిత



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** ప్రతి ఇసుక ర్యాంపు రోడ్ల వద్ద లారీలు నిలిపివేయడం వల్ల ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుందని ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు. శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయం నందు బోట్స్మెన్ అసోసియేషన్ వారికి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాణి సుస్మిత మాట్లాడుతూ ఇసుక ర్యాంపుల్లో లారీలకు టోకెన్లు ఇచ్చి క్యూ లైన్ లో 5 నుండి 10 మాత్రమే రోడ్డు మీద ఉండేటట్లు మిగిలినవి ఎక్కడైనా పార్కింగ్ ప్లేస్ లో ఉండేటట్లు చూసుకోవాలని తెలిపారు. ప్రతిలారికి ఖచ్చితంగా తర్పలిన్ కపాలని, లేనియెడల లారీ యజమానులతో పాటు ఇసుక ర్యాంపు వారికి కూడా జరిమానా విధించబడుతుందని తెలిపారు. రోడ్లపై ఇసుక పేరుకుపోయి వాహనదారులకు ఇబ్బంది అవుతుంది అని రోడ్లపై ఎప్పటికప్పుడు ఇసుకను క్లీన్ చేయాలని ఇసుక ర్యాంపు బాధ్యతని వాళ్లకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ రాంపుల వద్ద ఫ్లెక్సీలు పెట్టాలని దానిలో ఎప్పటికప్పుడు స్టాక్స్ ను నమోదు చేయాలని తెలిపారు. బల్క్ బుకింగ్ కి సంబంధించిన డీటెయిల్స్ ను కొవ్వూరు ఆర్డీవో కార్యాలయానికి అందజేయాలని, ప్రతి ర్యాంప్ వద్ద స్కానర్ నందు లారీ డ్రైవర్ల చేత ఫీడ్బ్యాక్ నమోదు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు పట్టణ సిఐపి విశ్వం, జిల్లా మైండ్స్ అధికారి, కొవ్వూరు డివిజన్ ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఈ ఓ ఆర్ డి లు తదితరులు పాల్గొన్నారు

## విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇప్పించండి

లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంత శ్యామ్ రవి ప్రకాష్

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రయివేట్ పరం కాదు అంటూ శాసన మండలిలో నారా లోకేష్ మాట్లాడ




డం హర్షనీయం అని లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ పేర్కొన్నారు. ఇదే ప్రకటనకు కట్టుబడి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ను సందర్శించి ఉద్యోగుల జీతాలు తక్షణమే విడుదల చేసేవిధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసారు. సంవత్సరం నుండి ఉద్యోగులకు సరైన జీతాలు లేక ఆత్మహత్యలు సేసుకొనే పరిస్థితి ఏర్పడిందని ముడిసరకు అధికరేట్లుకు కొనడం వల్ల కంపెనీ నష్టాలో కురుకొని పోయందని తెలిపారు. ఇ అంశం పై కేంద్ర ప్రభుత్వం చేత ప్రకటన చేఇంచలని డిమాండ్ చేసారు స్టీల్ ప్లాంట్ ప్రయివేటికరణను ఆడ్డుకొనేదుకు మాజీ ఐఏఎస్ అధికారి లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి యస్ ఆర్ కె ఆర్ విజయ్ కుమార్ నాయత్వం లో ప్రయివేట్ కరణ వ్యతిరేక పోరాటం కమిటీ తో కలిసి ముందుకు వెళ్తామని తెలిపారు. ఇటీవల స్టీల్ ప్లాంట్ ను సందర్శించి కార్మికులు ఏర్పాటు చేసిన సదస్సులో పాల్గొని కార్మికులకు హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు 32మంది ప్రాణత్యాగం చేసి విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనేది నినాదం తో సాధించుకున్న విశాఖ స్టీల్ ను ప్రయివేట్ పరం కనివ్వమని ప్రాణత్యాగం చేసిన వారి త్యాగాలను వృధా పోనివ్వమని రవిప్రకాష్ పేర్కొన్నారు

## రైతులను ఆదుకోవాలంటూ మంత్రికి వినతి పత్రం అందజేసిన కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు

**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు :** కొవ్వూరు నియోజకవర్గ తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో థైలేరియాసిస్ వ్యాధి కారణంగా గేదెలు వరుసగా మృతి చెందుతున్న విషయాన్నీ సంబంధిత మంత్రివర్యులు అచ్చె నాయుడుకు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి



వెంకటేశ్వరరావు వినతి పత్రాన్ని అందజేశారు. అసెంబ్లీ సమావేశాలలో గేదెలు మృతి చెందుతున్న అన్న విషయంపై చర్చించగా నేడు వ్యవసాయం మరియు పశు సంవర్ధక శాఖ మంత్రి అచ్చెన్నాయుడు నీ కలిసి పెద్దేవం గ్రామ రైతులకు పశు నష్టపరిహారం అందించాలని వినతి పాత్ర అందజేసారు.లక్షల రూపాయల విలువైన పశువులు కళ్ల ముందే విగతజీవులుగా మారిపోతుండటంతో పశుపోషకులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. ఈ సమస్యపై సంబంధిత మంత్రివర్యులు తక్షణ చర్యలు తీసుకుని పశుపోషకులను ఆదుకోవాలని, మృత పశు వులపై నష్టపరిహారం అందించాలని వ్యవసాయ మంత్రివర్యులను కోరడం జరిగిందన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన అచ్చం నాయుడుకు కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎడిటర్ వాయిస్

## ప్రాచీన చారిత్రక సాక్ష్యాల ఆత్మఘోష

అవి భక్త కరీంనగర్ జిల్లా గత కీర్తికి ప్రాచీన చరిత్రకు నిలువుటద్దంగా నిలిచి ఉంది. రాష్ట్ర పురావస్తు శాఖ విశ్రాంత డైరెక్టర్ డాక్టర్ వి. వి. కృష్ణ శాస్త్రి అపురూప పరిశోధనల ఫలితంగా, జిల్లా పాక్చరిత్ర 50వేల సంవత్సరాలకు పూర్వం ఉన్నదని రుజువైతే, అది సామాన్యమైన విషయమేమీ కాదు. గౌతమి నదీ దక్షిణ తీరమున పరి వ్యాప్తమై ఉన్న, కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో, ఉత్తర దక్షిణ భారతీయులకు, సేతువై నిలిచిన ఈ ప్రాంత నాగరికత, కాల ప్రవాహంలో కొట్టుకుని పోయినా, ఉత్సాహ వంతులైన చారిత్రక పరిశోధకుల అవిరళ కృషి ఫలితంగా కథలుగా, గాథలుగా, నోళ్లలో, రాళ్లలో, ఆకులలో, రేకులలో అక్కడక్కడ నిక్షిప్తమైయున్న చరిత్ర కొంతవరకు వెలుగు లోనికి రాగలిగింది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు, శాతవాహనులు మొట్ట మొదటి రాజ వంశం అనీ, అదీ మహారాష్ట్రలోని పైఠానో లేక నాసిక ప్రాంతము అనుకుంటే కాదని, అంతకుముందే పురాణాలలో పేర్కొనబడిన ఆంధ్ర భృత్యులని, తొలి ఆంధ్ర ప్రభువుల సేవకులనే విషయం, కోటిలింగాల తవ్వకాలలో బయల్పడడం విశేషం. కరీంనగర్ జిల్లాలోనే శాతవాహనుల మూలపురుషులకు ఆవాస స్థానమని చారిత్రక పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. క్రీస్తుపూర్వం శతాబ్దాల క్రితమే ఆంధ్ర రాజ్యం, శాతవాహనుల ఏలుబడిలో వర్ధిల్లిన, వారి అభిమాన పాత్రమైన బౌద్ధమతం, ఈ ప్రాంత ప్రజల ఆరాధ్య మత మై విరాజిల్లింది. ప్రాచీనమైన ప్రతి గ్రామం పేరులో ప్రతి నిర్మాణ కౌశలంలో, ప్రతి కట్టడం లో వస్తువులు, మట్టి పాత్రలు, మతంతో పెన వేసుకున్న చరిత్ర పలుకుతుంది. శాతవాహన చక్రవర్తుల చత్రచ్ఛాయలలో, బౌద్ధమతం విస్తరించి, శాంతి అహింసలు, విశ్రమించిన ఈ ప్రాంతాల్లో, నాటి ప్రజల ఆరాధ్యాలైన స్థూపాలు, శిల్పాలు, కట్టడాలు, తవ్విన చోటల్లా దర్శనమిస్తూ, వెలకట్ట లేని వేల సంవత్సరాల చరిత్రకు, మౌన సాక్షీ భూతాలుగా నిరాదరణ నీడలో మగ్గుతూ, తమ దుస్థితికి చింతిస్తూ, అనాసక్తులైన, అధికారుల, ప్రజా ప్రతినిధుల అశ్రద్ధ, నిర్లక్ష్యానికి క్రుంగి కృశిస్తు, ఆయువు తీరకముందే అస్తమిస్తున్నాయి. నిన్నటి వరకు ఆలనా పాలనా కరువై "బుద్ధం శరణం గచ్చామి" అంటూ దీనంగా విలపించిన ధర్మపురి నియోజక వర్గం లోని పాషాయిగాం బౌద్ధ స్తూపం, ఒక కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా మూలమట్టం అయింది. క్రీస్తు పూర్వం ఆరవ శతాబ్దంలో గంగా మైదానం ప్రాంతాలలో బౌద్ధమత వ్యాప్తి జరిగినా, అశోకుని కాలం కన్నా ముందే ప్రవేశించిన బౌద్ధమతం, శాత వాహనుల హయాంలో విశేష ఆదరణ పొందింది. అవిభక్త కరీంనగర్ జిల్లాలో మూడు ప్రాచీన బౌద్ధ కేంద్రాలు ఉండేవి. వాటిలోని ధర్మపురి సమీప క్రీస్తుపూర్వం 200 సంవత్సరాల సంబంధిత పాశాయిగాం బౌద్ధ స్థూపానికి విశేష ప్రాధాన్యత ఉండేది. దీనికి 6 వృత్తాకారపు పలకలు ఉండేవి. వీటిపై ఒక పద్మం, ఏనుగు బొమ్మలు, స్థూపానికి ఇరువైపులా, స్తం భాకృతులు కలిగియున్న ఆ స్తూపం రెండవ శతాబ్దానికి చెందినదిగా "దూళికట్ట స్థూపం కన్నా ప్రాచీనమైనదిగా", "జిల్లాలోని మొట్టమొదటి రాతి కట్టడం"గా చరిత్రకారులు రుజువు పరిచారు. క్రీస్తు పూర్వం రెండవ శతాబ్దం "నాగ సింపీయకాయ, జమజో రాగ బ్రహ్మ లేఖలు", స్తూపం వద్ద లభ్యమైనాయి. శాతవాహనుల తొలి రాజధాని అయిన కోటిలింగాలకు మూడు కిలోమీటర్ల దూరంలో, ప్రస్తుత రాయపట్నం - కరీంనగర్ రాష్ట్ర రహదారిని ఆనుకుని, పాశాయిగాం గుట్టపై చెన్న పూస అనే ఆచార్యుడు, బౌద్ధ స్థూపాన్ని నిర్మించినట్లు, సుప్రసిద్ధ బౌద్ధ ఆచార్యుడు దిఙ్నాగుడు, ఈ ప్రాంతం వాడేనని, చైనా యాత్రికుడు హ్యూన్ త్సాంగ్ ఏడవ శతాబ్దంలో తన గ్రంథంలో పేర్కొన్నాడు. రాష్ట్ర పురావస్తు శాఖ మాజీ డైరెక్టర్ వి.వి. కృష్ణ శాస్త్రి శాతవాహన కళా ఉత్సవాల సందర్భంగా, 2002 జనవరి 21న కరీంనగర్లో ప్రధాన ప్రాసంగికునిగా ప్రకటించడాన్ని బట్టి, పాషాయిగాం బౌద్ధ స్తూప ప్రాధాన్యత స్పష్ట మౌతుంది. ఇంతటి ప్రాచీన చారిత్రక ఆధారమైన బౌద్ధ స్తూపం, రాష్ట్ర రహదారి రోడ్డు నిర్మాణంలో, కాంట్రాక్టర్ అయిన ఇర్కాన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ సంస్థ నిర్లక్ష్యానికి అనవసరంగా, అకారణంగా బలియై, 1999 డిసెంబర్ 25వ తేదీన నేల కూల్చ బడింది. ఆ తర్వాత ముక్కలైన ఆ స్తూప పలకలను చేర్చి, జిల్లా కేంద్ర పురావస్తుశాఖ మ్యూజియంలో భద్రపరిచి, తిరిగి స్థాపించడం జరిగింది. తత్ఫలితంగా పాశాయిగాంకు చెందిన బౌద్ధ స్తూపం, కనుమరుగై ఈ ప్రాంతం, చరిత్ర పుటల్లో నుంచి తొలగించ బడి, ప్రాచీనత్వాన్ని కోల్పోయింది. అలాగే జూలపల్లి మండలంలోని క్రీస్తు పూర్వపు రెండవ శతాబ్ధికి చెందిన హుస్సే నియా వాగు - చిన్న వాగుల సంగమ స్థానంలో 47 శిల్పాలంకృత పలకలచే శోభితమై, ఐదు పడగల "ముచిలింద నాగం" బోధివృక్షం మహాభినిష్క్రమణం చెక్కబడిన దూళికట్ట స్థూపం విశేష ప్రాధాన్యతను కలిగి ఉంది. "కాలచక్ర నిర్వహణ"కై దూళికట్ట నుండి అపురూప ఫలకాలను, అమరావతికి కొద్దికాలం క్రితం అవిభక్త రాష్ట్రంలో తరలించారు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# నిర్లక్ష్యపు నీడలలో శాతవాహనుల రాజధాని

అవిభక్త కరీంనగర్ జిల్లాకు 50 వేల సంవత్సరాలకు పూర్వపు చరిత్ర ఉంది. చరిత్రలో ఆంధ్రులకు లభించినంత వరకు , శాత వాహనుల మొట్ట మొదటి రాజవంశం, ఆదీ మహా రాష్ట్ర లోని పైఠానో లేక నాసిక ప్రాంతమో అనుకుంటే కాదని, అంతకు ముందే వీరు ఆంధ్రులని, కరీంనగర్ జిల్లా నే వారి మూల పురుషులకు ఆవాస స్థానమని, చారిత్రక పరిశోధనలు స్పష్టం చేశాయి. శాతవాహన వంశానికి మూలపురుషుడు అని భావింపబడే శ్రీముఖుడు కోటి లింగాలను రాజధానిగా చేసుకుని పాలించాడని స్పష్టం అయినాక, ఆయన నాణేలు కోటిలింగాలలో లభ్యమైనాక చరిత్రలో నూతన అధ్యాయానికి నాంది పలికింది. జిల్లా కేంద్రమైన కరీంనగర్ కు 65 కి.మీ .ల, ధర్మపురి క్షేత్రానికి 19 కి.మీ.ల దూరాన వెల్గటూర్ మండలం లోని గోదావరి, పెద్దవాగు సంగమ స్థాన మందుగల కోటిలింగాల లోని పుట్ట కోట గోడలు (పూర్వపు కోటలు) ఆంధ్రదేశ పాలకులైన శాతవాహనుల తొలి రాజు లకు ఆటపట్టయినవి. ఆంధ్రుల తొలిరాజుగా పురాణాలలో వర్ణించ బడిన శ్రీముఖ చక్రవర్తి నాణాలను , కప్పారావు పేట సమీపాన, ధర్మపురి వాస్తవ్యులు ప్రముఖ చారిత్రక పరిశోధకులు, పురావస్తు శాఖలో ఎపిగ్రాఫిక్ అసిస్టెంట్ (శాసన వ్యాఖ్యాత)గా పనిచేస్తూ మరణించిన సంగనభట్ల నరహరి శర్మ సేకరించి, పురావస్తు శాఖకు అప్పగించడంతో , ఈ ప్రాంత ప్రాశస్త్యం వెలుగు చూడగలిగింది. శాతవాహన కాలానంతర మైనట్టి వారికి ఉద్యోగ చెందిన "మహా తలవర, మహా సేనాధిపతిపతిస" అను నాణెములు ఇచ్చట లభించినవి. విదిశా నగరమును కేద్రముగా ఏలిన చివరి శు ంగ రాజుల నాణెములు లభింపగా, వాటిపై బ్రాహ్మీ లిపిలో "రజోగోబదస, రజో సమగోపస" అని వ్రాసి ఉన్నవి. శుంగుల అనంతరం మగధను ఏలారని పురాణాలలో పేర్కొనిన కాణ్వ రాజుల నాణెములు కూడా లభించాయి. వీటి ఆధారంగా పురాణములందు పేర్కొన్నట్లు, మగధ రాజ్యమును మౌర్యుల అనంతరం శృంగులు, కాణ్వులు పిదప ఆంధ్రులు వరుసగా పాలించినట్లు తార్కాణం ఇచ్చు చున్నదని పురావస్తు శాఖ మాజీ డైరక్టర్ పుచ్చా వాసుదేవ పరబ్రహ్మ శా స్త్రీ సోదాహరణంగా నిరూపించారు. వీటిలో కొన్ని కోటిలింగాల పొలములలో బ్రాహ్మీ లిపి లోని శిలా ఫలకాలు వెలుగు చూశాయి. ఇచట లభించినట్లు అపు రూప నాణెములు వేరెచ్చటా లభించని కారణంగా , కోటిలింగాల శాతవాహనుల తొలి రాజధాని అని, పరిసర ప్రాంత కేంద్ర స్థానమని స్పష్టమైంది. కోటిలింగాలలోనే నరహరిశర్మ పంచమార్క్ నాణేలు , ఇతర అపు రూప నాణేలు సేకరించి పురావస్తు శాఖకు హస గతం చేశారు. వానిలో "రజో శాతవాహ , రజో సాతకంనిస" ఆని బ్రాహ్మీ లిపిలో వ్రాయ బడింది. లిపి ప్రకారం శ్రీముఖుని కన్నా ఇవి ప్రాచీనమైనవి. సహజంగా ఉండవలసిన ఉజ్జయిని చిహ్నం వీటిలో లేదని నరహరి పరిశోధనలో పేర్కొన్నాడు. శాతవాహన కాలపు పొరల్లో అనేక శాతవాహన నాణేలు లభించాయి. లభ్యమైన నాణెములను బట్టి శాతవాహన వంశ మూల పురుషుడైన శాత వాహనుడు ఆంధ్ర గోపులను , శబరులను, మహా తలవరులను, తదితర ఆంధ్ర రాజులను ఓడించి శాతవాహన సామ్రాజ్యాన్ని స్థాపించాడు. శాతవాహనులు తొలుత ఆంధ్రుల పాలనలో భాగమై, ఆంధ్ర భృత్యులుగా ఉండి, బలవంతులై సామ్రాజ్య స్థాపనకు పూనుకున్నారని, శ్రీముఖుడు చివరి కాణ్వరాజును అంతమొందించి, స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పరచి, విస్తరించారని జగిత్యాలకు చెందిన ప్రముఖ చారిత్రక పరిశోధకులు, రిటైర్ రీడర్ డాక్టర్ జైశెట్టి రమణయ్య కరీంనగర్ చారిత్రక సంస్కృతి గ్రంథంలోని వివరించారు. హాల చక్రవర్తి గాథా సప్తశతి లోని గోదావరి వర్ణన ఆధారంగా, లభ్యమైనట్లు శ్రీముఖ నాణాలను బట్టి కోటిలింగాల, శాతవాహనుల బలిష్ట దుర్గమని స్పష్టం అవుతున్నది. కోటిలింగాల సమీపమున గల గుట్ట జైన మునులకావాస స్థానముగ నుండేదని తెలుస్తున్నది. సమీపాన



క్రీ.పూ.రెండవ శతాబ్దపు బౌద్ధ స్తూపం పాపాయిగాం గుట్టపైన ఉండేది. ప్రస్తుతం మధ్య యుగానికి చెందిన దేవాలయం గ్రామంలో ఉంది. రెండు గర్భగృహాలకు ఉమ్మడి మంటప ముంది. ప్రతి గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధానాల యంలో కోటీశ్వరుడు లింగ రూపుడుగా ప్రతిష్ఠితుడు కాగా, దక్షిణ దిశలో ఉత్తర ముఖ గర్భగృహంలో అంతరాళం ఉంది. ప్రధాన ఆలయంలో కోటీశ్వరుడు లింగ రూపుడై ఉన్నాడు. ఆలయం చాళుక్య రీతులలో నుండి, గోదావరి ఒడ్డున అనేక శిల్ప ప్రతిమ లున్నాయి. పురావస్తు శాఖచే త్రవ్వకాలు జరపబడి, పర్యాటక శాఖ గుర్తింపు పొందింది ఈ ప్రదేశం. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాక్చరిత్రకు నిలువెత్తు నిలువుటద్దంగా నిలిచి, శాతవాహనుల తొలి రాజధానిగా చరిత్ర పుటలకెక్కి, జిల్లా సంతరించుకున్న జిల్లా చరిత్ర గతినే మార్చి, విశేష ప్రాధాన్యత కోటిలింగాల ఒడ్డు, గోదావరి నీటి వల్ల నానాటికీ కోతకు గురవు తున్నది. తవ్వకాలు జరిపితే చారిత్రక సత్యాలెన్నో వెలికి తీయగల చరిత్రకు పూర్వపు గ్రామం, ప్రమాదపు టంచున పయనిసున్నది. స్థానికుల, దాతల చేయూత, ధర్మకర్తల మండళ్ళ కృషితో, ప్రత్యేక నిధులను ప్రోగు చేసుకుని దేవస్థానాన్ని అభివృద్ధి పరుచుకుంది. పర్యాటక శాఖ ఈ గ్రామంపై చాలా కాలం చిన్నచూపే చూసింది. గతంలో చాలా సందర్భాలలో ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రముఖ పర్యాటక స్థలంగా తీర్చిదిద్ద గలమని ఇచ్చిన హామీలు, చేసిన ప్రకటన - నీటి మూటలు గానే మిగిలి పోయాయి. జిల్లాకు చెందిన కేంద్ర, రాష్ట్ర సాయి నాయకులు, ఉన్నతాధికారులు , చారిత్రక విషయాసక్తులైన వ్యక్తులు, రాష్ట్ర చరిత్రలో ప్రధాన ప్రదేశమైన కోటిలింగాలలో ప్రత్యేక అభివృద్ధి పనులు, ప్రాచీన చారిత్రక అవశేషాల సంరక్షణా చర్యలను చేపట్టడంపై, నిర్ణయాత్మక కార్యక్రమాలను చేపట్టడంలో ఆలసత్వాన్నే ప్రదర్శించారు. ఈ కారణంగానే ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రాచీన చరిత్రకు సాక్షీ భూతంగా నిలిచిన కోటిలింగాల నేడు కాలగర్భంలో కలిసి పోయే ప్రమాదంలో ఉంది. శ్రీపాద పాజెక్టు నిర్మాణ చర్యలలో భాగంగా చారిత్రక గ్రామానికి వరద ముప్పు భయభ్రాంతులకు గురి చేస్తున్నది. దీనితో ఈ గ్రామ చరిత్ర పుటల నుంచి కనుమరుగు అయ్యే ప్రమాదమూ లేకపోలేదు. ఈ విషయాన్ని ఆలస్యంగా నైనా గ్రహించిన జిల్లా మేధావి వర్గం, కోటి లింగాలను పరిరక్షించే చర్యలు గైకొనాలని గత ప్రభుత్వానికి విన్నవించింది. రాష్ట్ర రాజధాని నుండి సైతం ఈ అంశంపై అవగాహన కలిగిన దివంగత ప్రభుత్వ సలహాదారు విద్యాసాగర్ రావు, మల్లేపల్లి లక్ష్మయ్య, ఆచార్య జయధీర్ తిరుమల రావు, నిమ్స్ మాజీ డైరెక్టర్ డాక్టర్ రాజిరెడ్డి, ఐకాస కన్వీనర్ కోదండరాం, తెలంగాణ జాగృతి వ్యవస్థాపకులు కవిత, కవి గాయకులు దేశపతి శ్రీనివాస్, కుర్రా జితేంద్ర బాబు లాంటి మేధావులను రప్పించి, కోటిలింగాల పరిస్థితిని ప్రత్యక్షంగా చూపించి, తద్వారా గత ప్రభుత్వం దృష్టి ఆకర్షించి, పరిరక్షించే ప్రయత్నం చేసింది. అపురూప నాణేలు లభ్యమైన కోటిలింగాల గ్రామం ఖాళీ అయితే, త్రవ్వకాలకు మరింత సానుకూలత ఉండగలదనే ప్రతిపాదన అందుకున్న రాష్ట్ర పురావస్తు శాఖ డైరెక్టర్ చెన్నారెడ్డి అందుకు సానుకూలంగా స్పందించి, కోర్ కమిటీ నిర్ణయాన్ని అనుసరించి తవ్వకాలు జరిపేలా కృషి సల్పగలమని ప్రకటించి నామ మాత్రపు తవ్వకాలు చేపట్టి చేతులెత్తేయడం జరిగింది. శ్రీశైలం ప్రాజెక్టు ముంపుకు గురికాకుండా ఆలంపూర్ లో నిర్మించినట్లు, కోటిలింగాల పరిరక్షణ గోడలు నిర్మించాలనే ప్రతిపాదన చాలా కాలంగా కాగితాలకే పరిమిత మైంది. గతంలో నాటి సంబంధిత మంత్రి పొన్నాల లక్ష్మయ్య వద్ద ప్రతిపాదనలు ఉన్నా, పట్టించు కోలేదు. తెరాస ప్రభుత్వ సంబంధిత గత కార్యదర్శి వెంకటేశం దర్శించి, తగు చర్యలు తీసుకునేందుకు సానుకూలత వ్యక్తం చేశారు.

# పర్యావరణం ఆరోగ్యానికి ప్రాణం

ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 26న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవాన్ని జరుపు కుంటారు. 1991లో అంతర్జాతీయ పర్యావరణ ఆరోగ్య సమాఖ్య ప్రారంభించిన ఈ దినోత్సవం మానవ ఆరోగ్యం ప్రకృతితో ఎంత బలమైన అనుబంధం కలిగి ఉందో గుర్తు చేసే మహత్తర సందర్భం. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడం, నిపుణుల కృషిని గుర్తించడం మాత్రమే కాక, రాబోయే తరాల భవిష్యత్తు సుస్థిరతకై పిలుపు నివ్వడమే ఈ దినోత్సవం ఉద్దేశం. మనిషి పుట్టుకతోనే ప్రకృతితో విడదీయరాని బంధం కలిగి ఉన్నాడు. వేదాలలోనే "మాతా భూమిః పుత్రోహం పృథివ్యాః" అని భూమిని తల్లి అని ఆరాధించారు. నదీ తీరాలపై సంస్కృతి వికాసం, వర్షాధార పంటల సాగు, అరణ్యాలలో తపస్సులు ఇవన్నీ ప్రకృతి-మనిషి అనుబంధాన్ని ప్రతిబింబిస్తాయి. పురాణాల్లో గంగ, యమున, సరస్వతీ నదులను పుణ్య నదులుగా స్మరించారు. "వృక్షో రక్షతి రక్షితః" అని చెట్లను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయని వృక్షారాధనలో చెప్పారు. నాగపూజ, వన దేవతారాధన, గిరిదేవత పూజుఇవన్నీ ప్రకృతిని పవిత్రంగా భావించిన భారతీయ సంప్రదాయాలకు నిదర్శనం.కానీ ఆధునిక యుగంలో పరిశ్రమల పొగ, వాహనాల కాలుష్యం, రసాయనాల అధిక వినియోగం, ప్లాస్టిక్ వ్యర్థాలుఇవి మనిషి-ప్రకృతి బంధాన్ని క్షీణింప జేశాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం గాలి కాలుష్యం వల్ల దాదాపు 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారు. భారత దేశంలోనే 2019లో సుమారు 17 లక్షల మంది గాలి కాలుష్యం కారణంగా మృతిచెందారు. 2023లో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాల ప్రకారం దేశంలోని 131 నగరాల్లో 90 నగరాలు గాలి నాణ్యత ప్రమాణాలను మించాయి. నీటి కాలుష్యం పరిస్థితి కూడా తీవ్రంగానే ఉంది. జాతీయ నది పరిరక్షణ ప్రణాళిక ప్రకారం ప్రతి రోజూ గంగానదిలో మూడువేల మిలియన్ లీటర్ల మలిన జలాలు చేరుతున్నాయి. ఈ సమస్యలు కేవలం గణాంకాలకే పరిమితం కావు. వేసవిలో ఉష్ణోగ్రతలు భరించలేనంత పెరగడం, వర్షపాతం అసమానంగా కురవడం, వరదలు-కరువులు అధికమవడయి ఇవి మనం ఎదుర్కొంటున్న వాస్తవాలు. భారత వాతావరణ విభాగం గణాంకాల ప్రకారం 1901 నుండి 2020 వరకు దేశ సగటు ఉష్ణోగ్రత 0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. చిన్న సంఖ్యలా కనిపించినా, దీని ప్రభావం ఆహారోత్పత్తి, నీటి లభ్యత, ప్రజారోగ్యంపై తీవ్రంగా పడుతోంది. పర్యావరణ పరిరక్షణ కోసం భారతదేశంలో ఎన్నో ఉద్యమాలు పుట్టుకొచ్చాయి. 1973లో ఉత్తరాఖండ్‌లో ప్రారంభమైన చిప్కో ఉద్యమం చెట్ల నరికివేతను అడ్డుకుని అడవులను రక్షించడంలో మహిళల శక్తిని ప్రపంచానికి చూపించింది. 1985లో ప్రారంభమైన నర్మదా బచావో ఆందోళన నదులపై నిర్మితమవుతున్న పెద్ద అణకట్టల వల్ల నిరాశ్రయులవుతున్న ప్రజల సమస్యలను ప్రపంచ దృష్టికి తీసుకు వెళ్ళింది. ఈ ఉద్యమాలు పర్యావరణ పరిరక్షణ ఎంత ముఖ్యమో చాటి చెప్పాయి. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ప్రతిసారి ఒక అంశాన్ని ముందుకు తెస్తుంది. గతంలో "వాతావరణ మార్పుల సవాళ్లు," "ఆహార భద్రత," "వ్యాధుల నివారణలో పర్యావరణ పాత్ర" వంటి అంశాలు చర్చకు వచ్చాయి. 2024లో "ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే శక్తివంతమైన సమాజాల నిర్మాణం" అనే అంశంపై దృష్టి సారించారు. 2025లో అయితే "శుభ్రమైన గాలి - ఆరోగ్యవంతమైన జీవితం" అనే నినాదాన్ని ఎంచుకున్నారు. గణాంకాల ప్రకారం శుభ్రమైన గాలి అందరికీ లభిస్తే సగటు మానవ జీవితకాలం 2.2 సంవత్సరాలు పెరుగుతుంది. ఈ సవాళ్లను ఎదుర్కోవడం కోసం వ్యక్తిగత, సామాజిక, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో కృషి అవసరం. వ్యక్తిగతంగా చెట్లు నాటడం, నీటిని ఆదా చేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అలవాట్లు పెద్ద మార్పుకు దోహదం చేస్తాయి. సామాజికంగా పరిశ్రమలపై కఠిన నియంత్రణలు, వ్యర్థాల పునర్వినియోగం, పునరుత్పాదక శక్తి వినియోగం అవసరం. జాతీయ స్థాయిలో చట్టాల కఠిన అమలు కావాలి. అంతర్జాతీయ స్థాయిలో వాతావరణ మార్పులు, అంటువ్యాధుల వ్యాప్తి వంటి సమస్యలపై దేశాలు కలసికట్టుగా పని చేయాలి. 2015లో ఐక్యరాజ్యసమితి ప్రకటించిన స్థిరాభివృద్ధి లక్ష్యాలు కూడా ఇదే దిశగా మార్గదర్శనం చేస్తున్నాయి. ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం ఇచ్చే సందేశం స్పష్టమేప్రకృతి రక్షణే ప్రజారోగ్యం. పర్యావరణం క్షీణిస్తే మన ఆరోగ్యం క్షీణిస్తుంది. ప్రకృతిని రక్షించడం అంటే మన భవిష్యత్తును రక్షించడం. ప్రతి వ్యక్తి, ప్రతి సమాజం, ప్రతి దేశం ఈ బాధ్యతను గుర్తించి కృషి చేస్తేనే ఆరోగ్యకరమైన, సుస్థిరమైన ప్రపంచాన్ని మనం సృష్టించ గలుగుతాం.

# మండలంలో అమ్మా... భవానీ అంటూ ఊరూరా జగన్మాతకు జేజేలు పలికిన భక్తజనం

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** దసరా వచ్చిందంటే జగన్మాతను కొలవని ఊరుండదు. అమ్మ విగ్రహం కనిపించని వీధి ఉండదు. ఎక్కడ చూసినా,ఎటు చూసినా అమ్మ భక్తులే జననీ శివకామినీ జయ శుభకారిణి విజయరూపిణి అమ్మవు నీవే అఖిల జగాలకు అమ్మల గన్నా అమ్మవు నీవే నీ చరణములే నమ్మితినమ్మా శరణము కోరితి అమ్మా భవానీ అంటూ ఎర్రటి దుస్తులు ధరించి చేతులకు గాజులు కాళ్లకు గజ్జెలు కట్టుకుని ముఖానికి పసుపు కుంకుమ రాసుకుని అచ్చంగా అమ్మవారిలా తయారై భవానీ మాల వేసుకుని దీక్ష రోజులు అమ్మను నిష్ఠగా కొలుస్తారు. ఇందులో ఆడామగా తేడా లేదు. చిన్నలు,పెద్దలు, మహిళలు అందరూ అమ్మ సేవలో తరిస్తారు. దసరా పర్వదినాల్లో భవానీ దీక్ష తీసుకోవడం ఓ సంప్రదాయంగా వస్తోంది. దేవీ నవరాత్రి ఉత్సవాల సమయంలో 11 రోజుల



పాటు ఈ దీక్షను కొందరు చేపడతారు. అమ్మవారి అనుగ్రహం పొందాలనుకునేవారు ఈ మాలను ధరిస్తారు. దీక్షలో ఎరుపు రంగు వస్త్రాలు ధరించి నియమనిబంధనలను కచ్చితంగా పాటిస్తారు. వీరిని 'భవానీ' అనే పిలుస్తారు. బెజవాడలోని ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మను దర్శించుకున్న తర్వాత దీక్ష విరమిస్తారు. వాహనాల్లో వెళ్లేవారితో పాటు లక్షలాది మంది తమ స్వగ్రామాల నుంచి కాలినడకన ఇంద్రకీలాద్రి వెళుతున్నారు. ప్రముఖుల దగ్గర నుంచి సామాన్యుల వరకు దీక్ష తీసుకుంటారు. ఈ సంవత్సరం సీతానగరం మండలంలో ఎక్కువ శాతం మంది భవానీ మాలలు వేయడం ఆనందదాయకంగా మారింది. దీక్ష చేపట్టిన వారే కాకుండా వారి కుటుంబ సభ్యులంతా నిష్ఠ నియమాలతో ఈ దీక్షను ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలోని భవానీలు అమ్మవారికి కుంకుమ పూజలు జరిపి,భజనలు చేస్తూ తరలించారు. వివిధ లోపాలతో అమ్మవారిని భవానీలు కొలుస్తున్నారు. భవానీలు ఈ విధంగా నిష్ఠ నియమాలతో పూజలు ఆచరించడం వలన వారిలో ఉన్నటువంటి క్రోధ,లోభ,మద,మాత్సర్యాలు తొలగిపోతాయని ప్రగాఢ నమ్మకంగా విశ్వసిస్తున్నామని వారు అంటున్నారు.

# హిందూ దేవాలయాలు అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-హిందూ దేవాలయాలు పరిరక్షణసమితి
-తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా వెలుగూరి రవికుమార్, కార్యదర్శిగా పోతుల వెంకటేశ్వరరావు,మెంబర్ గా పి కిషోర్





**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** హిందూ దేవాలయాలు,గో సంరక్షణ ధర్మ పరిరక్షణ ధ్యేయం గా సభ్యులు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో కలిసి కట్టుగా కృషి చేయాలని హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి కోరింది.స్థానిక సరస్వతి ఘాట్ లో శుక్రవారం హిందూ దేవాలయాలు పరిరక్షణ తూర్పు గోదావరి జిల్లా సమితి , అనుబంధ దుర్గా శక్తి మహిళా విభాగం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం రవికుమార్ అధ్యక్షతన జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా నూతన జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు జైశ్రీరామ్ రామరాజు,ప్రధాన కార్యదర్శి పిల్లాడి రుద్రయ్యలు తెలిపారు. హిందూ దేవాలయాలు,గో సంరక్షణకు ప్రతి సభ్యుడు అంకితభావంతో పనిచేయాలని, ఆలయాల్లో ఎటువంటి అపచారాలు జరిగిన తమ దృష్టికి తీసుకురావాలని వారు కోరారు. అన్నవరం దేవస్థాన విశ్రాంత అర్చకులు ఇంద్రగంటి గోపాలకృష్ణశర్మ మాట్లాడుతూ అన్నవరం దేవస్థానంలో తమ తండ్రి, తాత, అనంతరం తాను కూడా ఆలయంలో పనిచేశానని అన్నారు. కమలానంద భారతి స్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి ఒక ప్రత్యేక ప్రణాళిక తో అడుగులు వేస్తోందని అన్నారు. దేవాలయాలలో ఉన్న ఇబ్బందులపై నూతన కార్యవర్గం సమిష్టి కృషితో ముందుకు వెళ్లాలని ఆయన కోరారు. తూర్పుగోదావరి జిల్లా నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా విశ్రాంత అన్నవరం దేవస్థానం అర్చకులు ఇంద్రగంటి గోపాలకృష్ణ శర్మ, అధ్యక్షులుగా వెలుగూరి రవికుమార్ కార్యదర్శిగా పోతుల వెంకటేశ్వరరావు, మరో 30 మంది సభ్యులచే ప్రమాణస్వీకారం చేయించారు. ఉపాధ్యక్షులుగా ఎం సతీష్ ప్రేమ్, ఆకుల చిరంజీవి రావు ఖండవిల్లి రావణ్, భూర గద్ద మురళి, ప్రధాన కార్యదర్శి గా కాకర్ల పవన్ కుమార్ శర్మ, పెరుమాళ్ళ పవన్ కుమార్ సెక్రటరీలుగా బమిడి బాబు డి. సాయికృష్ణ బి ప్రదీప్ యాదవ్ సభ్యులుగా సుబ్రహ్మణ్యం జే. నాగులకొండ, సత్తిరాజు, ఎర్రంశెట్టి వీరబాబు టి. రుద్రకంఠేశ్వర్, అత్తులూరి కిషోర్, తోట సుబ్బారావు, మరో 30 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు వెలుగురి రవికుమార్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలు పరిరక్షణకు సభ్యులందరం అంకితభావంతో కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు. శ్రీ కమలానంద భారతి స్వామి, ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి ఏర్పాటయిందని దానికి అధ్యక్షులుగా కర్నూలు బసవరాజు ను నియమించారని , రాష్ట్ర ఉపాధ్యక్షులు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శిజై శ్రీ రామరాజు పి. రుద్రయ్య వారి నాయకత్వంలో ముందుకెళ్తామన్నారు.శుక్రవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా కమిటీకి సంబంధించి అధ్యక్ష, కార్యదర్శుల కార్యవర్గ సభ్యుల నియామకానికి సంబంధించి ప్రమాణ స్వీకారం మహోత్సవంగా దీన్ని నామకరణ చేసి ఈ కార్యక్రమాన్ని జరిపించాం అయితే తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించినందుకు ధన్యవాదాలు తెలిపారు. దేవాలయాలు పరిరక్షణ సమితి ఎలా ముందుకు తీసుకెళ్లాలో దీనిమీద ఒక ప్రత్యేకమైన ప్రణాళికతో ముందుకు వెళ్తాం అని ఆయన అన్నారు. ఎక్కడ దేవాలయాలకు ఇబ్బంది జరిగిన ఏ రకమైన అపచారం జరిగిన మా దృష్టికి తీసుకురావాలని వాటిని సమన్వయంతో సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. హిందూ దేవాలయాల పరిరక్షణ అనుబంధ మహిళా విభాగం దుర్గా శక్తి అధ్యక్షురాలుగా శ్రావణి శ్రీ గౌడ కార్యదర్శులుగా దేవా రమణకుమారి, ఎరువ మీనాక్షి రెడ్డి లచే ప్రమాణస్వీకారం చేయించారు. వీరితోపాటు పసలపూడి మహాలక్ష్మి ఏ .కృష్ణవేణి, జి. మాధురి,కె. మహాలక్ష్మి,డి. వరలక్ష్మి , ఎస్. హర్షిని వి. వరలక్ష్మి,పిచ్చుక వనజ, సిరపు రవణమ్మ,తమ్మన గాయత్రి ,కే సూర్య కళ,కే.జయలక్ష్మి, ఎం. సరోజినీ, మరో 15 మంది సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

## సచివాలయాల్లో ఆధార్ సేవలు నిలిచిపోవడంతో ప్రజలకు ఇక్కట్లు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామ సచివాలయంలో ఆధార్ సేవలు పొందేందుకు వచ్చిన ఆధార్ అవసరత ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. ఆధార్ సేవల కోసం వచ్చిన వారికి పూర్తిస్థాయి లో కనీసం కుర్చీలు లేని సందర్భం అక్కడ చోటు చేసుకుంది. ఆధార్ క్యాంప్ పేరుతో హడావుడి మాత్రమే జరుగుతుందని ఇక్కడికి వచ్చిన ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలను అందించేందుకు ఒకరు మాత్రమే ఉన్నారని అలాంటప్పుడు ఆధార్ క్యాంప్ అని పేరు పెట్టడం ఎందుకని ప్రజల నుండి విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం సంబంధిత మండల, పంచాయతీ కార్యదర్శి అధికారి పర్యవేక్షణ లేకపోవడం ఇక్కడ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని గంటల తరబడి ఎదురుచూస్తూ నిలబడి ఉండే పరిస్థితులు ఎదురవుతున్నాయని పలువురు అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మండలంలో ఎంతోమందికి ఆధార్ సేవల అవసరం ఉన్నా గాని నేటికీ మండల వ్యాప్తంగా ఉన్న సచివాలయాల్లో సరైన ఆధార్ సెంటర్లు నెలకొల్పకపోవడం పై సంబంధిత అధికారులు నిర్లక్ష్యమే అని ప్రజలు అంటున్నారు. కొందరు మండల అధికారులు పంచాయితీల్లో ఆడిట్ పేరుతో తమకేమీ కావాలో వారు చక్కబెట్టుకుంటున్నారే తప్ప పంచాయతీలో కావలసినటువంటి కంప్యూటర్,ప్రింటర్, ఇంటర్నెట్ సదుపాయం పై శ్రద్ధ చూపించడం లేదని పలు గ్రామాల ప్రజల నుండి విమర్శలు బలంగానే వెల్లువెత్తుతున్నాయి. ఏమైనా ఐజిల్లా అధికారులు కూడా సచివాలయాల్లో పూర్తిస్థాయిలో ప్రజలకు కావలసిన అవసరాలు అందుతున్నాయో లేదో తనిఖీలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు అంటున్నారు.

## రక్తదానంలో స్వామి వివేకానంద యోగాశ్రమం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం** శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారు మానవసేవే మాధవ సేవ ఆ మాధవ సేవ మానవసేవ పేద ప్రజలకు అందుబాటులో ఉండి చేస్తే ప్రజాసేవ ఆ ప్రజాసేవే లక్ష్యం అంటూ పేదవారికి ఏ ఆపద వచ్చినా మేము ఉన్నామ అంటూ నిత్యం రక్త దానం చేస్తున్న భాగంగా ఊబలంకకి చెందిన గుత్తుల ధనలక్ష్మి ప్రెగ్నెంట్ డెలివరీ నిమిత్తం డాక్టర్లు సర్జరీ చేయాలి అంటే బి నెగిటివ్ బ్లడ్ కోసం సంప్రదిస్తే ఎక్కడ దొరక్క ఇబ్బంది పడుతున్న సమయంలో శ్రీ స్వామి వివేకానంద యోగా ఆశ్రమం వారిని సంప్రదించారు వారు వారి స్టూడెంట్స్ ని ఎం దుర్గ సిహెచ్ అనిల్ కే మాధవరావు ని తీసుకువెళ్లి బి నెగిటివ్ బ్లడ్ వీరు చేత ఇప్పించారు ఇప్పటివరకు 30 వేలకు పైగా రోగులకు రక్తదానం చేసినట్లు యోగా గురువు ఆయుర్వేదం ఫిజియోథెరపీ వైద్యుడు యోగా శ్రీనివాస్ తెలియజేశారు. రక్తదానం చేసి ప్రాణదాతలుగా మారిన ప్రతి సభ్యునికి పేరుపేరునా కృతజ్ఞతలు యోగ శ్రీనివాస్ తెలియజేశారు

## ఘనంగా వీర వనిత చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ శుక్రవారం అమలాపురం పట్టణం స్థానిక గడియార స్తంభం సెంటర్లో అమలాపురం పట్టణ టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు పలివెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాలూకా రజక సంఘం అధ్యక్షులు పేట వెంకటేశ్వరరావు, మండల గ్రామీణ రజక సంఘ నాయకులతో కలిసి రజక సామాజిక వర్గానికి చెందిన వీర వనిత చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా పలివెల శ్రీనివాస్ మాట్లాడుతూ వెనుకబడిన తరగతులలో రజక సామాజిక వర్గానికి చెందిన చిట్యాల ఐలమ్మ ఆనాడు సాయుధ పోరాటంతో భూస్వాములకు వ్యతిరేకంగా కోర్టుల్లో పోరాడి ఎంతోమంది రైతులకు వేలాది ఎకరాల సాగు భూములను స్వాధీనం చేసిన మహనీయురాలు. ఆమె పోరాటం బహుజన చైతన్యానికి మహిళా శక్తికి స్ఫూర్తిదాయకం మరియు ఆదర్శవంతమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు భాస్కర రామకృష్ణ మట్టపర్తి సాయిబాబులు అప్పారి సతీష్ మట్టపర్తి భాస్కర్ వాసంశెట్టి శ్రీనివాస్ కుడుపూడి శ్రీనివాస్ మాచిరాజు వెంకటరమణ ( బ్రాహ్మణ) తాలూకా రజక సంఘం సెక్రటరీ మోహన్ రావు కోశాధికారి ఎన్ రమణ, మావచరపు కాశీ, ఎన్ కళ్యాణ్, చిరంజీవి, ఎన్ వి వి సత్యనారాయణ, ఎస్ సుబ్బారావు, తదితర రజక సంఘ నాయకులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి అలంకరణలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర బిజెపి అధికారి ప్రతినిధి నల్లా పవన్,





**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** శుక్రవారం శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా అమలాపురం పట్టణం లోని మెయిన్ రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారు మహాలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారిని మాజీ మున్సిపల్ చైర్మన్ నల్లా విష్ణు మూర్తి , బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ , గోకరకొండ గంగన్న స్వామి , అరిగెల నాని , బ్రహ్మాజీ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారిని వాసవి కన్యకా పరమేశ్వరి సంఘం అధ్యక్షులు సంబారి సత్యనారాయణ స్వాగతం పలికి కండువా వస్త్రంతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. .నల్లా పవన్ మాట్లాడుతూ మహాలక్ష్మి అలంకరణ లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అమ్మవారిని ప్రజలందరూ దర్శించుకుని సుఖ శాంతులతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరారు.

## దసరా, చెడితాలింభానా ఉత్సవాలు ప్రశాంతంగా జరగాలి


జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** దసరా, చెడితాలింభానా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 2న జరగనున్న చెడితాలింభానా ఉత్సవాల ఊరేగింపులకు సంబంధించి అన్ని శాఖలూ తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఏడు వీధుల విగ్రహాల ఊరేగింపుల్లో విద్యుత్ వైర్లు, కేబుల్ లైన్లు ఇబ్బంది కలగకుండా సరిచేయాలని, ట్రాఫిక్ మళ్లింపులు, డ్రోన్ కెమెరాల పర్యవేక్షణ, కంట్రోల్ రూమ్ ఏర్పాటు వంటి చర్యలను సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు.నిర్దేశిత సమయంల్లోనే ఊరేగింపులు జరగాలని, బాణాసంచా, డిజె సౌండ్లపై నియంత్రణ ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఉత్సవాల అనంతరం పంచాయతీ సిబ్బంది ప్రాంతాలను పరిశుభ్రం చేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ రాహుల్ మీనా మాట్లాడుతూ, చెడితాలింభానా ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకమైనవని, భక్తుల మనోభావాలను దెబ్బతీయకుండా సూక్ష్మస్థాయి బందోబస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ టి. నిషాంతి, డిఆర్ఓ కె. మాధవి, ఆర్డీఓలు పి. శ్రీకర్, డి. అఖిల, మున్సిపల్ కమిషనర్లు రంగారావు, వి. నిర్మల్ కుమార్, రాజు, డిపిఓ శాంతలక్ష్మి, డిఎస్పీలు ప్రసాద్, మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.2.60 లక్షల విలువైన నోట్లతో వెంకన్న అలంకరణ.

**వెంకన్నకు కరెన్సీ కవచం.**



అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్ అమలాపురం మహిపాల వీధిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం నుండి ప్రత్యేక అలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. దాతలు అమలాపురం వాస్తవ్యులు శ్రీ రేపాక సత్యనారాయణమూర్తి, నాగపెద్దింట్లమ్మ దంపతుల సహకారంతో రూ.2.60 లక్షల విలువైన కరెన్సీ నోట్లతో స్వామివారికి మహాలంకారం చేశారు. ఈ అలంకరణలో శనివారం నుంచి అక్టోబర్ 2 విజయదశమి వరకు స్వామివారు

## భక్తులతో పోటెత్తిన పెద్దమ్మ తల్లి ఆలయం... విశేష పూజలు చేసిన తోట పృధ్వి రాజ్...







**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** కోరిన కోర్కెలు తీర్చే అమ్మ గా ప్రసిద్ధి చెందిన మండపేట ఏడిద రోడ్డు శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం లో భక్తులు పోటెత్తారు. దేవి నవరాత్రులు మహోత్సవాలు సందర్భంగా ఇక్కడ ప్రతి రోజూ వందలాది మంది భక్తులు విచ్చేసి పెద్దమ్మ తల్లిని దర్శించుకుంటున్నారు.ఈ నేపధ్యంలో శుక్రవారం తోట పృథ్వీరాజ్ అమ్మవారిని దర్శనం చేసుకుని విశేష పూజలు చేశారు.ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు, షేక్ %c% షేక్ కార్పొరేషన్ రాష్ట్ర మాజీ డైరెక్టర్ షేక్ అలీఖాన్ బాబా లు ఆయనకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అమ్మవారి మహిమ వుందన్నారు.భక్తులకు చక్కని సౌకర్యాలు కల్పిస్తున్న చైర్మన్ వాలిన వీరబాబు ను అభినందించారు. తెల్లవారుజాము నుంచే భవానీ దీక్ష దారులు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ వాలిన వీరబాబు ఆధ్వర్యంలో ఏర్పాట్లు భారీ ఎత్తున చేశారు. నాగభూషణ్ శర్మ, గురుస్వామి శివ భవాని ఆధ్వర్యంలో లక్ష కుంకుమార్చన పూజ నిర్వహించారు. మల్లిపూడి రామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో అగ్నిగుండ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏడిద కు చెందిన గన్నిశెట్టి శ్రీనివాస్ సాయంత్రం అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ వీరబాబు మాట్లాడుతూ దసరా ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తామని చెప్పారు. భక్తులు ఇతర ప్రాంతాల నుండి విచ్చేసి తమ మొక్కుబడులు చెల్లిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు తణుకు అశోక్, కోనాల చంద్రబోస్, నామ శివ, చంద్రశేఖర్, కేతినా శ్రీనివాస్, సిహెచ్ కొండా, మండిపూడి చంద్రశేఖర్, చల్ల శివరాం, ఆదాల సత్తిబాబు, కమిటీ సభ్యులు, భవానీ దీక్ష దారులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సినీ రంగంలో దిగ్గజం చిరంజీవి

**అహంకార వ్యాఖ్యలు తగవు..**

**వైయస్ జగన్, చిరంజీవి లపై బాలకృష్ణ వ్యాఖ్యలు పై తోట త్రిమూర్తులు మండిపాటు...**



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్...** సినీ రంగం లో దిగ్గజం లాంటి చిరంజీవి పై బాలకృష్ణ అహంకార పూరిత వ్యాఖ్యలు సిగ్గుచేటని రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మెన్ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు మండిపడ్డారు. శాసనసభ సాక్షిగా సినీనటుడు బాలకృష్ణ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్, చిరంజీవి లపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆయన మాట్లాడుతూ బాలకృష్ణ మాటలు ఈ రాష్ట్రం అంతా చూసారన్నారు. అహంకార పూరిత వ్యాఖ్యలు బాలకృష్ణ చేయడాన్ని ఆయన తప్పుపట్టారు. బాలకృష్ణ అధికారమదంతో ఈ వ్యాఖ్యలు చేశారని మండి పడ్డారు. చిరంజీవి తత్వం ఏమిటో తెలిసి కూడా ఇలా వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన బాలకృష్ణ కు సభా మర్యాదలు తెలియదా అంటూ ప్రశ్నించారు. సభలో లేని, అసలు సంబంధమే లేని చిరంజీవి పేరు ఎలా ఎత్తారని ద్వజమెత్తారు. చిరంజీవి చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరిని ఎంతో మర్యాదతో మాట్లాడతారని పేర్కొన్నారు. చిరంజీవిని అనాడు జగన్ అవమానించారని చంద్రబాబు సైతం విమర్శించారని ఈ రోజు చిరంజీవి విడుదల చేసిన లేఖ చూస్తే అనాడు ఏం జరిగిందో ఇట్టే అర్థమౌతుందని వివరించారు. సినీ రంగ దిగ్గజం చిరంజీవిని వీడూ వాడు అనడం ఎంత మాత్రం సరికాదన్నారు. దీనికి వంత పాడినట్లు కామినేని శ్రీనివాస్ వ్యవహరించడం సబబు కాదని పేర్కొన్నారు. బాలకృష్ణ జగన్ ను సైకో అన్నారని సైకో ఎవరో అందరికీ తెలుసన్నారు. బాలకృష్ణ కంటే పెద్ద సైకో ఎవరని ప్రశ్నించారు.అప్పట్లో నిర్మాత బెల్లంకొండ పై తుపాకీ తో కాల్పులు జరిపి, అనంతరం పిచ్చి వాడినని సర్టిఫికెట్ ఎవరు తెచ్చుకున్నారో తెలుసుకొని మాట్లాడాలని ఆ కేసు నుండి బయట పడేందుకు ఆయన ఏమి చేశారో గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. ఈ వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని పేర్కొన్నారు. అధికారం శాశ్వతమని భావించి విర్రవిగొద్దని హెచ్చరించారు. సమయం వచ్చినపుడు రాష్ట్ర ప్రజలు దీనికి సరైన సమాధానం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. చిరంజీవి వ్యాఖ్యలకు తీవ్ర పరిణామలు ఉంటాయని హెచ్చరించారు. ఇవి తన వ్యక్తిగత అభిప్రాయమని చెప్పారు.ఈ చర్చ జరిగే సమయం లో స్పీకర్ వాటిని రికార్డు ల నుండి తొలగిస్తున్నట్లు ప్రకటించి ఉంటే సమంజసంగా ఉండేదన్నారు. స్పీకర్ గౌరవం పెరిగేదన్నారు. ఇటు వంటి దురదృష్టకర ఘటనలు పునరావృత్తం కాకూడదని కోరుకుంటున్నానని చెప్పారు. చిరంజీవి కి బాలకృష్ణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని దీంతో బాలకృష్ణ గౌరవం మరింత పెరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# ఆదివాసీ హక్కులు, అభివృద్ధికి కట్టుబడి ఉంటా

**గిరిజన మండలం ప్రతిపాదన ప్రభుత్వానికి నివేదిస్తా**

**కాకినాడ ఎంపీ. తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గ ఉప ప్రణాళికా ప్రాంత పరిధిలోని శంఖవరం, ప్రత్తిపాడు, రౌతులపూడి, ఏలేశ్వరం మండలాల్లోని 12 గిరిజన గ్రామ పంచాయతీల పరిధిలోని 59 గిరిజన గ్రామాలనూ కలపి శంఖవరం మండలం పెదమల్లాపురం కేంద్రంగా కొత్త షెడ్యూల్డు మండలాన్ని ఏర్పాటు చేయాలని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ (టీ టైం ఉదయ్) ని గిరిజన పెద్దలు కోరారు. శంఖవరం మండలం కొత్తూరుకు చెందిన జనసేన నాయకుడు, విజయవాడ రైల్వే డివిజనల్ అడ్వయిజరీ కమిటీ మెంబర్ గొర్లి నాగేశ్వరరావు నేతృత్వంలో కాకినాడ ఎంపీ స్వగృహంలో గురువారం రాత్రి ఎంపీని కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న కొత్త జిల్లాలు, మండలాల పునర్వ్యవస్థీకరణలో తమ గ్రామాలను నిర్లక్ష్యం చేయరాదని, పెదమల్లాపురం కేంద్రంగా కొత్త షెడ్యూల్డ్ మండలాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రంపచోడవరం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థకు అనుబంధంగా ఉప కార్యాలయాన్ని కూడా పెదమల్లాపురంలోనే పునః ఏర్పాటు చేయాలని కోరారు. అంతే కాకుండా ప్రతిపాదిత పెదమల్లాపురం గిరిజన మండలాన్ని రంపచోడవరం కేంద్రంగా ఏర్పడబోయే కొత్త జిల్లాలో విలీనం చేయాలని తమ విన్నపంలో పేర్కొన్నారు. గిరిజన నాయకులు తమ వేదనను వ్యక్తం చేస్తూ... 1947 లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తమ గ్రామాలు 5 వ షెడ్యూల్ పరిధిలో ఉండగా, తరువాతి విభజనల్లో పొరపాటున నాన్-షెడ్యూల్డ్ ప్రాంతంలో చేర్చడం వలన రాజ్యాంగం కల్పించిన రక్షణలు, హక్కులు కోల్పోయామని తెలిపారు. దీని వల్ల మా గిరిజన కళా, సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాల విధానాలు, ప్రాచీన ఆధారాలు నశించే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ ఈ ప్రాంతంలో 50 శాతం కంటే తక్కువ మంది మాత్రమే విద్యావంతులు ఉన్నారని, దారిద్ర్యం, వెనుకబాటుతనం మమ్మల్ని ఎప్పుడూ వెంటాడుతూ ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పెదమల్లాపురం కేంద్రంగా కొత్త మండలం ఏర్పాటు చేసి రంపచోడవరం జిల్లాలో విలీనం చేయడం ద్వారానే గిరిజన గ్రామాల అభివృద్ధి సాధ్యమని, లేకపోతే భవిష్యత్తు తరాలు కూడా నష్టపోతాయని వారు స్పష్టం చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ గిరిజన సమస్యల పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు. ఆదివాసీ ప్రజల హక్కులు, అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ఈ డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం వచ్చేలా ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఎంపీ ఇచ్చిన ఈ హామీ గిరిజన ప్రజల్లో నమ్మకం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో పెద్దమల్లాపురం జనసేన అధ్యక్షులు కొరుప్రోలు రమేష్, పెదమల్లాపురం వీర మహిళ జర్తా సరస్వతి, జనసేన నాయకులు జర్తా శ్రీను, తురుం నాగేశ్వరరావు, గిరిజన సాధన కమిటీ సభ్యులు జర్తా ముసలయ్య, భూసరి బాలరాజు, తుంపాటి శ్రీను, వెలుగుల లక్ష్మణ్, వెలుగుల కుమార్, తుంపాటి అజ్జమ్మ, తోట ముసలయ్య, బెదల లక్ష్మణ్, గొర్లి రాజబాబు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు జగన్న ఇళ్ల పధకంలో భారీ అవినీతి...!

**శాసన సభలో ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యే సత్యప్రభ**



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 2019 - 2024 లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో కాకినాడ జిల్లా తన ప్రత్తిపాడు నియోజకవర్గం నాలుగు మండలాల్లోనూ జగనన్న ఇండ్ల స్థలాలు, ఇండ్ల కాలనీ నిర్మాణాల పథకంలో భారీ స్థాయిలో అవినీతి, అక్రమాలు జరిగాయని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఫిర్యాదు చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి శాసన సభలో ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యేలు ఒక్కొరికీ మాట్లాడేందుకు అవకాశం ఇస్తూ ఎమ్మెల్యే సత్యప్రభ పేరును పిలవగానే ఎమ్మెల్యే ఈ విషయాన్ని సభ దృష్టికి తెచ్చారు. ఇంకా ఆమె మాట్లాడుతూ... మా "ప్రత్తిపాడు నియోజకవర్గంలో వందల ఎకరాల భూములను సేకరించి సుమారు 120 లేఅవుట్లు వేసినా, వాస్తవానికి ఇళ్ల నిర్మాణం జరిగింది కేవలం 20 లేఅవుట్లలోనే. మిగతా లేఅవుట్లన్నీ నిరుపయోగంగా ఉన్నాయి. అందుకు కారణం నివాసయోగ్య మైన ప్రదేశాలు కాకుండా, వర్షం, నీటి ముంపు, ముప్పు ఉన్న ప్రాంతాలు, కొండ ఎగువన ప్రాంతాలు, గ్రామాలకు దూర ప్రాంతాల్లోని అనువు కాని భూములను నాటి ప్రభుత్వం కొనుగోలు చేయడమే. ఈ భూములను లబ్ధిదారులకు కేటాయించడం వల్ల చాలా పేద కుటుంబాలు ఇబ్బందులకు గురయ్యారు. "చాలామంది లబ్ధిదారులకు కనీసం తమ స్థలం ఎక్కడుందో కూడా తెలియని పరిస్థితి ఏర్పడింది. ఇది పేదలకు న్యాయం చేయడం కాదు. పేదల పేరిట జరిగిన దోపిడీ" అని ఎమ్మెల్యే సత్య ప్రభ సభలో స్పష్టం చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి రెండు సెంట్ల ఇళ్ళ స్థలాన్ని ఖచ్చితంగా ఇస్తామన్న ప్రస్తుత కూటమి ప్రభుత్వ వాగ్దానం అమలుపై ప్రజలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

గత ప్రభుత్వం వేసిన నిరుపయోగ లేఅవుట్లను సమీక్షించి, వాటిలో రోడ్లు, తాగునీటి సౌకర్యం, కాలువలు, విద్యుత్ వంటి మౌలిక వసతులు కల్పించి ప్రస్తుతం తాజాగా అర్హులైన కుటుంబాలకు స్థలాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు.

# ఒక కుటుంబానికి ఒక మహిళా వ్యాపారవేత్తకు ప్రోత్సాహం

**బ్యాంకు సిబిల్ స్కోర్ 700 దాటితేనే రుణాల మంజూరు**

**యంత్ర పరికరాల కొనుగోలుకే 35 శాతం రాయితీ రుణాలు**

**శంఖవరంలో ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గ్రామీణ మహిళలకు వ్యవసాయేతర రంగాలలో జీవనోపాధి కల్పించేందుకు ఒక కుటుంబానికి ఒక మహిళా వ్యాపారవేత్త లక్ష్యంతో యంత్ర సామాగ్రి కొనుగోలుకు 35 శాతం రాయితీపై బ్యాంకుల ద్వారా రుణాలను ఇప్పించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని ఉద్యమ్ ఆధార్ సంస్థ ఏపిఎం పి.విజయలక్ష్మి పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం - ప్రధానమంత్రి ఆహార తయారీ పథకంలో దేశంలోని కేవలం మహిళా వ్యాపారవేత్తల అభివృద్ధికి ఈ రుణ పథకాలను అమలు చేయాలని ప్రభుత్వాలు సంకల్పించాయని ఆమె వివరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం మండల కేంద్రమైన శంఖవరంలోని మండల సమాఖ్య - వెలుగు కార్యాలయంలో ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ వర్క్ షాప్ ను శుక్రవారం నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి హాజరైన యువతులు, మహిళలకు వారు కోరుకున్న వివిధ రకాల వ్యాపార పథకాల వివరాలను కార్యాలయ ప్రాంగణంలోని శిబిరంలో నమోదు చేసారు. అనంతరం అభ్యర్థులు అందరినీ కార్యాలయం లోపల సమావేశపరిచి ఉద్యమ్ ఆధార్ పథకం స్వయం ఉపాధి పథకాలను, పెట్టుబడి, రుణాలను పొందే అర్హతలు, మార్గాలను దృశ్య మాధ్యమంలో వివరించారు. అనంతరం మధ్యాహ్నం 1 గంటకు అభ్యర్థులను ఉద్దేశించి ఉద్యమ్ ఆధార్ సంస్థ ఏపిఎం పి.విజయలక్ష్మి అవగాహన కల్పించారు. స్వయం స్వయం ఉపాధి పథకాలకు ఎంపికైన లబ్ధిదారులకు ప్రభుత్వం ముందుగా శిక్షణ ఇస్తుందని, వీరికి ధ్రువపత్రాలను కూడా ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు. ఇదే ధృవపత్రాలకు బయటి సంస్థలు రూ. 300 నుంచి రూ. 1,000 వరకూ తీసుకుంటున్నారని వెల్లడించారు. లబ్ధిదారులు కాబోయే వారికి 700 కు మించిన బ్యాంకు సిబిల్ స్కోర్ బావుండాలనేది ప్రధాన అర్హతని పేర్కొన్నారు. అటువంటివారు స్వయం ఉపాధి పథకాల వివరాలను ప్రభుత్వానికి సమర్పించాలని, అప్పుడు అర్హులైన వారిని ప్రభుత్వం ఎందుకు చేస్తుందని, వీరికి ఆయారో బ్యాంకులలో రుణాల మంజూరుకు ప్రభుత్వమే సిఫారసు చేస్తుందని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ పథకంలో తినుబండారాలు, ప్లాస్టిక్ వస్తువులు, బీడీలు, సిగరెట్ల తయారీ వ్యాపారాల కాకుండా మిగిలిన టైలరింగ్, పేపర్ ప్లేట్లు, కప్పులు, గ్లాసులు, బ్యూటీ పార్లర్, కారం, పిండి, రైసు మిల్లులు, పచ్చళ్ళు, పన్నీరు, న్యూడిల్స్, స్వీట్లు, పిండి వంటలు తయారీ తదితరాల ఏ వ్యాపారాల స్థాపనకైనా అవసరమైన యంత్ర పరికారాలను కొనుగోలుకు మాత్రమే బ్యాంకుల ద్వారా ఒక్కో రూ. 1,000,00 కు 35 శాతం రాయితీపై రుణాలను ఇప్పిస్తోంది అన్నారు. శంఖవరం మండలం మొత్తం మీద ఐదుగురు పురుషులకు, 147 మంది ఔత్సాహిక మహిళా వ్యాపారవేత్తల ఆసక్తులను నమోదు చేశామంటారు. కాకినాడ జిల్లాలో ఇప్పటికే 18 మండలాల్లో ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ అవగాహనా శిబిరాలను నిర్వహించామని ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ఉద్యమ్ ఆధార్ కాల్ సెంటర్ సహాయకుడు అనిల్ కుమార్, శంఖవరం మండలం వెలుగు ఏపిఎం. వినకోటి శ్రీనివాస్, శంఖవరం సిసి. గణేశుల దాసుబాబు, అన్నవరం సిసి. అల్లూరి వెంకటరమణ, కత్తిపూడి సిసి. దడాల నూతన పుష్పలత, పెదమల్లాపురం సిసి. టి.రాజబాబు, అకౌంటెంట్ గంగాదేవి, డ్వాక్రా యానిమేటర్లు పాల్గొన్నారు.

## టిడిపిలోకి ఎంపీపీ ఉండమట్ల వాసు...

## ఇద్దరు వైసిపి ఎంపీటీసీలు టీడీపీ తీర్థం...

**అమరావతి లో ఎమ్మెల్యే వేగుళ్ళ ఆద్వర్యంలో పార్టీలో చేరిక...**



**మండపేట మండలం... విశ్వంవాయిస్ న్యూస్...** మండపేట ఎంపిపిగా అతి తక్కువ కాలంలోనే మంచి గుర్తింపు తెచ్చుకున్న ఉండమట్ల వాసు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఆయన వైసిపి నుండి పోటీ చేసి గెలిచారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కు అత్యంత సన్నిహితుల్లో వాసు ఒకరుగా ఉండటం తో ఎంపిపి కోసం పోటీ ఉన్నప్పటికీ తోట త్రిమూర్తులు వాసు ను ఎంపిపి చేశారు. కాగా కూటమి ప్రభుత్వం అధికారం లో వచ్చిన తరవాత ఆయన పార్టీ వీడి టిడిపి లో చేరతారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. ఈ నేపద్యంలో అసెంబ్లీ సమావేశాల్లో అమరావతి లో వున్న రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్,ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు ఆద్వర్యంలో రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరరావు సమక్షంలో ఎంపిపి వుండమట్ల టిడిపి లో చేరారు. అమరావతిలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , అంచనాల కమిటీ చైర్మన్ మండపేట శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ఆధ్వర్యంలో వైసిపినీ వీడి తెలుగుదేశం పార్టీ లోకి మండపేట రూరల్ ఎంపిపి ఉండమట్ల శ్రీనివాసు, సీనియర్ నాయకులు ఉండమట్ల తాతాజీ,కేశవరం ఎంపీటీసీ 3 చంద్రమళ్ళ పోతురాజు, ద్వారపూడి ఎంపీటీసీ 4 తీగిరెడ్డి దుర్గ, కేశవరం పంచాయతీ 5వ వార్డ్ మెంబర్ చుక్క శ్రీరాములు, 10 వార్డ్ మెంబర్ చెల్లూరి వరలక్ష్మి వీరభద్రరావు , 4వ వార్డు మెంబర్ గనిశెట్టి సత్యవేణి సత్తిబాబు, సీనియర్ నాయకులు చంద్రమళ్ళ రవి శాస్త్రి, యువ నాయకులు ఉండమట్ల వీరేంద్ర లు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరికి రాష్ట్ర టిడిపి అధ్యక్షులు శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి పార్టీ లోకి ఆహ్వానించారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో టీడీపీ విజయానికి కృషి చేస్తానని ఎంపిపి వుండమట్ల వాసు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండపేట మండలం టీడీపీ అధ్యక్షులు కర్రీ తాతారావు, సీనియర్ నాయకులు కంటిపూడి శ్రీనివాసు, తెలుగుయువత అధ్యక్షులు ఉండమట్ల సురేష్, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ గగ్గర గంగాధరం, పోతురాజు ఆలయ కమిటీ చైర్మన్ ఆళ్ల రాజబాబు, పోతురాజు ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గుడ్ల ఈశ్వరరావు, సీనియర్ నాయకులు ఉండమట్ల గోపి, దాసరి సుబ్బారావు పాల్గొన్నారు.

## మండపేట లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటు...

## కమిషనర్ టీవీ రంగారావు...



**మండపేట టౌన్... విశ్వంవాయిస్ న్యూస్ :** .పలు ప్రధాన నగరాల్లో మాదిరి మండపేట లో కూడా ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటుకు అధికారులు చొరవ తీసుకున్నారు. మండపేట బస్ స్టాండ్ కు కూత వేటు దూరం లో కృష్ణ టాకీస్ కు ఎదురుగా ఉన్న స్థలం లో రోడ్ మార్జిన్ లో ఫుడ్ కోర్ట్ లు ఏర్పాటు చేసుకోవాలని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న చిరు వ్యాపారులు అక్కడ రాత్రి వేళల్లో ఫుడ్ కోర్ట్ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవచ్చు అని అన్నారు . మండపేట మున్సిపాలిటీ పరిధిలో బస్టాండ్ సమీపంలో దోభిఘాట్ వద్ద మున్సిపల్ కమీషనరు టి.వి. రంగారావు స్వీయ పర్యవేక్షణ జరిపారు. ఫుడ్ కోర్టు ఏర్పాటు కు వీలు గా లైటింగ్ ను ఏర్పాటు చేశారు.దోభిఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టు వద్ద వ్యాపారం చేసేందుకు ఆహర పదార్దలు వీధుల వెంట తిరిగి అమ్ముకొనే తోపుడు బండ్ల వారు ఇక్కడ సముహాంగా ఏర్పడి వారి ఇష్టమైన వ్యాపారాలను నిర్వహించుకోవచ్చని కమీషనరు తెలిపారు. వీధి వ్యాపారులకు, చిరు వ్యాపారులు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రోడ్ భద్రత నియమాలు పాటించాలి...

## రూరల్ సి ఐ దొరరాజు...



**మండపేట మండలం... విశ్వంవాయిస్ న్యూస్...** ప్రతి పౌరుడు రోడ్డు మీద ప్రయాణించినప్పుడు రోడ్డు రహదారి భద్రత నియమాలు విధిగా పాటించాలనీ మండపేట రూరల్ సి ఐ దొరరాజు పేర్కొన్నారు. మండపేట మండలం ద్వారపూడి లారీ యూనియన్ కార్యాలయం వద్ద సైబర్ నేరాలు, రోడ్డు భద్రతా నియమాలు పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానులు, డ్రైవర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి ఐ దొర రాజు మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణం చేసేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు.డ్రైవింగ్ చేసేటప్పుడు మద్యం సేవించరాదని పేర్కొన్నారు. అందరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. 18 సంవత్సరాలు దాటని వారికి వాహనాలు ఇవ్వరాదని అన్నారు. సైబర్ నేరాలు పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కే వై సి అప్డేట్ చేస్తామని, బ్యాంక్ నుండి అధికారులు అని చెప్పి మోసం చేస్తున్నారని పేర్కొన్నారు . ఉద్యోగ ఆఫర్స్, నకిలీ రుణాలు అని మోసం చేస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ ఐ కిషోర్,లారీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

# అనుశ్రీ పునర్నియామకం.. కురం అప్పారావు అమ్మవారికి మొక్కులు చెల్లింపు





**తల్లికి 108 బిందెలతో అనుశ్రీ దంపతులు అభిషేకం..**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమండ్రి సిటీ నియోజకవర్గం ఇన్చార్జిగా పునర్ నియమితులైన అనుశ్రీ సత్యనారాయణని పునర్నియామకం జరిగినందుకు స్థానిక 40 డివిజన్ జనసేన పార్టీ సిటీ సంయుక్త కార్యదర్శి కురం అప్పారావు ఆధ్వర్యంలో చింతాలమ్మ ఘాటు వద్ద చింతాలమ్మ తల్లికి 108 బిందెలు అభిషేకం అనుశ్రీ సత్యనారాయణ దంపతుల చేతుల మీదుగా మొక్కును చెల్లించడం జరిగింది. ఇందు నిమిత్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి అనుశ్రీ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం అనుశ్రీ మాట్లాడుతూ ఆ చింతాలమ్మతల్లి చల్లని దీవెనలు అందరిపైన ఉండాలని తిరిగి తనను ఇన్చార్జిగా పునర్నియామకం చేసిన మా దేవుడు పవన్ కళ్యాణ్ కు జీవితాంతం రుణపడి ఉంటానని, ఈ కార్యక్రమం నిర్వహించిన కురం అప్పారావు దంపతులకు అనుశ్రీ ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలుపుతూ, రాబోయే రోజుల్లో తనపై నమ్మకంతో ఇంచార్జి బాధ్యతలను అప్పగించిన పవన్ స్ఫూర్తితో పార్టీ బలోపేతానికి మరింత ముందుకు సాగుతామని అనుశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శిలు వైవీ డి ప్రసాద్,గెద్దం నాగరాజు, నగరు ఉపాధ్యక్షుడు గుత్తుల బుల్లి,ప్రధాన కార్యదర్శి నల్లంశెట్టి వీరబాబు, కార్యదర్శులు అల్లాటి రాజు,సంయుక్త కార్యదర్శి ఠాగూర్,జన సైనికులు రాంబాబు, వెంకటేష్,నాయుడు,స్థానిక పెద్దలు దమ్ము నాగేశ్వర రావు,శెట్టి సత్యనారాయణ, సింహ పైడయ్య,దొడ్డి ధన, కురం గోవిందు,కురం అర్జున్,పిల్లి ప్రసాద్, మూర్తి, కురం సింహాచలం,మహిళ లు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిషేకం నిర్వహించారు.

# కనకదుర్గా సాయి మందిరం దేవీ నవరాత్రుల్లో మహిళలు కలశ ప్రదర్శన




**- హాజరైన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్**
**- ఆకట్టుకున్న గరగ నృత్యాలు,శక్తి వేషాలు**

రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్: రాజమహేంద్రవరం కోరుకొండ రోడ్డు వీవర్స్ కాలనీ సెంటరులో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గా సాయి మందిరం శ్రీదేవీ నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా గురువారం సాయంత్రం 300 మంది మహిళలతో కలశ ప్రదర్శన వైభవంగా నిర్వహించారు. ఈ ప్రదర్శనలో గరగ నృత్యాలు శక్తి వేషాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ ప్రజల్లో భక్తిభావం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని అన్నారు. మన సంస్కృతి సంప్రదాయాల్లో ఈ ఉత్సవాలు ఒక భాగమని, శరన్నవరాత్రి ఉత్సవాలను తొమ్మిది రోజులపాటు ఘనంగా నిర్వహిస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు పేర్కొన్నారు. కనకదుర్గా సాయి మందిరం వద్ద ఎన్నో ఏళ్ళుగా ఈ ఉత్సవాలు చేస్తున్నారని, ఏటా మహిళల కలశ ప్రదర్శన జరగడం సంతోషకరమని అన్నారు. నిర్వాహకులు కంటిపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ 47 ఏళ్ళుగా ఇక్కడ దేవీ నవరాత్రుల మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని, దీనిలో భాగంగా ఉత్సవ కమిటీ రోజూ నాలుగువేలమందికి అన్నదానం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఏడాది భక్తులు అమ్మవారికి రెండు కిలోల వెండి కానుకలు సమర్పించారని ఆయన తెలిపారు. కాగా తొలుత కలశ ప్రదర్శన,గరగలు,శక్తి వేషధారణల ప్రదర్శన సమీప వీధుల్లో జరిగింది. అనంతరం ఆలయం వద్ద నుంచి ప్రదర్శనగా బయలుదేరి రామకృష్ణ మఠం,శ్రీ వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి వారి ఆలయం వరకు వెళ్ళారు. అక్కడ నుంచి తిరిగి అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నిర్వాహకులు జొన్నాడ వీర వెంకట సుబ్బారావు శ్రీదేవి దంపతులు కంటిపూడి శ్రీనివాస్, దుద్దుపూడి శ్రీనివాస్, పద్మావతి, బి.వెంకటేశ్వరరావు, జొన్నాడ దుర్గ,జొన్నాడ భజే నారాయణ,చంద్ర సప్లై కంపెనీ ప్రసాద్, ఎన్.సత్యనారాయణ వేమురెడ్డి,మాజీ కార్పొరేటర్లు జవ్వాది మురళీకృష్ణ,జవ్వాది విజయలక్ష్మి,పాలవలస వీరభద్రం, బలగాని సురేష్, పినిశెట్టి రాజు,కుడుపూడి రాము,బి. సూర్యనారాయణ,సిరిగిరి,శ్రీనివాస్, వి.హరిగణేష్, ఎన్.వి.వి. సత్యనారాయణ,కాలెపు శ్రీదేవి,కాలెపు అరుణ, కాలెపు దేవి,గంగుల రమాదేవి,దుద్దే వాణిశ్రీ, మార్ని బాల, బి.అరుణా దేవి,కుడుపూడి దేవి,తోట జయలక్ష్మి,కర్రి సురేఖ తదితరులు పాల్గొన్నారు.

# రేపటి సమాజ భవిత..నేటి యువత

**- నేటి యువతకు మనం నేర్పుతున్నది ఏమిటి.. - ఎటు పోతుంది రేపటి తరం..**
**- నేటి తరం ఎటువైపు తీసుకు వెళ్తుంది..**
**- అసంఘిక శక్తులకు సవాలుగా నిలవవలసిన రేపటి పౌరుల.. పయనం ఎటు పోతుంది.**
**- నేటి సమాజంలో యువత పోకడపై 'విశ్వం వాయిస్' ప్రత్యేక కథనం**



**రాజమహేంద్రవరం:** ఒకసారి ఆలోచించండి నేటి యువత నడక ఎటు వెళ్తుంది. ఇటు కుటుంబానికి.. అటు సమాజానికి కూడా అనుకూలంగా ఉందా! కన్నవారికి భారంగాను.. సమాజానికి సవాలుగాను.. తయారవడానికి కారణాలు ఏంటి. ఎవరి స్వార్థం రేపటి సమాజన్ని.. దేశ భవితవ్యాన్ని కాలరాస్తుంది. ఎందుకని మేధావులు మౌనం పాటిస్తున్నారు. నాయకులు నిరజీవంగా చూస్తున్నారు. చట్టం చేతులుకట్టు కుంటే రేపటి తరాన్ని.. తీర్చిదిదేది ఎవరు. నేడు ఎటు చుసిన యువతలో ఎంతకైనా భరితేగించే పోకడ మరీ మితిరిపోతుంది. ఎవరైతే నాకేంటి.. మహా అయితే ఏంచెయ్యగలరు.. చూసుకుందాం.. అనే తెగింపు నేటి యువతలో రోజు రోజుకు హద్దులు దాటుతుంది. ఈ పోకడని అరికటి రేపటి సమాజానికి ఉపయోగపడే విధంగా యువతను తీర్చిదిద్దె బాధ్యత నేటి సమాజానికి లేదా. ఎటు చుసిన వ్యాసనాలకు బానిసలై.. దొంగలుగాను.. దోపిడీ ధారలుగాను.. రౌడీలుగాను.. హంతకులు గాను తయారయే విధంగా వుంది ఈ సమాజం.. అనే భయందోళన నేటి సమాజంలో లేకపోలేదు. కిరాయి రౌడీలను.. తాగుభోతులను.. వ్యసనపరులను.. నరరూపరాక్షసులను తయారుచేసే కర్మాగారంగా మారిందా ఈ సమాజం.. అనే భయం కూడా లేకపోలేదు సమాజంలో. చట్టానికి ప్రతినిధులుగా.. నేరస్థులపాలిట సింహస్వప్నంలాంటి పోలీస్ వ్యవస్థ ను చూస్తేనే చెమటలు పడతాయి. అటువంటుంది నేటి యువతకు భయంభక్తి లేకుండా పోతుంది. ఆడపిల్లల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం. తాగిన మత్తులో విచ్చాలవిడిగా వ్యవహరించడం. పెద్ద చిన్న తారతమ్యాలు మరిచిపోవడం.. తల్లి.. చెల్లి అనే బేధం లేకుండా కామాందుల ప్రవర్తిస్తున్నారు. ఇలా ఒకటీకాదు రెండు కాదు.. చెప్పుకుంటూ పోతే ఎన్నో. ఒకపుడు బ్లేడుతో పెన్సిల్ చెక్కలన్న.. కనీసం గెడ్డం గిసుకోవాలన్నా.. గియించు కోవాలన్నా ఎంతో బయపడెవలం. చిన్న రక్తపు చుక్క చూస్తే తట్టుకోలేకపోయేవాళ్ళం. ఇప్పటి యువతకు ఆ భయం ఉందా! రోడ్డు మీద నడవలన్న.. ఒక సైకిల్ తొక్కలన్న ఎన్నో జాగ్రత్తలు తీసుకునేవాళం. మరీ ఆ జాగ్రత్త నేడు కనిపిస్తుందా.. ఎందుకు యువతలో బాధ్యత ఉండడం లేదు. అప్పటి రోజులలో ఒకరితో వాగవాదానికి దిగాలంటే ఎన్నో ఆలోచించే వారు.. మరిప్పుడు ఏకంగా రక్తపాతమే చేస్తున్నారు. వీటన్నిటిని క్రమంబదికరించే సత్త నేటి సమాజంలో లేదా! రేపటి సమాజ రూపకర్తలైన నేటి యువతను దారిలో పెట్టాలని.. నేటి యువత రేపటి మన దేశ భవితని మరిచిపోకుండా.. ప్రభుత్వాన్ని, అధికారులను, నాయకులను చేతులు జోడించి తగిన చట్టాలను చెయ్యాలని.. యువతకు క్రమశిక్షణ నేర్పించే విధానాలు మరింత కట్టుదిట్టం చెయ్యాలని ఎందరో వేడుకుంటున్నారు.

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుంది - డాక్టర్ ప్రజ్ఞ.

**- పోషక ఆహారంపై గర్భిణీలకు బాలింతలకు అవగాహన.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గ్రామాల్లోని ప్రతి మహిళ ఆరోగ్యవంతంగా ఉండాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం స్వస్త్ నారి- స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని కోరుకొండ ప్రాథమిక వైద్యాధికారిణి ప్రజ్ఞ అన్నారు. శుక్రవారం పశ్చిమగోనగూడెంలో స్వస్త్ నారి- స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో డాక్టర్ ప్రజ్ఞ, డాక్టర్ జ్ఞానచంద్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురుకు వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రజ్ఞ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలన్న లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆజాద్ కా అమృత్ మహోత్సవం పేరుతో అన్ని గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామన్నారు. ఉచిత పరీక్షలతో పాటు ఉచిత మందులు అందిస్తూ, ముందస్తుగా ఆరోగ్యంపై తగు సూచనలు ఇస్తున్నామన్నారు. అంగన్వాడి సిబ్బంది ఉచిత వైద్య శిబిరానికి విచ్చేసిన పలువురు గర్భిణీలు, బాలింతకు తదితరులకు గ్రామాల్లో తక్కువ ఖర్చుతో అందుబాటులో దొరికే పోషక విలువలపై అవగాహన కల్పించారు. మునగాకు,పప్పు దినుసులు, ఆకుకూరలలో పోషక విలువలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రొంగల దేవిక శ్రీనివాస్, పలువురు ఎన్డీఏ నాయకులు, వైద్య సిబ్బంది సిహెచ్ సత్యనారాయణమ్మ, వై ఉమా పార్వతీశం, సెక్రెటరీ నదీషా, ఏఎన్ఎం, అంగన్వాడి, ఆశ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకొండ సొసైటీని మరిన్ని లాభాల్లో నడిపిస్తాం - బత్తుల.

**- సొసైటీకి 57.25 లక్షలు లాభం.**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** గత వైసీపీ ప్రభుత్వం సొసైటీలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని కోరుకొండ సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ అన్నారు. శుక్రవారం సొసైటీ సీఈవో ఆకుల ఆధ్వర్యంలో సొసైటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో వెంకటరమణ మాట్లాడుతూ ప్రస్తుతం సొసైటీ 40 కోట్లతో కార్యకలాపాలు నడుపుతుందన్నారు. ఈ ఏడాది సొసైటీకి 57.25 లక్షలు లాభం వచ్చిందన్నారు. అనంతరం త్రిసభ్య కమిటీ అధ్యక్షులు బత్తుల గోపాలకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వం సొసైటీ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, అధికారులు, రైతుల సహాయ సహకారంతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు రైతులకు అందుబాటులో ఉంటాయన్నారు. సొసైటీ గోడౌన్ రిపేరు చేయించి, ఆధునికరిస్తామన్నారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. త్వరలో మరింత మంది రైతులతో సమావేశం ఏర్పాటు చేసి సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో త్రిసభ్య కమిటీసభ్యులు సుంకర శ్రీను, మాజీ సీఈఓ సుధాకర్ వర్మ, కర్రి లక్ష్మీ సరోజ గణేష్, రైతులు చొంగ సూర్యనారాయణ, జాజుల వెంకట్రావు, దాకారపు వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది సూర్య చంద్రం, వీరయ్య దొర, రవి తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 15న జిల్లా రెడ్ క్రాస్ కొత్త మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు - కలెక్టర్ కీర్తి చేకూరి



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు నూతన మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు అక్టోబర్ 15, 2025న ఉదయం 11గంట లకు కలెక్టరేట్, ధవళేశ్వరం నందు గల పి జి ఆర్ ఎస్ హాల్‌లో నిర్వహించ నున్నాయని జిల్లా కలెక్టర్ డా. కీర్తి చేకూరి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సమావేశం జిల్లా కలెక్టర్, మరియు తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వారి అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తూర్పు గోదావరి జిల్లా శాఖకు కొత్త మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎన్నికలు ఈ సందర్భంగా జరగనున్నాయి. ఈ ఎన్నికలలో పాల్గొనుటకు జిల్లా రెడ్ క్రాస్ శాఖకు సభ్యత్వం కలిగిన పేట్రాన్, వైస్ పేట్రాన్, లైఫ్ మెంబర్స్ మరియు లైఫ్ అసోసియేట్ సభ్యులు తప్పనిసరిగా హాజరుకావాలని కలెక్టర్ కీర్తి చేకూరి కోరడం జరిగింది.

## కోరుకొండలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు.



కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్: కోరుకొండ కాపవరం సెంటర్లో వేంచేసియున్న శ్రీ రాజ రాజేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రులలో భాగంగా 5వ రోజు అమ్మవారిని శ్రీ మహాలక్ష్మిగా అలంకరించారు. శుక్రవారం కావడంతో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని భక్తులు పెద్ద ఎత్తున దర్శించుకుని, ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. భవాని భక్తులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకులు బాబ్జి మాట్లాడుతూ సోమవారం అమ్మవారి మూల నక్షత్రం పురస్కరించని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తామని, యావన్మంది భక్తులు 550 రూపాయలు చెల్లించి సామాగ్రి తీసుకొని కుంకుమ పూజలు పాల్గొని అమ్మవారు ఆశీస్సులు పొందాలన్నారు. అదే విధంగా సాయంత్రం చిన్నపిల్లలకు సరస్వతి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.

# ఎంపీ సానా సతీష్ బాబు కృషితో స్వదేశానికి చేరుకోనున్న మత్స్యకారులు






**కాకినాడ రూరల్ :విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడకు చెందిన నలుగురు మత్స్యకారులు ు కె. శ్రీను వెంకటేశ్వర్, కరినోకరాజ్ బొర్రియా, చందా నాగేశ్వరరావు మరియు బ్రమ్మంథం శ్రీలంకలోని జాఫ్నా జైలులో 52 రోజుల నిర్బంధం తర్వాత, 2025 సెప్టెంబర్ 26న ఎంపీ సానా సతీష్ బాబు గారి నిరంతర కృషి ఫలితంగా సురక్షితంగా భారతదేశానికి తిరిగి రానున్నారు. ఈ మత్స్యకారులు ఒక ఫిషింగ్ ట్రాలర్ కొనుగోలు చేయడానికి నాగపట్నంకు వెళ్లి వస్తుండగా, నావిగేషన్ లోపం కారణంగా శ్రీలంక జలాల్లోకి ప్రవేశించారు. దీనితో, వారిని శ్రీలంక నావికాదళం ఆగస్టు 4న అదుపులోకి తీసుకుని, జాఫ్నా జైలులో నిర్బంధించింది. వారిని విడుదల చేయించేందుకు భారత కాన్సులేట్ అధికారి రాజీవ్ నేతృత్వంలో నిరంతర చర్చలు జరిపినప్పటికీ, భారత ఏజెన్సీలతో సమన్వయం లోపం మరియు విధానపరమైన అడ్డంకుల వల్ల సెప్టెంబర్ 25న జరగాల్సిన తరలింపు నిలిచిపోయింది. ఎంపీ సానా సతీష్ బాబు జోక్యం ఆపై సత్వర చర్యలుఈ పరిస్థితుల్లో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఎంపీ సానా సతీష్ బాబు ఈ అంశాన్ని న్యూఢిల్లీలోని ఆంధ్రప్రదేశ్ భవన్ కమిషనర్ డాక్టర్ అర్జా శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన డాక్టర్ శ్రీకాంత్, స్వయంగా ఇండియన్ కోస్ట్ గార్డ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించి, ప్రిన్సిపల్ డైరెక్టర్ (ఆపరేషన్స్) పంకజ్ వర్మను తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. సెప్టెంబర్ 26న, శ్రీలంక కోస్ట్ గార్డ్ కమాండర్ దినేష్ జేతో సమన్వయం చేస్తూ వర్మ అత్యవసర చర్యలు ప్రారంభించారు. కోర్టు అనుమతులు వచ్చిన వెంటనే మధ్యాహ్నం 2 గంటలకు మత్స్యకారులను విడుదల చేసి, %×వీదీూ% వరకు తీసుకువచ్చారు. సాయంత్రం 6 గంటలకు రామేశ్వరంలోని మండపం బేస్ సమీపంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ వారిని అధికారికంగా స్వాధీనం చేసుకోనుంది. అనంతరం వారు తమ స్వస్థలమైన కాకినాడకు చేరుకోనున్నారు.దఈ ఆపరేషన్ త్వరితంగా పూర్తి కావడంలో రాజ్యసభ ఎంపీ సాసా సతీష్ పాత్ర కీలకంగా నిలచింది. మత్స్యకారులు సురక్షితంగా స్వదేశానికి తిరిగి వస్తున్నారనే వార్త వారి కుటుంబాలకు అపారమైన ఉపశమనం కలిగించింది. ఈ ఘటన, మత్స్యకారులకు అన్ని విధాల అండగా నిలిచే కూటమి ప్రభుత్వ సంకల్పాన్ని మరొకసారి రుజువు చేసింది.

## స్వస్త్ నారి స శక్తి పరివార్ అభయాన్ ప్రోగ్రాంలో పాల్గొన్న గుండాల ఎంపీటీసీ



**గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి.**
పురుషోత్తపట్నం గ్రామపంచాయతీలో స్వస్థ్ నారి స శక్తి అభయాన్ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ గౌరవ ప్రధానమంత్రి వర్యులు 75వ పుట్టినరోజు సందర్భంగా స్వస్థ్ నారి స శక్తి పరివార్ అభయాన్ కార్యక్రమాన్ని 17 సెప్టెంబర్ నుండి 2 అక్టోబర్ అక్టోబర్ 2025 వరకు ప్రతి జిల్లాలోని అన్ని ఆరోగ్య ఉపకేంద్రములయందు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రములందు, సామాజిక ఆరోగ్య కేంద్రముల యందు, ఏరియా ఆసుపత్రిలో యందు, జిల్లా ఆసుపత్రుల యందు, నిర్వహించడం జరుగుతోంది. స్వస్త్ నారి స శక్తి పరివార్ అంటే అర్థం " ఆరోగ్యకరమైన మహిళ శక్తివంతమైన కుటుంబం" అని అర్థం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల యొక్క ఆరోగ్య సంరక్షణను మెరుగుపరచడమే ధ్యేయంగా దేశవ్యాప్తంగా ప్రారంభించిన టువంటి ఒక మంచి కార్యక్రమాన్ని చెప్పవచ్చు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల యొక్క ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి వైద్య సేవలు అందించే విధంగా ముందుకు సాగడమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం అని తెలిపారు. అంతేకాకుండా అసంక్రమిత వ్యాధుల కోసం మహిళలకు స్క్రీనింగ్ చేయడం జరుగుతుంది. దీని ద్వారా రక్తపోటు, మధుమేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ ఇలాంటి వాటిని గుర్తించి దానికి తగిన ట్రీట్మెంట్ చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. అంతేకాకుండా ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మరియు గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళలకు ఆరోగ్యం పట్ల కౌన్సిలింగ్ మరియు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లయితే వారిలో అవగాహన పెంచి వైద్య పరంగా వారిని ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి, స్థానిక సర్పంచ్, బుద్ధా ఆదినారాయణఆదినారాయణ, నెల్లిపాక పి హెచ్ సి డాక్టర్ దుర్గాప్రసాద్ డి డి ఓ శ్రీదేవి , గ్రామ అధ్యక్షుడు గార్లపాడు శ్రీనివాస్, చేకూరి సత్యనారాయణ, చేకూరి కృష్ణయ్య పంచాయతీ సెక్రెటరీ సుబ్బయ్య, మెడికల్ సిబ్బంది, అంగన్వాడి స్టాప్, మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి లో,, స్వస్థ నారి స శక్తి పరివార్,, అభియాన్ వైద్య శిబిరం



ఎటపాక మండలం లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వస్థనారి స్వశక్తి పరివార్ అభియాన్ వైద్య శిబిరం ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ లక్ష్మీప్రసన్న మరియు డాక్టర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటిగా వైద్యులు జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిర కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో స్థానిక జనసేన పార్టీ నాయకులు, ఎటపాక మండలం ఉపాధ్యక్షులు మొల సతీష్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ మాట్లాడుతూ మహిళలు గర్భిణీలు బాలింతలు ఈ వైద్య శిబిరం ద్వారా వైద్య పరీక్షలు చేయించుకోవాలని భారత దేశ అభివృద్ధిలో మహిళల ఆరోగ్య పోషణ కీలక పాత్ర పోషిస్తాయని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబ%శీ% సురక్షితంగా సమాజం బలంగా దేశం శక్తివంతంగా ఉంటుందని ఈ సత్యాన్ని గుర్తించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 20 25 సెప్టెంబర్ 17న స్వస్థనారి స్వసక్తి కుటుంబ అనే జాతీయ ఆరోగ్య కార్యక్రమాన్ని ప్రారంభించింది ఈ అభియాన్ గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు దేశవ్యాప్తంగా అమలవుతుంది ఈ వైద్య శిబిరాల ద్వారా అనీమీయ, రక్తపోటు, డయాబెటిస్, టీబి, సికెల్ సేల్, క్యాన్సర్, గర్భసయ్య క్యాన్సర్, వంటి రోగాలపై స్త్రీలకు వైద్య పరీక్షలు పిల్లలకు టీకాలు యువతులకు పోషక ఆహార సలహాలు మానసిక రుతుక్రమ శుభ్రతలపై అవగాహనలు కల్పిస్తారని ఆరోగ్యవంతమైన మహిళా శక్తివంతమైన కుటుంబం అనే నినాదాలు ప్రజల్లోకి వెళ్లాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు ఆసుపత్రి సిబ్బంది. ఆశ వర్కర్స్. అంగన్వాడి సిబ్బంది. స్థానిక పార్టీ నాయకులు. కనితి మధు. కందుల కోటయ్య , రంబాల నాగేశ్వరరావు, మరియు గ్రామస్తులు, పెద్ద సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు...

## తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదల

హైదరాబాద్: తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల జీవో విడుదలైంది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో విడుదల చేసింది. జీవో నెం.9ను ప్రభుత్వం విడుదల చేసింది. ఆర్టికల్ 40 ప్రకారం స్టేట్ పాలసీ మేరకు నిర్ణయం తీసుకుంది. జీవోలో సామాజిక న్యాయం అంశాన్ని ప్రభుత్వం ప్రస్తావించింది. బీసీ కులగణన ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు తెలంగాణ సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వేను అనుసరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించింది. నూతన పీఆర్ చట్టానికి అసెంబ్లీ ఆమోదించిన సవరణలకు అనుగుణంగా డెడికేటెడ్ కమిషన్ సిఫార్సుల ప్రకారం వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, జెడ్పీ చైర్మన్ పదవులకు రిజర్వేషన్లను ఖరారు చేసిన విషయం తెలిసిందే. ఎస్టీ, ఎస్సీ, బీసీలు ఇలా అన్ని కేటగిరీల్లో మహిళలకు 50 శాతం రిజర్వ్ చేశారు. షెడ్యూల్డ్ ఏరియాల్లో రిజర్వేషన్ సీట్లన్నీ కూడా ఎస్టీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా, మొత్తం సీట్లలో 50 శాతానికి తగ్గకుండా చేశారు. ఈ ఏరియాల్లోని మండల అధ్యక్షుల పదవులన్నీ కూడా ఎస్టీలకే రిజర్వ్ చేశారు. జెడ్పీ చైర్‌పర్సన్ రిజర్వేషన్ల ఖరారును పంచాయతీరాజ్ కమిషనర్, మండల అధ్యక్షులు, జెడ్పీటీసీ స్థానాలను జిల్లా కలెక్టర్లు, మండలాల్లో ఎంపీటీసీ రిజర్వేషన్లను ఆర్డీవోలు ఖరారు చేశారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను 2011 జనాభా లెక్కల ఆధారంగా.. బీసీ రిజర్వేషన్లను కులగణన (ఎస్ఈఈఈపీసీ) సర్వే 2024 ప్రకారం పూర్తి చేశారు.

## తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియామకం

తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా శివధర్ రెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఇంటెలిజెన్స్ చీఫ్‌గా విధులు నిర్వహిస్తున్న శివధర్ రెడ్డిని డీజీపీగా నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనకు నియామక పత్రాన్ని అందజేశారు. ఆయన అక్టోబర్ 1వ తేదీన బాధ్యతలు స్వీకరించనున్నారు. హైదరాబాద్‌లో జన్మించిన శివధర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తూలేకలాన్ గ్రామానికి చెందినవారు. ప్రాథమిక విద్య నుంచి ఉన్నత విద్య వరకు హైదరాబాద్‌లోనే అభ్యసించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎల్ఎల్‌బీ పూర్తి చేసి కొంతకాలం న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. అనంతరం సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. 1994లో ఆయన ఐపీఎస్ సర్వీసులో చేరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏఎస్పీగా పలు జిల్లాల్లో పనిచేశారు. 2014-16 మధ్య తెలంగాణ రాష్ట్రానికి మొదటి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. 2016లో నయీం ఎన్‌కౌంటర్ ఆపరేషన్ ఆయన హయంలోనే జరిగినట్టు తెలుస్తోంది. ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షణ దళంలో భాగంగా యునైటెడ్ నేషన్స్ మిషన్ ఇన్ కొసావోలో కూడా శివధర్ రెడ్డి పనిచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఏసీబీ అడిషనల్ డైరెక్టర్‌గా, డైరెక్టర్‌గా సేవలందించారు. 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆయన తిరిగి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా నియమితులయ్యారు.

## బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు...?

**హైదరాబాద్** : రాజకీయాలలో శాశ్వతంగా కొనసాగే స్నేహితులు.. శాశ్వతంగా కత్తులు దూసుకునే శత్రువులు ఉండరు అంటారు. ఈ వాక్యాలు బిజెపి, బీఆర్ఎస్ విషయంలో నిజం అయ్యాయేమోనని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.. ఎందుకంటే జరుగుతున్న పరిణామాలు అదేవిధంగా ఉన్నాయని వారు అంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గులాబీ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని నిర్మించింది. గులాబి పార్టీ అధికారంలో ఉన్నప్పుడే మేడిగడ్డ ప్రాంతంలో రెండు పిల్లర్లు కుంగిపోయాయి. అదే ఏడాది జరిగిన ఎన్నికల్లో గులాబీ పార్టీపై మేడిగడ్డ తీవ్రమైన ప్రభావాన్ని చూపించింది. తద్వారా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.మేడిగడ్డ లోని రెండు పిల్లర్లు కుంగిపోయిన తర్వాత తెలంగాణ రాజకీయాలు సమూలంగా మారిపోయాయి. అప్పటిదాకా పై చేయిగా ఉన్న గులాబీ పార్టీ తగ్గిపోవడం మొదలుపెట్టింది. కాంగ్రెస్ పార్టీ ఊహించని విధంగా అధికారంలోకి వచ్చింది. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో విచారణకు ఆదేశించింది.. పీసీ ఘోష్ కమిటీని నియమించింది. ఈ కమిటీ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక అందించింది. అందులో కెసిఆర్ చేసిన తప్పులను ప్రస్తావించింది. అయితే ఇక్కడే తెలివిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కేసును తేల్చాలని సిబిఐని కోరారు. రేవంత్ సిబిఐ ని కోరి రోజులు గడుస్తున్నప్పటికీ ఇంతవరకు ఈ విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ అడుగుపెట్టలేదు. దీనిపై రేవంత్ ఆరోపణలు మొదలుపెట్టారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాళేశ్వరం ఎత్తిపోతల పథకం విషయంలో చోటు చేసుకున్న అక్రమాలపై కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణ జరపకుండా అడ్డు తగులుతున్నారని ముఖ్యమంత్రి ఆరోపించారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి ఆరోపణలు చేసినప్పటికీ వాటి గులాబీ పార్టీ.. ఇటు కమలం పార్టీ నాయకులు ఖండించలేదు. ఈ పరిణామం ద్వారా ఆ రెండు పార్టీల మధ్య పరస్పర అవగాహన ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.. మరోవైపు గులాబీ పార్టీ కూడా వ్యూహాత్మకంగా రేవంత్ రెడ్డి మీద ఆరోపణలు చేస్తోంది. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో రేవంత్ లాలూచీపడ్డారని.. తెలంగాణకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.. ఈ ఆరోపణలను అటు కాంగ్రెస్ పార్టీ.. ఇటు టిడిపి నాయకులు ఖండించకపోవడం గమనార్హం. ఇటు రెండు పార్టీలు.. అటు రెండు పార్టీలు పరస్పర అవగాహనతో పని చేస్తున్న నేపథ్యంలో కుమ్మక్కు అనే పదం తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ధ్వనిస్తోందని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## రత్నగిరిపై అగ్ని ప్రమాదం - రూ. 10 లక్షల ఆస్థి నష్టం



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రత్నగిరి ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి ఆలయ పడమర రాజగోపురం వద్ద ఉన్న దుకాణ సముదాయంలో శుక్రవారం తెల్లవారు జామున అగ్ని ప్రమాదం సంభవించింది. తొలుత భారతీయ స్టేట్ బ్యాంకు ఏటీఎంలో విద్యుత్ఘాతం సంభవించి ఆ నిప్పులు ఏటీఎంను ఆనుకుని ఉన్న, ఎం.ఎస్.ఎస్. భాస్కరరావు బాడుగకు తీసుకున్న ఫ్యాన్సీ సామాన్ల గొడౌన్ (షాప్ నెంబరు 2)కు నిప్పు అంటుకుంది. దీంతో అందులోని ఫ్యాన్సీ సామాన్లు, బట్టలు, శీతల పానీయాల సీసాలు, 11 ఫ్రిజ్ లు, ఇత్తడి సామాగ్రి మొత్తం అగ్నిమాపక శకటం వచ్చే లోపునే దగ్ధం అయ్యాయి. ఫలితంగా రూ. 10,000,00 ల మేరకు ఆస్థి నష్టం సంభవించిందని బాధితుడు ఎం.ఎస్.ఎస్. భాస్కరరావు అన్నవరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. అన్నవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భాస్కరరావు దుకాణం తోబాటు మరో మూడు దుకాణాలకు మంటలు వ్యాపించాయి. అగ్ని మాపక శకటం వచ్చేసరికే జరగాల్సినంత నష్టం సంభవించింది. కాగా "రెండు నెలల క్రితం హరిహర సదన్ దగ్గర ఓ ప్రవేట్ కారు కాలిపోయింది. ప్రమాదం సంభవించిన పరిసరాలను దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు, సింహాచలం దేవస్థానం ఈవో త్రినాధరావు, పెద్దాపురం ఆర్డిఓ శ్రీరమణి, శంఖవరం మండలం తాహసిల్దార్ అల్లాడి తాతారావు పరిశీలించారు. ఇటు తుని, అటు ప్రత్తిపాడు నుంచి అగ్నిమాపక శకటం అన్నవరం రత్నగిరి కొండ మీదకి చేరుకునే లోపలే జరగ వలసిన నష్టం అంతా జరిగి పోతుంది. అందువల్ల రత్నగిరిపై ముందస్తు జాగ్రత్త చర్యగా ఓ అగ్నిమాపక శకటం ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని, అలాగే సిసి కెమేరాల పర్యవేక్షణ నిఘా నిరంతరం ఉండాలంటూ భక్తులు తమ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

## ఉద్యమంలా చేపట్టిన"పర్యావరణ పరిరక్షణ"

**కరకుదురు గ్రామ మాజీ సర్పంచ్ దత్తుడు ఆద్వర్యంలో స్వచ్ఛత మహోత్సవాలు**

**అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకూ కార్యక్రమాలు**




**పెదపూడి,విశ్వంవాయిస్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణకు ప్రజలంతా ఒక ఉద్యమంగా, స్వచ్ఛత కార్యక్రమాలలో పాల్గొని గ్రామాభివృద్ధికి కృషిచేయాలని కరకుదురు గ్రామ మాజీ సర్పంచ్ సింగినీడి దత్తుడు పేర్కొన్నారు, కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కరకుదురు గ్రామంలో మాజీ సర్పంచ్ సింగినీడి దత్తుడు ఆధ్వర్యంలో స్వచ్ఛత మహోత్సవాలను నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏక్ దిన్, ఏక్ గడి, ఏక్ సాదీ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు, ప్రధానమంత్రి మోడీ పుట్టినరోజు సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ నుంచి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు శుభ్రత, పరిశుభ్రత అనే కార్యక్రమం చేయడం జరుగుతుందని, కరకుదురు గ్రామంలో పి హెచ్ సి, రెవిన్యూ డిపార్ట్మెంట్ అంతా కలిపి శుభ్రత పరిశుభ్రత అనే కార్యక్రమం చెయ్యడం జరుగుతుందని, అదేవిధంగా కూటమి ప్రభుత్వ కార్యకర్తలు ఈకార్యక్రమంలో పాల్గొని, ప్రతి ఒక్కరు కూడా ఆరోగ్యంగా, ఆయురారోగ్యాలతో ఉండాలని చెప్పి ప్రధానమంత్రి మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఆకాంక్ష అని, అందరూ ఆయురారోగ్యాలతో ఉండాలనే సంకల్పంతో శుభ్రత పరిశుభ్రత అనే కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, తెలిపారు. ఈ కార్యక్రమం కరకుదురు టిడిపి సీనియర్ నాయకులు, సచివాలయ సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్, గ్రామ కూటమి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు,

## తాతీలుకు విద్యార్థులు స్పెషల్ థాంక్స్....




**కాకినాడ రూరల్ / కరప : విశ్వం వాయిస్ న్యూస్.** కాకినాడ నుండి రామచంద్రపురం మధ్యలో సుమారు 12 గ్రామాలు నిత్యం ఉదయం పూట సాయంత్రం రద్దీగా ఉండే ఏరియాలు. ఇటువంటి ప్రాంతాల నుండి ప్రయాణికులు అధిక సంఖ్యలో ప్రతిరోజు బస్ ప్రయాణాలు చేస్తూ ఉంటారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఫ్రీ బస్సు కార్యక్రమం సక్సెస్ కావడంతో ఎక్కువ మహిళలు బస్సు ప్రయాణాలు చేస్తున్నారు. దీనివలన ప్రతి బస్ కూడా హౌస్ ఫుల్ గా ఉండడంతో చాలామంది ఇబ్బంది పడుతున్నారు.. ముఖ్యంగా విద్యార్థులు అవస్థలుపడుతున్నారని మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు జనరల్ బాడీ మీటింగ్ లో కరప సర్పంచ్ స్వాదే ఆశాజ్యోతి కుమార్ తో కలిసి కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ దృష్టికి తీసుకెళ్లగా కాకినాడ, రావులపాలెం, రామచంద్రపురం డిపో మేనేజర్ల తో మాట్లాడి ఉదయం రామచంద్రపురం టు కాకినాడ,వేళంగి టు కాకినాడ రెండు సింగల్స్ , సాయంత్రం కాకినాడ టు వేళంగి ఒక సింగిల్ విద్యార్థుల కోసం ప్రత్యేకంగా బస్సు ఏర్పాటు చేయించారు. అలాగే ప్రతిరోజు ప్రయాణికుల రద్దీ దృష్ట్యా రోజుకి 69 ట్రిప్పులు నడిచేలా మాట్లాడారు. పోలిశెట్టి తాతీలు ఎమ్మెల్యే పంతం నానాజీకి, ఆయా డిపో మేనేజర్లకు, కరప గ్రామ సర్పంచ్,పత్రికా విలేకరులకు, విద్యార్థులు తరపున, ప్రయాణికుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న విద్యార్థులు పోలిశెట్టి తాతీలు కు స్పెషల్ థాంక్స్ తెలిపారు...

# పేదల సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం

**జయశంకర్ భూపాలపల్లి :** పేదవారి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు రాష్ట్ర, ఐటి పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎం గార్డెన్స్ లో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, మహిళ శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోషణమాసం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించి వారు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. అనంతరంఅర్హులైన 300 మంది ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బాలింతల కు, చిన్న పిల్లలకు పౌష్టికాహారం అందించడం లక్ష్యంగా పోషణ మాసం కార్యక్రమ చేపట్టడం జరిగిందన్నారు. మరొకటి పేద వాడి సొంతింటి కల నెరవేర్చడం కోసం సీఎం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకం తీసుకుకు వచ్చి అర్హులైన లబ్ధిదారులకు నేడు మంజూరు పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు, గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని, అట్టి జాబితా ను గెజిటెడ్ అధికారులతో విచారణ నిర్వహించి నిరుపేదలను ఎంపిక చేసినట్లు తెలిపారు. నియోజక వర్గం వ్యాప్తంగా 3500 ఇళ్ళు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి సంవత్సరం 3500 ఇళ్ళు మంజూరు చేసి నిరుపేదలకు మొదటి ప్రాధాన్యత కల్పిస్తున్నామని తెలిపారు. గతంలో ఇల్లు నిర్మాణం చేపట్టని లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు అందించే విధంగా చర్యలు తీసుకోబోతున్నామని అన్నారు. గత ప్రభుత్వం హయాంలో ఒక్క ఇల్లు అందించలేదని తెలిపారు. మంజూరు అయిన ఇళ్లకు 5 లక్షలతో నిర్మాణము జరుగుతుందని, 4 విడతలుగా




నిధులు విడుదల చేస్తున్నామని తెలిపారు. ప్రతి సోమ వారం లబ్ధిదారుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. నిర్మాణానికి ఆర్థిక ఇబ్బందులు రాకుండా మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. 400 నుండి 599 ఎస్ ఎఫ్ టీ వరకు ఇంటి నిర్మాణం చేపట్టాలని తెలిపారు. అంతకు మించి సైజు పెరిగితే బిల్లులు విడుదల కావని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే సిమెంట్ కూడా తక్కువ దరకు అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హులైన పేద కుటుంబాలకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, మహిళలకు 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని తెలిపారు. రైతు ఋణ మాఫీ, విద్యార్థులకు డైట్, కాస్మొటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు నేడు ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఒక ఇళ్లు నిర్మిస్తే ఒక కుటుంబాన్ని నిలబెట్టిన వాళ్లుగా నిలిచిపోటామని తెలిపారు. పేదోళ్లకు ఇబ్బందులు కలిగించే పనులు చేయొద్దని మారుమూల ప్రాంత ప్రజలకు సేవ చేయడానికి వచ్చారు సేవలు చేయాలని ప్రజలను మన్ననలు పొందాలని తెలిపారు. నిర్మాణంలో జాప్యం లేకుండా ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని, ఇల్లు నిర్మాణం ఆగిపోతే ఎంపీడీవోలు గృహ నిర్మాణ శాఖ అధికారుల వేతనాల నుంచి కోత విధిస్తా నని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో ప్రభుత్వ అధికారులు గానీ ఇతరులు ఎవరైనా లబ్ధిదారులను డబ్బులు అడిగితే పోలీస్ కేసు నమోదు చేయాలని సూచిం చారు. మీ ఆశలను నెరవేర్చాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిర ఇల్లు మంజూరు చేసిందని మంజూరైన ప్రతి లబ్ధిదారులు ఇల్లు కట్టుకోవాలని సూచించారు. ర ఇల్లు నిర్మాణంతో సంతోషంగా ఉండాలని, మనం మనం గుర్తుకు రావాలని ఆయన సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గెజిటెడ్ అధికారులతో విచారణ జరిపి పారదర్శకంగా అర్హులను ఎంపిక చేశామని తెలిపారు. ఏ. ఐ ద్వారా కూడా విచారణ చేపట్టామని తెలిపారు. లబ్ధిదారులు ఫోటో దిగిన చోట మాత్రమే ఇళ్లు నిర్మాణం చేపట్టాలని,4 విడతలుగా లబ్ధిదారులకు డబ్బు జమ చేయడం జరుగుతుందన్నారు. లబ్ధిదారులు త్వరిత గతిన ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని, ఇబ్బంది ఉన్న లబ్ధిదారులకు మహిళా సంఘాలు ద్వారా రుణ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. అనంతరం చిన్నారుల కు అక్షరాభ్యాసం, గర్భిణీ లకు సీమంతం, కళ్యాణ్ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమాల్లోట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి, ఉపాధిహామీ పథకం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు రమేష్, గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాజబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ తిరుమల సమ్మయ్య, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, గృహ నిర్మాణ శాఖ పిడి లోకిలాల్, మహిళా, శిశు సంక్షేమ అధికారిణి మల్లీశ్వరి, మిషన్ భగీరథ ఈఈ శ్వేతా, సీడీపీఓ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నెగ్గిన రేవంత్ పంతం..

# నవీన్ జూబ్లీహిల్స్ టికెట్!


**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అనారోగ్యంతో కన్నుమూయడంతో.. ఆ నియోజకవర్గంలో ఉపఎన్నిక అనివార్యమైంది. స్థానిక ఎన్నికల కంటే ముందే అక్కడే ఉప ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందువల్లే వేగంగా అడుగులు వేస్తోంది. జూబ్లీహిల్స్ లో భారత రాష్ట్ర సమితి తరపునుంచి మాగంటి గోపీనాథ్ భార్య మాగంటి సునీత పోటీలో ఉన్నారు. సహజంగా ఇక్కడ పోటీ కాంగ్రెస్, గులాబీ పార్టీ మధ్య ఉందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. దానికి తగ్గట్టుగానే అక్కడ ఈ రెండు పార్టీల అభ్యర్థులే జోరు చూపిస్తున్నారు. గులాబీ పార్టీ అభ్యర్థి ఖరారు కాగా.. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవరు అనే ఉత్కంఠ ఇప్పటివరకు కొనసాగింది. అయితే ఈ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని అనేకమంది ఆశావహులు రంగంలో ఉన్నారు. క్రికెటర్ అజారుద్దీన్, ఇంకా కొంతమంది తమ తమ ప్రయత్నాలు చేశారు. అదే అజరుద్దీన్ ను తెలివిగా ముఖ్యమంత్రి తప్పించారు. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి పోటీ నుంచి లేకుండా చేశారు. ఇక మిగతా వారిపై కూడా అదే స్థాయిలో రేవంత్ తన స్టైల్ రాజకీయం ప్రదర్శించారు. దీంతో రేవంత్ కు తిరుగులేకుండా పోయిందిప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ తరపునుంచి నవీన్ యాదవ్ కు టికెట్ లభించినట్టు తెలుస్తోంది. అధికారికంగా మరికొద్ది క్షణాల్లోనే ప్రకటిస్తారని సమాచారం. నవీన్ యాదవ్ గతంలో జరిగిన అసెంబ్లీ



ఎన్నికల్లో ఇదే నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేశారు. స్థానికంగా ఈయనకు మంచి పేరు ఉంది. పైగా విద్యాధికుడు. రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు కావడం.. కలిసి వస్తాయని తెలుస్తోంది. దీనికి తోడు కవిత కూడా తన తరపున అభ్యర్థిని పోటీలో ఉంచుతారని ప్రచారం జరుగుతోంది. ఏది ఏమైనప్పటికీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పరిపాలనకు రెఫరెండం అని గులాబీ పార్టీ నాయకులు అంటున్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కంటోన్మెంట్ నియోజకవర్గానికి ఎన్నిక జరిగింది. ఆ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించింది. ఇక పార్లమెంట్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాలను సాధించడం విశేషం.

# ఈడీ చేతికి సృష్టి కేసు

**హైదరాబాద్ :** ఆ మధ్య తెలంగాణలో అక్రమ సరోగసి.. చిన్నపిల్లల అమ్మకం.. చిన్నారుల అక్రమ రవాణా వంటి అభియోగాలతో.. హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగించే సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ వార్తల్లో నిలిచిన విషయం తెలిసిందే. ఈ టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ కు సంబంధించి ఇప్పుడు మరొక విషయం వెలుగులోకి వచ్చింది. అది కాస్త ఏకంగా కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులకే దిమ్మతిరిగేలా చేస్తోంది. అక్రమ సరోగసి, చిన్నపిల్లల అక్రమ రవాణా, చిన్నారుల అమ్మకం వంటి అభియోగాలతో సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ పై రకరకాల కేసులు నమోదైన విషయం తెలిసిందే. అయితే ఈ వ్యవహారంలోకి కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ రంగంలోకి దిగింది. దర్యాప్తు బదులు పెట్టింది పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కీలక విషయాలను బయటపెట్టింది.. సరోగసీ పేరుతో పిల్లల ట్రాఫికింగ్‌కు పాల్పడిన సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ అక్రమాల వ్యవహారంలోకి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగప్రవేశం చేసింది. సృష్టి ఫెర్టిలిటీ సెంటర్ మోసాలు వెలుగులోకి వచ్చిన తర్వాత.. నమోదైన ఎఫ్ఐఆర్‌ల ఆధారంగా ఈడీ అధికారులు కూడా ఈసీఐఆర్‌ను నమోదుచేశారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని తొమ్మిది చోట్ల ఈడీ అధికారులు గురువారం సోదాలు చేపట్టారు. మనీలాండరింగ్ కోణంలో చేపట్టిన ఈ సోదాలు తెలంగాణలోని హైదరాబాద్, ఏపీలోని విజయవాడ, విశాఖపట్టణంలో గల తొమ్మిది సృష్టి ఫెర్టిలిటీ సెంటర్లు, పలువురు వైద్యుల ఇండ్లలో కొనసాగాయి. సంతానం




లేని దంపతుల నుంచి సరోగసీ పేరుతో డాక్టర్ నమ్రత భారీగా నగదు వసూలుచేసినట్టు సిట్ విచారణలో వెల్లడైంది. అబార్షన్ కోసం దవాఖానకు వచ్చే గర్భిణీలకు నగదు ఆశ చూపి ప్రసవం తర్వాత వారి పిల్లలను డాక్టర్ నమ్రత కొనుగోలు చేసేవారని విచారణలో తేలింది. అనంతరం సరోగసీ ద్వారా పుట్టిన బిడ్డగా పిల్లలు లేని దంపతులను నమ్మించి పెద్ద ఎత్తున నగదు వసూలు చేశారని తేల్చారు. నాలుగేండ్లలో దాదాపు రూ.500 కోట్ల వరకు లావాదేవీలు జరిపినట్టు సిట్ ఆధికారులు గతంలోనే గుర్తించారు. సికింద్రాబాద్‌తోపాటు విశాఖపట్టణంలో ఫెర్టిలిటీ సెంటర్ల ద్వారా ఈ దందా కొనసాగించారనే ఆరోపణపై విచారణ చేస్తున్నారు. సరోగసి పేరుమీద పిల్లల అక్రమ రవాణా.. మనీ లాండరింగ్ కు పాల్పడినట్టు కేంద్ర దర్యాప్తు సంస్థ గుర్తించింది. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో వేగంగా 500 కోట్ల లావాదేవీలను ఈ సంస్థ జరిపినట్టు గుర్తించింది. అదే కాదు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ నిర్వాహకురాలు డాక్టర్ నమ్రతను ప్రశ్నించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవానికి నమ్రత మొదట్లో టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ ను సక్రమంగా నిర్వహించినప్పటికీ.. ఆ తర్వాత డబ్బు సంపాదన కోసం అడ్డదారులు తొక్కినట్టు సమాచారం. పేద మహిళలను టార్గెట్ చేసి వారిద్వారా సరోగసి నిర్వహించే వాళ్ళని.. పిల్లలను అక్రమంగా రవాణా చేసే వారిని.. సంతానం లేని దంపతులను టార్గెట్గా చేసుకొని.. పిల్లలు ఇస్తామని చెప్పి భారీగా దండుకునేవారని వెలుగులోకి వచ్చింది. అంతేకాదు వసూలు చేసిన డబ్బులు మొత్తం అక్రమ మార్గంలో వివిధ ప్రాంతాలకు తరలించారని సమాచారం. ఇవన్నీ కూడా కేంద్ర దర్యాప్తు సంస్థ విచారణలో వెలుగులోకి వస్తున్న నేపథ్యంలో సృష్టి వ్యవహారం మరింత సంచలనంగా మారే అవకాశం కనిపిస్తోంది. నమ్రత వెనుక ఎవరున్నారు? ఇలా వసూలు చేసిన డబ్బులను ఆమె ఏం చేశారు? ఎక్కడెక్కడ పెట్టుబ డులుగా పెట్టారు? ఆమెకు బినామీలుగా వ్యవహరించిన వ్యక్తులు ఎవరు అనే కోణాలలో కేంద్ర దర్యాప్తు సంస్థ అధికారులు విచారణ జరుపుతున్నారు. మొత్తంగా చూస్తే సృష్టి వ్యవహారం సాదాసీదా కేసు కాదని.. ఇందులో అనేక సంచలన విషయాలు ముడిపడి ఉన్నాయని తెలుస్తోంది.

## స్థానిక ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ :** ప్రిసైడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణనిబంధనలు పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణ కు హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని అన్నారు. అన్ని అంశాలపై అవగాహన పెంచుకొని అధికారులు, సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో ఏవైనా అనుమానాలు, ఇబ్బందులు ఉంటే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఓటర్లకు ఇబ్బంది రాకుండాపోలింగ్ కేంద్రాల వద్ద సరిపడా స్ట్రాంగ్ రూములు, బ్యాలెట్ బాక్సులు, తాగునీరు, మరుగుదొడ్లు, వీల్ చైర్లు తదితర సౌకర్యాలతో పాటు ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రి ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎన్నికల వేళ పొరపాట్లకు తావివ్వకుండా ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ పారదర్శకంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ. హ్యాండ్ బుక్ లో ఉన్న నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. సందేహాలు నివృత్తి చేసుకొని ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేలా కృషి చేయాలన్నారు. చెక్ లిస్ట్ తయారు చేసుకుని నిబద్ధతతో పనిచేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీ డిప్యూటీ సీఈవో, మాస్టర్ ట్రైనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలకు హాజరైన ఎమ్మెల్యే

**వనపర్తి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం పలు శుభకార్యాలకు హాజరయ్యారు. ఐదు మంది యువకులు కలిసి వనపర్తి పట్టణంలోని టీచర్స్ కాలనీ మెయిన్ రోడ్డు పై ఏర్పాటు చేసుకున్న స్కూటీల విక్రయ షోరూంను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉన్నత చదువులు చదివి ప్రభుత్వ ఉద్యోగాల కోసం ప్రయత్నం చేస్తూనే ఇలాంటి స్వయం ఉపాధి అవకాశాలను అందుపుచ్చుకున్న యువకులను ఎమ్మెల్యే అభినందించారు. సమిష్టిగా ఏర్పాటు చేసుకున్న ఈ షోరూం వలన ఈ యువకుల భవిష్యత్తు బాగుంటుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం పట్టణంలోని ఓః గార్డెన్ లో పెద్దమందడి మండలానికి చెందిన మహమ్మద్ అలీ కుమారుడి వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం చిట్యాలలో గల ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన రేవల్లి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు మనమడి డోలారోహణ కార్యక్రమాన్ని హాజరైన ఎమ్మెల్యే చిన్నారిని మౌనిక, అనూప్ కుమార్ లను ఆశీర్వదించారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం కమిషనరేట్‌లో

## ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు.

**మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి చాకలి ఐలమ్మ ఒక ప్రతీక :**

**పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**గోదావరిఖని:** తెలంగాణ వీర వనిత తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఈరోజు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులు, సిబ్బంది పోలీస్ కమిషనరేట్ కార్యాలయం భవనం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటాలకు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈసందర్బంగా సీపీ మాట్లాడుతూ.... పెత్తందార్ల దురాగతాలను, ఆనాటి నిరంకుశ రజాకార్లకు, దేశ్ ముఖ్ లకు వ్యతిరేఖంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికీ ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని అన్నారు. మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్ , ఏ ఓ శ్రీనివాస్, ఇన్స్పెక్టర్ లు భీమేష్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, సీపీఓ సిబ్బంది, వివిధ వింగ్స్ సిబ్బంది, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**కమాన్ పూర్ :** రజాకారులను గడగడ లాడించిన వీర వనిత చాకలి ఐలమ్మ అని రజక సంఘం అధ్యక్షుడు జంగేపెల్లి వెంకటేశం అన్నారు. కమాన్ పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర నారి చాకలి చిట్యాల ఐలమ్మ 130 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నైజాం సర్కార్ కు ఎదురోడి పోరాటం చేసిన ఘనత ఐలమ్మదే అని పేర్కొన్నారు. ఐలమ్మ మన కులానికి చెందిన ఆమె ఘనత మరువలైన్దని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి వెంకటేశం ఉపాధ్యక్షులు జంగపల్లి ఎల్లయ్య కనుకయ్య .చిన్న రవి..అజయ్ సారయ్య కొమురయ్య అనిల్ నాగరాజు సాయి సతీష్ తిరుపతి శంకర్ వెంకటేష్ లక్ష్మణ్ మల్లేష్ పెనుగొండ రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు..**

**జయశంకర్ భూపాలపల్లి :** చాకలి ఐలమ్మ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 130వ జయంతి సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి మార్గం చూపారన్నారు. ఆమె ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం రజక సంఘం నేతలు ఎమ్మెల్యేకు మిఠాయి తినిపించి వేడుకలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## బాంచన్‌నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో

## బందూక్ పట్టించిన చాకలి ఐలమ్మ

**పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు మంత్రి వాకిటి శ్రీహరి ఘన నివాళి**

**హైదరాబాద్ :** బాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గాంధీ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పులా మలవేసి నివాళులు అర్పించారు. చాకలి ఐలమ్మ వారసులతో కలిసి కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మినరల్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్,మెట్టు సాయి కుమార్, ఐలమ్మ వారసురాలు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్బంగా మంత్రి మాట్లాడుతూ వీరనారి చాకలి ఐలమ్మ 130 జయంతి సందర్భంగా చాకలి ఐలమ్మ వారసులం మేము అని గర్వంగా చెప్తానుబాంచన్ నీ కాళ్ళు మొక్కుతా అన్న ప్రజలతో బందూక్ పట్టించిన పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ ఇంత టెక్నాలజీ ఉన్న ధైర్యం చేయలేని పరిస్థితులు మనవి....అప్పట్లో ఆమె చేసిన పోరాటం స్ఫూర్తిదాయకంఅన్ని వర్గాల ప్రజలు ఆమె బాటలో నడవాలి చాకలి ఐలమ్మ స్ఫూర్తితో తెలంగాణ మలి దశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడిందన్నారు. రాష్ట్రం ఈరోజు ఇలా ఉందంటే అది ఐలమ్మ స్ఫూర్తి ఐలమ్మ కేవలం ఒక సామాజిక వర్గానికి చెందిన వారు కాదు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారు...ఐలమ్మ జయంతి ఉత్సవాల్లో మంత్రిగా పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నాను ఆమె పోరాట స్ఫూర్తిని తీసుకొని ముందుకు వెళ్తా మన్నారు.

# ఈ లక్షణాలు ఉన్నాయా.. జాగ్రత్త!



మనం ఆరోగ్యంగా ఉండాలన్నా, బలంగా ఉండాలన్ని విటమిన్లు, పోషకాలు ఎంతో అవసరం. అవాంటి వాటిలో కాల్షియం కూడా ఒకటి. కాల్షియం మన శరీరానికి పునాది లాంటిది. ఇది కరెక్ట్‌గా ఉన్నప్పుడు మన శరీరం మొత్తం బలంగా ఉంటుంది. కానీ మన శరీరంలో కాల్షియం స్థాయిలు కొంచెం తగ్గినా మనం అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొవలసి ఉంటుంది. మన శరీరానికి కాల్షియం ఎంత ముఖ్యమో కొందరు ఆరోగ్య నిపుణులు వివరించారు. కాల్షియం లోపం శరీరంలో అనేక ప్రతికూల మార్పులకు కారణమవుతుందని వారు చెబుతున్నారు. ఈ సమస్యను సకాలంలో నివారించడం చాలా ముఖ్యమని లేకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి ఉంటుందని సూచిస్తున్నారు. ఈ కాల్షియం లోపం వల్ల మొదట ఎముకలు బలహీనపడటం స్టార్ట్ అవుతుందని, దీర్ఘకాలంలో, ఇది బోలు ఎముకల వ్యాధికి దారితీస్తుంది చెబుతున్నారు. అంటే చిన్న గాయాలు తగిలినా ఎముకలు విరిగిపోయే అవకాశాలు ఉంటాయని చెబుతున్నారు. కండరాల నొప్పి: కాల్షియం లోపం వల్ల కండరాల బలహీనత, తిమ్మిర్లు వంటి సమస్యలు వస్తాయి. ముఖ్యంగా రాత్రి సమయంలో, వ్యాయామం చేసేటప్పుడు కండరాల తిమ్మిర్లు వస్తుంటాయి. ఎందుకంటే కండరాలు సాగడానికి, అవి బలంగా ఉండడానికి కాల్షియం ఎంతో అవసరం. దీని లోపం వాటి పనితీరును దెబ్బతీస్తుంది. దంత సమస్యలు: కాల్షియం లోపం దంత ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. పంటి ఎనామిల్‌లో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఒక వేళ అందులో కాల్సియం స్థాయిలు తగ్గితే దంతాలు బలహీనంగా మారుతాయి. అంతేకాకుండా ఇది దంతక్షయానికి కూడా దారితీస్తుంది. ఇది చిగుళ్ల వ్యాధి ప్రమాదాన్ని పెంచుతుంది.హార్ట్‌బీట్‌లోల మార్పులు: గుండె ఆరోగ్యానికి కాల్షియం కూడా చాలా అవసరం. ఒక వేళ మీకు కాల్షియం లోపం ఉంటే రక్తపోటు, హృదయ స్పందనలో హెచ్చుతగ్గులను చూస్తారు. గుండె, వాస్కులర్ ఆరోగ్యంపై ఈ ప్రభావం తీవ్రమైన దీర్ఘకాలిక సమస్యలకు దారితీస్తుంది. మెదడుపై ప్రభావం: కాల్షియం లోపం జ్ఞాపకశక్తి కోల్పోవడం, చిరాకు, నిద్రలేమికి కూడా కారణమవుతుంది. ఒక వేళ మీరు కాల్షయం లోపంతో బాధపడుతుంటే మీరు నాడీ సంబంధిత లక్షణాలలో బద్ధకం, ఏకాగ్రతను కోల్పోవడం జరుగుతుంది. కాల్షియం లోపాన్ని అధిగమించడానికి మీరు మీ రోజువారి ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాల్సి ఉంటుంది. ముఖ్యం మీ ఆహారంలో పాలు, పెరుగు, జున్ను, పాలకూర, నారింజ, బాదం వంటి వాటిని చేర్చుకోండి. కాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తినండి, అవసరమైతే సప్లిమెంట్ల కోసం నిపుణుడిని సంప్రదించండి. మంచి ఆరోగ్యానికి కాల్షియం అవసరమని ఎల్లప్పుడూ గుర్తుంచుకోండి.

# ఖాళీ కడుపుతో కొబ్బరి తింటే లాభమా?



రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల ఆరోగ్యం, చర్మానికి రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. కొబ్బరి, దాని నీరు రెండూ ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉన్నాయని అనేక అధ్యయనాలు వెల్లడించాయి. పచ్చి కొబ్బరిని అనేక వంటకాల్లో కూడా ఉపయోగిస్తారు. ఇది చర్మానికి, ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తొలగిపోతాయి. పచ్చి కొబ్బరి శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించి గుండెను ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. పచ్చి కొబ్బరిలో ఉండే కొవ్వులు చర్మానికి పోషణ అందించి, చర్మాన్ని మృదువుగా, హైడ్రేటెడ్ గా ఉంచడానికి సహాయపడతాయి. అలాగే కొబ్బరి నూనెలో ఉండే కొవ్వ ఆమ్లాలు చర్మ సమస్యలకు చెక్ పెడుతాయి. ఉదయాన్నే ఖాళీ కడుపుతో కొబ్బరి తినడం వల్ల గట్ హెల్త్ ఇంప్రూవ్ అవుతుంది. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, బ్లోటింగ్ వంటి సమస్యలను దూరం చేస్తుంది. ఖాళీ కడుపుతో పచ్చి కొబ్బరి తినడం వల్ల బరువు తగ్గడానికి కూడా సహాయపడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని తగ్గిస్తుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది, ఇది బరువు తగ్గడానికి దోహదపడుతుంది. కొబ్బరిలోని ఆరోగ్యకరమైన కొవ్వులు చర్మానికి మంచి మాయిశ్చరైజర్‌గా పనిచేస్తాయి. చర్మాన్ని మృదువుగా, కోమలంగా చేస్తుంది. కొబ్బరిలోని పోషకాలు ముఖ్యంగా ప్రోటీన్, ఐరన్ జుట్టుని పొడుగ్గా పెరిగేలా చేస్తుంది. దీంతో జుట్టు షైనీగా మారుతుంది. దీని వల్ల జుట్టు రాలడాన్ని తగ్గించి, ఒత్తుగా దృఢంగా పెరిగేలా చేస్తుంది. పచ్చి కొబ్బరి ఆకలిని నియంత్రించడంలో సహాయపడుతుంది. బరువు తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది చర్మాన్ని లోపలి నుండి మెరుగుపరచడంలో, ప్రకాశవంతంగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. రోజూ పచ్చి కొబ్బరి తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. కొలెస్ట్రాల్ స్థాయిని నియంత్రించడం ద్వారా, ఇది ఎల్లప్పుడూ వ్యాధుల నుండి మిమ్మల్ని దూరంగా ఉంచుతుంది. మలబద్ధకానికి చక్కటి పరిష్కారం లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. పచ్చి కొబ్బరిలో ఉండే ఫైబర్, ఆమ్లాలు, ఆరోగ్యకరమైన కొవ్వులు రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రిస్తాయి.

# షుగర్ లేదని స్వీట్స్ లాగించేస్తున్నారా..!




మారిన జీవన శైలిలో తినే తిండి నుంచి నిద్రపోయే సమయం వరకూ అనేక అలవాట్లలో మార్పులు వచ్చాయి. ముఖ్యంగా ఆధునిక ఆహారాలలో స్వీట్ల వినియోగం పెరిగిందని పరిశోధనలు చెబుతున్నాయి. అయితే ఇలా ఎక్కువ స్వీట్లు తినే అలవాటు కనుక మీకు ఉంటే వెంటనే స్వస్తి చెప్పామని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఈ అలవాటు కళ్ళకు హాని కలిగిస్తుందట. దృష్టిపై ప్రతికూల ప్రభావాన్ని చూపిస్తుందని హెచ్చరిస్తున్నారు. మారుతున్న జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్లు ప్రజలు తమ రోజువారీ ఆహారంలో అధిక మొత్తంలో చక్కెరను తీసుకునేలా చేస్తున్నాయి. ఎక్కువ చక్కెర తీసుకోవడం వల్ల కంటి ఆరోగ్యానికి హాని కలుగుతుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక చక్కెర వినియోగం మధుమేహానికి దోహదం చేస్తుంది. అంతేకాదు రెటీనాలోని చిన్న రక్త నాళాలను ప్రభావితం చేసే తీవ్రమైన కంటి వ్యాధి అయిన డయాబెటిక్ రెటినోపతి ప్రమాదాన్ని పెంచుతుంది. ఈ స్థితిలో కంటి చూపు క్రమంగా క్షీణిస్తుంది. ఈ సమస్య మధుమేహ రోగులకు మాత్రమే పరిమితం కాదు.. అధిక మొత్తంలో చక్కెరను తీసుకునే ఆరోగ్యకరమైన వ్యక్తులు కూడా ప్రమాదంలో పడవచ్చు. దీర్ఘకాలికంగా రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం వల్ల కళ్ళు ఒత్తిడికి గురవుతాయి. దృష్టిపై ప్రభావం చూపుతుంది. అందువల్ల, ఆరోగ్యకరమైన కళ్ళ కోసం స్వీట్స్ తీసుకోవడం నియంత్రించడం చాలా ముఖ్యం. తరచుగా కంటి ఇన్ఫెక్షన్లు లేదా వాపు కూడా ఒక సంకేతం కావచ్చు. కొంతమందికి మొబైల్ లో చదవడంలో లేదా చూడటంలో ఇబ్బంది ఉంటుంది. చక్కెర స్థాయి ఎక్కువ ఉన్నవారి కళ్ళలో ఒత్తిడి ఏర్పడుతుంది. నొప్పితో బాధపడతారు. ఈ లక్షణాలన్నీ దృష్టి లోపం, డయాబెటిక్ రెటినోపతిని సూచిస్తాయి. ఈ లక్షణాలు ఉంటే సకాలంలో చికిత్స ప్రారంభించడానికి కంటి వైద్యుడు వెంటనే కంటి వైద్యుడిని సంప్రదించాలి. నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం శరీరంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు అది నేరుగా రెటీనాను ప్రభావితం చేస్తుంది.

# ఉపవాసంలో సాబుదానా తిన్నారా?

నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. నవరాత్రి సమయంలో చాలా మంది ఉపవాసం ఉంటారు. కొందరు ఒకటి లేదా రెండు రోజులు ఉపవాసం ఉంటారు. మరికొందరు మొత్తం తొమ్మిది రోజులు ఉపవాసం ఉంటారు. అయితే, ఉపవాసంలో అనేక రకాల ఆహారాలు ఉండవు. బదులుగా, బంగాళాదుంప చాట్, బంగాళాదుంప కూర, సబుదాన కిచిడి లేదా బుక్వీట్ పిండి రోటీలు వంటి కొన్ని వంటకాలను మాత్రమే తీసుకుంటూ ఉంటారు. ముఖ్యంగా చెప్పాలంటే, ఉపవాస భోజనంలో సాబుదాన తప్పనిసరిగా ఉంటుంది. అయితే, దీనిని ఎక్కువగా తినడం ఆరోగ్యానికి హానికరం అంటున్నారు ఆరోగ్య నిపుణులు.సబుదాన..ఈ ముత్యం లాంటి తెల్లటి వస్తువు ఉపవాస భోజనంలో విస్తృతంగా వినియోగిస్తారు.. సబుదానలో కార్బోహైడ్రేట్లు, పిండి పదార్థాలు పుష్కలంగా ఉంటాయి. జీర్ణం కావడం సులభం. అయితే, పోషకాహార నిపుణులు మాత్రం సబుదాన అతిగా తినడం పట్ల హెచ్చరిస్తున్నారు. నవరాత్రి ఉపవాస సమయంలో ఎక్కువగా సబుదాన తినడం వల్ల కలిగే ఆరోగ్యం తీవ్ర ప్రభావం ఉంటుందని చెబుతున్నారు. నవరాత్రి ఉపవాసంలో సాబుదాన తినడం వల్ల కలిగే దుష్ప్రభావాలు పోషకాహార నిపుణురాలు కిరణ్ కుక్రేజా తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో ఒక వీడియోను షేర్ చేశారు. అందులో నవరాత్రి ఉపవాస సమయంలో చేసే కొన్ని తప్పులు మీ ఆరోగ్యానికి ఎలా హాని కలిగిస్తాయో హైలైట్ చేశారు. సబుదానాలో స్టార్చ్ అధికంగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర వేగంగా పెరుగుదలకు కారణమవుతుంది. అందువల్ల సబుదానను అధికంగా తినకుండా ఉండమని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది రక్తంలో చక్కెర పెరుగుదలకు దారితీస్తుంది. దీని గ్లైసెమిక్ ఇండెక్స్ (జీఐ) ఎక్కువ. షుగర్ పేషెంట్లు జీఐ తక్కువుండే ఆహారాలకే ప్రాధాన్యత ఇవ్వాలి. సాబుదానాలో కార్బోహైడ్రేట్ల శాతం చాలా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధుమేహంతో బాధపడేవారు సాబుదానాకు దూరంగా ఉండటం అత్యవసరం అంటున్నారు. ముఖ్యంగా నవరాత్రి ఉపవాసం సమయంలో కేవలం సగ్గుబియ్యం లేదా సాబుదానా మాత్రమే తీసుకోవడం వల్ల ఈజీగా బరువు తగ్గొచ్చు అనుకుంటారు కొందరు. కానీ, ఇది పొరపాటే అంటున్నారు. సాబుదానాలో కేలరీలు, కార్బోహైడ్రేట్లు రెండూ పుష్కలంగా ఉంటాయి. ఇది మీ బరువు తగ్గించడం పక్కన పెడితే మరింత వేగంగా మీ బరువును పెంచుతుందని హెచ్చరిస్తున్నారు.



# స్కిప్పింగ్‌తో డేంజర్ వ్యాధులు పరార్..



అందరికీ జిమ్‌కు వెళ్లడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన, చవకైన, ఎంతో ప్రభావవంతమైన వ్యాయామం ఒకటుంది. అవును, ఇంట్లోనే ఉండి ఈజీగా ఈ ఎక్సర్‌సైజ్ చేసుకోవచ్చు. దీంతో రెట్టింపు ప్రయోజనం పొందుతారు. అది మరెంటో కాదు.. తాడుతో ఆడటం.. అదే స్కిప్పింగ్.. అందరికీ తెలిసిన స్కిప్పింగ్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి.నేటి ఉరుకులు, పరుగుల వేగవంతమైన జీవితంలో మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఒక సవాలు కంటే తక్కువేం కాదు. ఆరోగ్యంగా ఉండటానికి మంచి ఆహారంతో పాటు సరైన వ్యాయామం కూడా చాలా అవసరం. అయితే, అందరికీ జిమ్‌కు వెళ్లడానికి సమయం ఉండదు. అటువంటి పరిస్థితిలో ఒక సులభమైన, చవకైన, ఎంతో ప్రభావవంతమైన వ్యాయామం ఒకటుంది. అవును, ఇంట్లోనే ఉండి ఈజీగా ఈ ఎక్సర్‌సైజ్ చేసుకోవచ్చు. దీంతో రెట్టింపు ప్రయోజనం పొందుతారు. అది మరెంటో కాదు.. తాడుతో ఆడటం.. అదే స్కిప్పింగ్.. అందరికీ తెలిసిన స్కిప్పింగ్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. అవును, స్కిప్పింగ్ రోజుకు కేవలం 15 నిమిషాల పాటు స్పిప్పింగ్ చేయటం వల్ల అనేక ప్రయోజనాలు లభిస్తాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది మీ శారీరక ఆరోగ్యానికే కాకుండా మీ మానసిక ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఇది మీరు ఇంట్లో లేదా ఎక్కడైనా తక్కువ సమయంలో చేయగలిగే పూర్తి శరీర వ్యాయామం. రోజుకు కేవలం 15 నిమిషాలు ఇలా స్కిప్పింగ్ చేయటం వల్ల ఫిట్‌నెస్ మెరుగుపడటమే కాకుండా అనేక తీవ్రమైన వ్యాధులను కూడా నివారించవచ్చు. బరువు తగ్గడానికి ప్రభావవంతంగా ఉంటుంది – స్కిప్పింగ్ వల్ల అధిక మొత్తంలో కేలరీలు బర్న్ అవుతాయి. దాదాపు 15 నిమిషాలు ఈ వ్యాయామం చేయటం వల్ల 200 నుండి 300 కేలరీలు బర్న్ అవుతాయి. ఇది వేగంగా బరువు తగ్గడాన్ని ప్రోత్సహిస్తుంది. మెడమీద పుట్టుకొచ్చిన రెండో తల..! 16ఏళ్ల పాటు శరీరంలోనే దాక్కుంది. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది – ఇది గుండెను బలోపేతం చేసే, రక్త ప్రసరణను మెరుగుపరిచే అద్భుతమైన కార్డియో వ్యాయామం. గుండెపోటు, అధిక రక్తపోటు వంటి సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఎముకలను బలపరుస్తుంది – క్రమం తప్పకుండా స్కిప్పింగ్ చేయటం వల్ల ఎముక సాంద్రత పెరుగుతుంది. ఇది బోలు ఎముకల వ్యాధి, పగుళ్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కండరాలను టోన్ చేస్తుంది – ఈ వ్యాయామం కాళ్ళు, తొడలు, కడుపు, భుజాల కండరాలను చురుగ్గా ఉంచుతుంది. వాటిని బలంగా చేస్తుంది.

## వెల్లుల్లి తొక్కలు పనికిరానివి కాదు.. ఆ సమస్యలకు దివ్యౌషధం..!




వెల్లుల్లిని పురాతన కాలం నుండి ఆహార రుచిని పెంచడానికి మాత్రమే కాకుండా ఆయుర్వేద ఔషధంగా కూడా ఉపయోగిస్తున్నారు. కానీ, వెల్లుల్లి తొక్కలు పనికిరానివిగా భావించి వాటిని పారేస్తుంటారు. ఇప్పుడు వెల్లుల్లి లాగే, వెల్లుల్లి తొక్కలు కూడా మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని తెలిస్తే ఆశ్చర్యపోతారు.. ఇది మాత్రమే కాదు, వెల్లుల్లి తొక్కలను ఆహార రుచిని పెంచడానికి కూడా ఉపయోగిస్తారు. వెల్లుల్లి తొక్కలు యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీవైరల్ లక్షణాలతో సమృద్ధిగా ఉంటాయి. వెల్లుల్లి పొట్టును సూప్‌లు, కూరగాయలలో కూడా వేసుకోవచ్చు. ఇది ఆహారం పోషక విలువలను పెంచుతుంది. వెల్లుల్లి తొక్కలు ఉబ్బసం, పాదాల వాపును తగ్గించడంలో కూడా సహాయపడతాయి. ఇంకా, వెల్లుల్లి తొక్కలు అనేక ప్రయోజనాలను కలిగి ఉన్నాయి. ఆస్తమాలో ప్రయోజనకరం: ఆస్తమా రోగులు దీనిని తీసుకుంటే ఆస్తమా నుండి గణనీయమైన ఉపశమనం పొందవచ్చు. దీని కోసం, వారు వెల్లుల్లి తొక్కలను మెత్తగా రుబ్బి, ఉదయం, సాయంత్రం తేనెతో కలిపి తింటూ ఉంటే, త్వరలోనే మంచి ఫలితం ఉంటుంది. చర్మ సమస్యలను తగ్గిస్తుంది:దురద, తామర వంటి చర్మ సమస్యలతో బాధపడేవారికి వెల్లుల్లి తొక్కలు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. వెల్లుల్లి తొక్కలను కొన్ని గంటలు నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఉపయోగించి ప్రభావిత ప్రాంతాలను శుభ్రం చేయాలి. దీని యాంటీ బాక్టీరియల్ లక్షణాలు చాలా ప్రభావవంతంగా పనిచేస్తాయి. చర్మంపై దురద, చికాకు నుండి ఉపశమనం కలిగిస్తాయి. పాదాల వాపును తగ్గిస్తుంది: వెల్లుల్లి తొక్కలు పాదాల వాపు, నొప్పి నుండి ఉపశమనం కలిగిస్తాయి. వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించి, నీరు గోరువెచ్చగా అయిన తర్వాత, జుట్టు సమస్యలు తగ్గుతాయి: వెల్లుల్లి తొక్కలు సాధారణ జుట్టు సమస్యలకు సహాయపడతాయి. వెల్లుల్లి తొక్కలను నీటిలో మరిగించి, అవి చల్లబడిన తర్వాత మీ జుట్టుకు బాగా అప్లై చేయాలి. లేదంటే వాటిని మెత్తగా

మరిన్ని వార్తా విశేషాలకై... www.viswamvoice.com

# బిజినెస్ వాయిస్

## 2026 నుంచి డిజిటల్ చెల్లింపుల్లో కొత్త నిబంధనలు



డిజిటల్ చెల్లింపులకు సంబంధించి భారతీయ రిజర్వ్ బ్యాంక్(ఆర్‌బీఐ) కొత్త నియమాలు తీసుకురానుంది. డిజిటల్ లావాదేవీల్లో ఎస్సెమ్మెస్ ఆధారిత ఓటీపీతో పాటు అదనంగా అథెంటికేషన్ ప్రక్రియ ఉంటుంది .ఇవి వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఆర్‌బీఐ గురువారం ప్రకటించింది. ఈ నిబంధనల్లో భాగంగా ఎస్సెమ్మెస్ ఆధారిత వన్-టైమ్ పాస్‌వర్డ్‌కు మించి టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2ఎఫ్ఏ)ని అమలు చేసేందుకు అవసరమైన మార్గాలను అనుమతించనున్నారు. ప్రస్తుతం ఓటీపీ వ్యవస్థ సంతృప్తికరంగానే ఉన్నప్పటికీ.. పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ప్రత్యామ్నాయ అథెంటికేషన్ వ్యవస్థ ఉండాలని ఆర్‌బీఐ భావించింది. ఇదే సమయంలో అదనపు అథెంటికేషన్ ప్రక్రియను యాక్టివేట్ చేయడానికి తప్పనిసరిగా కస్టమర్ అనుమతి తీసుకోవాలని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. ఈ నిబంధనలు అమల్లోకి వస్తే కార్డుతో చేసే లావాదేవీలు మినహాయించి ఇతర డిజిటల్ చెల్లింపులన్నీ అథెంటికేషన్‌ను ఖచ్చితంగా ఉపయోగించాల్సి ఉంటుంది.. ఆర్‌బీఐ వివరాల ప్రకారం.. ఏదైనా నిర్దిష్ట మినహాయింపు ఉన్న వాటికి కాకుండా, అన్ని దేశీయ డిజిటల్ చెల్లింపులకు కనీసం రెండు వేర్వేరు అథెంటికేషన్ అవసరం ఉంటుంది. అందులో ఒకటి డైనమిక్‌గా ఉండాలి, అంటే, లావాదేవీ సమయంలో ఎంటర్ చేసే ఫ్యాక్టర్‌ను ఒకసారి మాత్రమే ఉపయోగించాల్సి ఉంటుంది. దీన్ని మళ్లీ ఉపయోగించకూడదు. ఒకే ఫ్యాక్టర్‌ను మళ్లీ మళ్లీ ఉపయోగించే విధానాన్ని అనుమతి ఉండదు.

## బీఎస్ఎన్ఎల్ యూజర్లకు గుడ్ న్యూస్




బీఎస్ఎన్ఎల్ తమ వినియోగదారుల కోసం తక్కువ ధరకే ఎక్కువ లాభం చేకూరేలా సరికొత్త ప్రీపెయిడ్ ప్లాన్ తీసుకువచ్చింది. ప్రస్తుతం వినియోగదారులు అధిక ఛార్జీలతో ఇబ్బందిపడు తుండటంతో వారిని ఆకర్షించేందుకు రూ.485 ప్లాన్ ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్ రీచార్జ్ చేసుకున్నట్లయితే ప్రతిరోజు 2జీబీ హైస్పీడ్ డేటా వస్తుంది. అంతేకాకుండా అపరిమితమైన లోకల్ మరియు ఎస్టీడీ వాయిస్ కాల్స్ మాట్లాడుకునే అవకాశం ఉంటుంది. అదే విధంగా ప్రతిరోజు 100 ఎస్ఎమ్ఎస్ లు పంపుకునే అవకాశం ఉంది. ప్రతిరోజు 2జీబీ డేటా ఇవ్వడంతో ఇంటర్నెట్ ఎక్కువగా వినియోగించేవారికి కూడా ఈ ప్లాన్ ఎంతగానో ఉపయోగపడనుంది. 2జీబీ డేటా పూర్తైన తరవాత కూడా 40కేబీపీఎస్ వేగంతో ఇంటర్నెట్ పొందవచ్చు. ఇది ప్రాథమిక మెసేజింగ్ యాప్స్ వినియోగించేందుకు ఉపయోగడపడవచ్చు. ఈ ప్లాన్ ను బీఎస్ఎన్ఎల్ అధికారిక వెబ్ సైట్ నుండి చేసుకున్నట్లయితే మరో 2 శాతం అదనంతగా డిస్కౌంట్ కూడా పొందవచ్చు. ఇక ఈ ప్లాన్ గడువు 72 రోజులుగా కాగా ఇంత తక్కువలో జియో కానీ ఎయిర్ టెల్ లో కానీ ఎలాంటి ప్లాన్స్ అందుబాటులో లేవు. ఒకవేళ ఇంతపెద్దమొత్తంలో రీచార్జ్ చేసుకోలేనట్లతే వారికోసం ఇటీవల ప్రవేశపెట్టిన రూ.199కే మరో ప్లాన్ కూడా ఉంది. దీని వ్యాలిడిటీ 35 రోజులుగా కాగా ఇందులో అన్ లిమిటెడ్ కాలింగ్ తో పాటు 25 జీబీ హైస్పీడ్ డేటా లభిస్తుంది.

## భారత మార్కెట్లోకి స్కోడా ఆక్టేవియా రీఎంట్రీ..

# ఈ ఏడాది కోసం 100 కార్ల దిగుమతి




ప్రముఖ కార్ల తయారీ సంస్థ స్కోడా ఆటో ఇండియా తన మొదటి తరం సెడాన్ మోడల్ ఆక్టేవియాను తిరిగి భారత మార్కెట్లోకి తీసుకురానుంది.ఇటీవల కంపెనీ విడుదల చేసిన తన కాంపాక్ట్ ఎస్‌యూవీ కైలాక్ కస్టమర్ల ఆదరణ పొందడంతో దేశీయ మార్కెట్లో మరింత దూకుడుగా పోటీ ఇచ్చేందుకు తన హై-ఎండ్ సెడాన్ ఆక్టేవియా ఆర్ఎస్‌ను తీసుకురానుంది. ఆక్టేవియా ఆర్ఎస్ ప్రీ-బుకింగ్‌లు అక్టోబర్ 6 నుంచి ప్రారంభమవుతాయి. నవంబర్ 6 నాటికి డెలివరీలు జరుగుతాయని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ఈ ఏడాది కోసం కంపెనీ పూర్తిగా తయారైన దాదాపు 100 కార్లను దిగుమతి చేసుకోనుంది. ఆ తర్వాత స్థానికంగా కారును అసెంబుల్ చేయడంపై దృష్టి సారిస్తుంది. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)లో ఈ కారు ధర 39,965 యూరోలు (మన కరెన్సీలో రూ. 47.7 లక్షలు) ఉంది. అయితే, ఈ కారును పూర్తిగా తయారైన యూనిట్‌ను దిగుమతి చేస్తున్న నేపథ్యంలో మన మార్కెట్లో ధర ఇంకా ఎక్కువగా ఉండోచ్చని భావిస్తున్నారు. స్కోడా తన సెడాన్ విభాగంలో ఆక్టేవియా కారును మొదటిసారిగా 2001లో లాంచ్ చేసింది. కార్బన్ ఉద్గారాల నిబంధనల కారణంగా 2023లో ఈ మోడల్‌ను కంపెనీ నిలిపేసింది. దేశంలో ప్రస్తుతం దాదాపు 1,00,000 ఆక్టేవియా కార్లు ఉన్నాయి. మళ్లీ ఇటీవల కంపెనీ నుంచి వచ్చిన కైలాక్ మోడల్ కారణంగా దేశీయ మార్కెట్లో స్కోడా బ్రాండ్‌కు ఆదరణ పెరిగింది. ముఖ్యంగా కైలాక్‌కు డిమాండ్ కారణంగా స్కోడా ఈ ఏడాది జనవరి-ఆగస్టు మధ్య దాదాపు 30,000 కైలాక్ కార్లను విక్రయించింది. మిగిలిన మోడళ్లలో 17,000 కుషాక్, స్లావియా కార్లు ఉన్నాయి. జనవరి-ఆగస్టు మధ్య కంపెనీ అమ్మకాలు దాదాపు 135 శాతం పెరిగాయి.

## ఖచ్చితమైన రాబడి కోసం బ్యాంక్ ఎఫ్‌డిలు..

# ప్రైవేట్ బ్యాంకుల నుండి అదనపు వడ్డీని పొందండి!




చాలామంది పెట్టుబడిదారులు, పెట్టుబడి పథకాల విస్తృత శ్రేణి అందుబాటులో ఉన్నప్పటికీ, బ్యాంక్ డిపాజిట్‌లు అందించే భద్రత కారణంగా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను ఇష్టపడతారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల కంటే ప్రైవేట్ బ్యాంకులు 0.5% నుండి 1% వరకు అదనపు వడ్డీ రేట్లను అందిస్తున్నాయి, ఇది రిస్క్-విముఖత కలిగిన పెట్టుబడిదారులకు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్‌లకు మరియు గ్రామీణ ప్రాంతాలలోని వారికి ఆకర్షణీయమైన ఎంపికగా నిలుస్తుంది.తప్పనిసరిగా స్థిరమైన మరియు హామీతో కూడిన రాబడిని కోరుకునే వారికి, బ్యాంక్ ఎఫ్‌డిలు ఆదర్శవంతమైన పెట్టుబడి మార్గాన్ని అందిస్తాయి. సీనియర్ సిటిజన్‌లు మరియు గ్రామీణ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు, తరచుగా సురక్షితమైన పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తారు, ఇప్పటికీ బ్యాంక్ ఎఫ్‌డిలను తమ ప్రాథమిక ఎంపికగా చూస్తారు. మార్కెట్ అస్థిరత నుండి మూలధనాన్ని రక్షించేటప్పుడు క్రమబద్ధమైన రాబడిని అందించే సామర్థ్యం ఈ ఆదరణకు కారణం. అయితే, ఎఫ్‌డిలో పెట్టుబడి పెట్టే ముందు, అందుబాటులో ఉన్న వివిధ ఎంపికల వడ్డీ రేట్లను సరిపోల్చడం చాలా ముఖ్యం. అనేక ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగ బ్యాంకులు 1, 3 మరియు 5 సంవత్సరాల కాలానికి వేర్వేరు వడ్డీ రేట్లను అందిస్తాయి. ఈ రేట్లను సరిపోల్చడం ద్వారా పెట్టుబడిదారులు తమ పెట్టుబడిపై అత్యధిక రాబడిని పొందడానికి సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవచ్చు. సారాంశంలో, బ్యాంక్ %ఖీణ%లు భద్రత మరియు స్థిరమైన రాబడిని కోరుకునే వారికి ఆచరణీయమైన మరియు నమ్మదగిన పెట్టుబడి సాధనంగా మిగిలి ఉన్నాయి. ప్రైవేట్ బ్యాంకుల ద్వారా అందించే మెరుగైన వడ్డీ రేట్లు, రిస్క్ లేకుండా తమ సంపదను పెంచుకోవాలనుకునే వారికి ఒక అదనపు ప్రయోజనాన్ని అందిస్తాయి. అందువల్ల, పెట్టుబడిదారులు తమ నిర్ణయాలను తీసుకోవడానికి ముందు అన్ని అవకాశాలను అంచనా వేయడం మరియు అత్యంత ప్రయోజనకరమైన ఎంపికను ఎంచుకోవడం చాలా అవసరం.

## కేఎల్ రాహుల్ భారీ సెంచరీ..

# ఆసీస్‌ను చిత్తు చేసిన భారత్



ఆస్ట్రేలియా- 'ఎ' జట్టుతో రెండో అనధికారిక టెస్టులో భారత్ ఘన విజయం సాధించింది. పర్యాటక జట్టును ఐదు వికెట్ల తేడాతో చిత్తు చేసింది. కేఎల్ రాహుల్ భారీ శతకం బాది జట్టు విజయంలో కీలక పాత్ర పోషించగా.. సాయి సుదర్శన్ సెంచరీతో అలరించాడు. ఇక కెప్టెన్ ధ్రువ్ జురెల్ సైతం అద్భుత అర్ధ శతకంతో ఆకట్టుకున్నాడు. భారత్- 'ఎ' జట్టుతో రెండు అనధికారిక టెస్టులు, మూడు అనధికారిక వన్డే సిరీస్‌లు ఆడేందుకు ఆస్ట్రేలియా టీమ్ ఇక్కడకు వచ్చింది. ఇందులో భాగంగా లక్నోలో తొలుత టెస్టులు జరుగగా.. మొదటి టెస్టు డ్రాగా ముగిసింది.

**ఫలితం తేలింది**

ఈ క్రమంలో మంగళవారం మొదలైన రెండో అనధికారిక టెస్టులో మాత్రం.. ఆఖరి రోజైన శుక్రవారం నాటి నాలుగో రోజు ఆటలో ఫలితం తేలింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన భారత్.. తొలుత బౌలింగ్ చేసింది. దీంతో బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్.. తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరు సాధించింది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ (74), జాక్ ఎడ్వర్డ్స్ (88), టాడ్ మర్ఫీ (76) అర్ధ శతకాలతో రాణించగా.. 97.2 ఓవర్లలో 420 పరుగులు చేసి ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్ ఐదు వికెట్లతో చెలరేగగా.. గుర్నూర్ బ్రార్ మూడు, మొహమ్మద్ సిరాజ్, ప్రసిద్ కృష్ణ ఒక్కో వికెట్ తమ ఖాతాలో వేసుకున్నారు. ఇక తమ తొలి ఇన్నింగ్స్‌లో భారత్ నిరాశపరిచింది. ఓపెనర్ కేఎల్ రాహుల్ (11)తో పాటు దేవ్‌దత్ పడిక్కల్ (1), కెప్టెన్ ధ్రువ్ జురెల్ (1), నితీశ్ కుమార్ రెడ్డి (1) పూర్తిగా విఫలమయ్యారు.

**ఆసీస్‌కు 226 పరుగుల భారీ ఆధిక్యం**

ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మరో ఓపెనర్ నారాయణ్ జగదీశన్ (38) ఓ మోస్తరుగా రాణించగా.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ 75 పరుగులతో సత్తా చాటాడు. ఆయుశ్ బదోని 21 పరుగులు చేశాడు. ఈ క్రమంలో 194 పరుగులు చేసి భారత్ ఆలౌట్ కాగా.. ఆసీస్‌కు 226 పరుగుల భారీ ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ఆస్ట్రేలియా ఈసారి 185 పరుగులకే చాపచుట్టేసింది. కెప్టెన్ నాథన్ మెక్‌స్వీనీ (85 నాటౌట్), వికెట్ కీపర్ జోష్ ఫిలిప్ (50) వల్లే ఈ మాత్రం స్కోరు చేయగలిగింది. భారత బౌలర్లలో మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్ మరోసారి ఆకట్టుకున్నారు. వీరిద్దరు చెరో మూడు వికెట్లు తీయగా.. యశ్ ఠాకూర్, సిరాజ్ తలా రెండు వికెట్లు పడగొట్టారు. ఇక తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కలుపుకొని ఆసీస్ భారత్ ముందు 412 పరుగుల (226o185) భారీ లక్ష్యం ఉంచింది. ఈ క్రమంలో గురువారం నాటి మూడో రోజు ఆట ముగిసే సరికి రెండు వికెట్ల నష్టానికి 169 పరుగులు చేసింది భారత్.

**రాహుల్, సాయి శతకాలు.. టార్గెట్ పూర్తి చేసిన భారత్**

అయితే, 74 పరుగుల వద్ద కేఎల్ రాహుల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. ఇక 169/2 ఓవర్‌నైట్ స్కోరుతో భారత్ నాలుగో రోజు ఆట మొదలుపెట్టగా.. రాహుల్ తిరిగి బ్యాట్ పట్టి మైదానంలో దిగాడు. మొత్తంగా 210 బంతులు ఎదుర్కొని 176 పరుగులతో అజేయంగా నిలిచాడు. మరోవైపు.. వన్‌డౌన్ బ్యాటర్ సాయి సుదర్శన్ (100) కూడా శతకం సాధించాడు. అయితే, నైట్ వాచ్‌మన్ మానవ్ సుతార్ (5) వచ్చీ రాగానే వెళ్లిపోగానే.. దేవ్‌దత్ పడిక్కల్ (5) మరోసారి నిరాశపరిచాడు. ఈ క్రమంలో రాహుల్‌కు తోడైన కెప్టెన్ జురెల్ 66 బంతుల్లో 56 పరుగులతో సత్తా చాటాడు. ఇక నితీశ్ కుమార్ రెడ్డి 16 పరుగులతో అజేయంగా నిలిచి రాహుల్‌తో కలిసి జట్టును విజయతీరాలకు చేర్చాడు.

**భారత్-'ఎ' వర్సెస్ ఆస్ట్రేలియా- 'ఎ' రెండో అనధికారిక టెస్టు సంక్షిప్త స్కోర్లు**

వేదిక: ఏకనా స్టేడియం, లక్నో
టాస్: భారత్.. తొలుత బౌలింగ్
ఆస్ట్రేలియా-ఎ: 420 %ు 185
భారత్-ఎ: 194 %ు 413/5
ఫలితం: ఐదు వికెట్ల తేడాతో ఆసీస్‌ను ఓడించిన భారత్.

# క్రీడా వాయిస్

## ఇండోపాక్ జట్లు ఫైనల్లో ఎన్ని సార్లు తలపడ్డాయి? ఎప్పుడెప్పుడు ఎవరెవరు గెలిచారంటే?



**దుబాయ్:** ఆసియాకప్‌లో ఆదివారం సెప్టెంబర్ 28వ తేదీన ఇండోపాక్ జట్లు ఫైనల్లో పోటీపడనున్నాయి. ఆసియాకప్ టోర్నమెంట్‌కు 41 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్నది. అయితే ఇప్పటి వరకు మల్టీనేషనల్ టోర్నీల్లో అయిదుసార్లు ఇండో, పాక్ జట్లు ఫైనల్లో తలపడ్డాయి. అయిదింటిలో పాకిస్థాన్ మూడు సార్లు ఫైనల్స్ గెలిచింది. తొలిసారి ఇండోపాక్ జట్లు వరల్డ్ చాంపియన్‌షిప్ క్రికెట్ ఫైనల్లో తలపడ్డాయి. ఆ టోర్నమెంట్ 1985లో జరిగింది. ఆ మ్యాచ్‌లో ఇండియా విజయం సాధించింది. చివరిసారి రెండు జట్లు 2017లో చాంపియన్స్ ట్రోఫీ ఫైనల్లో ఆడాయి. ఆ మ్యాచ్‌లో 180 రన్స్ తేడాతో పాకిస్థాన్ గెలుపొందింది.

**వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ క్రికెట్, 1984**

ఫస్ట్ బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 9 వికెట్లు కోల్పోయి 176 రన్స్ చేసింది. జావెద్ మియందాద్ 92 బంతుల్లో 48 రన్స్ చేశాడు. భారత బౌలర్ కపిల్ దేవ్ 23 పరుగులిచ్చి మూడు వికెట్లు, శివరామకృష్ణన్ 35 రన్స్ ఇచ్చి మూడు వికెట్లు తీసుకున్నారు. ఆ తర్వాత రవిశాస్త్రి 63, శ్రీకాంత్ 67 రన్స్ స్కోరు చేసి 8 వికెట్ల తేడాతో ఇండియాకు విజయాన్ని అందించారు. ఇండియా ఫస్ట్ బ్యాటింగ్ చేసింది. 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 245 రన్స్ చేసింది. సునీల్ గవాస్కర్ 134 బంతుల్లో 92 రన్స్ చేశాడు. అయితే పాకిస్థాన్ ఆ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. చివరి బంతికి జావెద్ మియందాద్ సిక్సర్ కొట్టి భారత్‌ను నిరాశ పరిచాడు. చేతన్ శర్మ బౌలింగ్‌లో అతను సిక్సర్ బాదాడు. మియందాద్ 114 బంతుల్లో 116 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు.

**ఆస్ట్రల్-ఆసియా కప్ ఫైనల్ 1994**

పాకిస్థాన్ ఫస్ట్ బ్యాటింగ్ చేసి 6 వికెట్లకు 250 రన్స్ స్కోర్ చేసింది. సయిద్ అన్వర్ 47, ఆమిర్ సోహెల్ 69, బాసిత్ అలీ 57 రన్స్ స్కోర్ చేశారు. చేజింగ్ ఇండియా తడబడింది. 211 పరుగులకే ఆలౌటైంది. వినోద్ కాంబ్లీ ఒంటిరి పోరాటం చేశాడు. అతను 56 రన్స్ స్కోర్ చేశాడు.

**ఐసీసీ టీ20 వరల్డ్‌కప్ ఫైనల్**

ఫైనల్లో గౌతం గంభీర్ కీలక ఇన్నింగ్స్ ఆడాడు. 54 బంతుల్లో 75 రన్స్ చేశాడు. రోహిత్ శర్మ కూడా 16 బంతుల్లో 30 రన్స్ చేశాడు. దీంతో ఇండియా 20 ఓవర్లలో 5 వికెట్లకు 157 రన్స్ చేసింది. దీనికి బదులుగా పాకిస్థాన్ ధీటుగా ఆడినా 152 రన్స్‌కే ఆలౌటైంది. మిస్బా ఉల్ హక్ ఒంటరి పోరాటం చేసినా ఓటమి తప్పలేదు.

**చాంపియన్స్ ట్రోఫీ 2017 ఫైనల్**

టోర్నీలో ఫేవరేట్‌గా పోటీలో దిగిన భారత్ అనూహ్యతి రీతిలో ఫైనల్లో ఓడింది. పాక్ బ్యాటర్ ఫకర్ జమాన్ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. అతను 114 రన్స్ స్కోర్ చేశాడు పాకిస్థాన్ నిర్ణీత ఓవర్లలో 4 వికెట్లకు 338 రన్స్ చేసింది. ఇక చేజింగ్ ఇండియా బ్యాటింగ్ లైనప్ తడబడింది. రోహిత్, విరాట్, ధావన్ వికెట్లను ఆమిర్ తీశాడు.



# అనగనగా ఒక రాజు.. నవ్వులు తెప్పిస్తోన్న నవీన్, మీనాక్షి!


జాతిరత్నాలు ఫేమ్ నవీన్ పోలిశెట్టి తాజాగా నటిస్తోన్న చిత్రం అనగనగా ఒక రాజు ఈ చిత్రంలో గుంటూరు కారం బ్యూటీ మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి బాక్సాఫీస్ బరిలో నిలిచింది. ఈ మూవీకి మారి దర్శకత్వం వహిస్తున్నారు. ఇప్పటికే టీజర్ రిలీజ్ చేయగా.. సినీ ప్రియులను తెగ నవ్వించేసింది. ఇంకా ఈ మూవీ రిలీజ్‌కు దాదాపు మూడు నెలలకు పైగానే సమయం ఉంది. అయినప్పటికీ మేకర్స్ ముందుగానే ప్రమోషన్స్ ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే సంక్రాంతి ప్రోమోను రిలీజ్ చేశారు. ఇందులో హీరో, హీరోయిన్లు నవీన్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి చాలా సరదాగా నవ్వులు పండించారు. సినిమా ప్రమోషన్‌లో 24 క్యారెట్స్ గోల్డ్ అంటూ ఫన్నీగా ప్రోమోలో మెప్పించారు. ఇంకెందుకు ఆలస్యం ఈ ప్రోమోను చూసి ఎంజాయ్ చేయండి. కాగా.. ఈ సినిమాను సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ మూవీకి మిక్కీ జె మేయర్ సంగీతమందిస్తున్నారు.

# అందాలతో కవ్విస్తోన్న కావ్య శ్రీ



బిగ్‌బాస్ సీజన్ 9 ఇప్పుడు మూడో వారం నడుస్తుంది. మొత్తం 15 మంది కంటెస్టెంట్స్ హౌస్ లోకి వెళ్లగా.. ఇప్పుడు 13 మంది ఉన్నారు. ఇక నిన్నటి ఎపిసోడ్ లో కామనర్ దివ్య నికితా హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇచ్చిన సంగతి తెలిసిందే. త్వరలోనే మరో సెలబ్రెటీ వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. బిగ్‌బాస్ సీజన్ 9 మూడో వారం ఎలిమినేషన్ సమయం దగ్గర పడింది. ఇప్పటికే మనీష్, శ్రష్టి వర్మ ఎలిమినేట్ కాగా.. ఇప్పుడు మరొకరు హౌస్ నుంచి బయటకు రానున్నారు. మరోవైపు వైల్డ్ కార్డ్ ఎంట్రీస్ స్టార్ట్ చేశారు. ఇప్పటికే కామనర్ దివ్య నికితా హౌస్ లోకి అడుగుపెట్టింది. ఇక త్వరలోనే సీరియల్ బ్యూటీ కావ్య శ్రీ హౌస్ లోకి వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఆమెతోపాటు మరో నలుగురు సైతం ఎంట్రీ ఇవ్వనున్నట్లు టాక్. అయితే ఇప్పటికే కావ్య శ్రీ పేరు కన్ఫార్మ్ అయినట్లు తెలుస్తోంది. బుల్లితెర ప్రేక్షకులకు కావ్య గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. తెలుగు జనాలకు ఇష్టమైన హీరోయిన్ ఈ అమ్మడు. గోరింటాకు, చిన్ని సహా పలు సీరియల్స్ ద్వారా తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కావ్య. అలాగే బిగ్ బాస్ సీజన్ 8 సమయంలోనూ ఈ అమ్మడు పేరు మారుమోగింది. సీజన్ 8 విన్నర్ నిఖిల్, కావ్య ఒకప్పుడు ప్రేమలో ఉన్నారు. కానీ కొన్నాళ్లకే వాళ్లిద్దరు విడిపోయారు. దీంతో సీజన్ 8 సమయంలో నిఖిల్ చేసిన కామెంట్స్..కారణంగా కావ్య పేరు తెగ వినిపించింది. ఇక ఇప్పుడు సీజన్ 9లోకి ఈ అమ్మడు వైల్డ్ కార్డ్ ఎంట్రీ ఇవ్వనున్నట్లు సమాచారం. అయితే మొదట్లో బిగ్ బాస్ లోకి రావడానికి ఒప్పుకొని కావ్య.. తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. దీంతో ఇప్పుడు ఆమె ఫోటోస్ నెట్టింట తెగ వైరలవుతున్నాయి.

## గోట్ ఫైట్ నేపథ్యంలో 'జాకీ'



భారతీయ సినిమాలో తొలిసారిగా మట్టి రేసింగ్ నేపథ్యంలో రూపొందిన 'మడ్డీ' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో తెలిసిందే. అదే విజయోత్సాహంతో మరింత ఆసక్తికరమైన కథాంశంతో, ప్రేక్షకులకు థ్రిల్‌ను పంచడానికి డా.ప్రగభల్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం 'జాకీ'. పీకే7 స్టూడియోస్ సమర్పణలో డైరెక్టర్ డా౹౹ ప్రగభల్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రమిది. ఈ మూవీకి సంబంధించిన ఫస్ట్ లుక్ విడుదల అయింది. 'వినుత్నమైన కథతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో గోట్స్ ఫైట్ ఆసక్తికరంగా ఉంటాయి. ముఖ్యంగా మధుర్కైలో సాంప్ర దాయంగా కొనసాగుతున్న ఈ గోట్ ఫైట్ చుట్టూ అల్లుకున్న కథతో దీన్ని తెరకెక్కించాం. కేవలం ఫైట్స్ మాత్రమే కాదు అద్భుతమైన భావోద్వేగాలతో ప్రేక్షకులను కట్టిపడేసేలా ఈ సినిమా ఉంటుంది. రియల్ లోకేషన్స్‌లో చిత్రీకరించడమే కాకుండా 2022 నుంచి అక్కడి సాంస్కృతి సాంప్రదాయాలను అర్థం చేసుకోవడానికి అదే ప్రాంతంలో ఉన్నాను. సహజ సిద్దంగా చిత్రీకరించేందుకు అక్కడి ప్రజలతో మమేకమై, ప్రతీదీ తెలుసుకొని జాగ్రత్తగా షూట్ చేశాం' అని దర్శకుడు ప్రగభల్ చెప్పారు.

# అధికార మదం తలకెక్కిన బాలకృష్ణ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- అఖిల భారత చిరంజీవి యువత**






అసెంబ్లీ వేదికగా మెగాస్టార్ చిరంజీవిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ వెంటనే చిరంజీవికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు రవణం స్వామి నాయుడు ఒక లేఖను విడుదల చేశారు. అసెంబ్లీ సాక్షిగా మెగాస్టార్ శ్రీ చిరంజీవి గారిని ఉద్దేశించి వ్యంగంగా మాట్లాడిన నందమూరి బాలకృష్ణ గారు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలి. తనను తాను అతీత శక్తిగా భావించుకుంటూ నందమూరి బాలకృష్ణ గారు మెగా కుటుంబంపై గతంలో కూడా అనేక సార్లు అవమానకరంగా మాట్లాడటం జరిగింది. వివాదాలకు దూరంగా ఉండే మా చిరంజీవి గారు ఎప్పుడూ వాటిపై స్పందించలేదు. అభిమానులుగా మేము కూడా ఆయన మనసెరిగి సంయమనం పాటించాము. బాలకృష్ణ గారి కుటుంబం తీవ్ర వేధింపులకు గురై, జైలు పాలైనప్పుడు అండగా నిలుచుందీ%ో% ఆయన కుటుంబం అధికారంలోకి రావడానికి అహర్నిశలూ కృషి చేసింది మెగా కుటుంబమే అన్న విజ్ఞత మరిచి, అధికార మదం తలకెక్కించుకున్న బాలకృష్ణ గారు నేడు చట్టసభల్లో సైతం చిరంజీవి గారి ప్రతిష్టను దిగజార్చేవిధంగా మాట్లాడేందుకు తెగించారు. ఈ వ్యాఖ్యలు మా దైవం చిరంజీవి గారిని సైతం బాధించాయని ఆయన ప్రతిస్పందన ద్వారా అర్థమవుతోంది. మెగా కుటుంబం అండగా నిలవకపోయుంటే మీ పరిస్థితి ఎంత దారుణంగా ఉండేదో ఒక్కసారి ఊహించుకుంటే మంచిదని హితవు పలుకుతున్నాం. మరోసారి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడితే మెగా అభిమానుల తీవ్ర ఆగ్రహాన్ని చవిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని విన్నవిస్తున్నాం. చిరంజీవి అభిమానులుగా మేము సైతం బాలకృష్ణ వైఖరిని, వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. వెంటనే బాలకృష్ణ గారు స్పందించి, బహిరంగ క్షమాపణలు తెలపాలని డిమాండ్ చేస్తున్నాం. లేని యెడల బాలకృష్ణ గారు ప్రజాక్షేత్రం తీవ్ర నిరసనలు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తుందని హెచ్చరిస్తున్నాం. అంటూ అఖిల భారత చిరంజీవి యువత తెలిపింది.




# అఫీషియల్.. 'ఓజీ' మొదటి రోజు కలెక్షన్లు ఎంతంటే.!

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన తాజా చిత్రం 'ఓజీ' గురువారం ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ సినిమా మొదటిరోజు కలెక్షన్స్‌ని చిత్రబృందం సోషల్ మీడియాలో ప్రకటించింది. ఈ చిత్రం మొదటిరోజు రూ.154 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్రబృందం ప్రకటించింది. దీంతో మొదటిసారి పవన్ కళ్యాణ్ డే1లో రూ.100 కోట్లు కలెక్షన్లు సాధించిన హీరోగా రికార్డులకెక్కాడు. సుజిత్ దర్శకత్వం వహించిన ఈ సినిమాను డీవీవీ ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌పై దానయ్య నిర్మించాడు. గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రంలో ఇమ్రాన్ హష్మీ విలన్‌గా నటించగా, హీరోయిన్‌గా ప్రియాంక అరుల్ మోహన్ పవన్ సరసన కథానాయికగా నటించింది. అర్జున్ దాస్, ప్రకాష్ రాజ్, శుభలేఖ సుధాకర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రల్లో మెరిశారు.



# రూ.100కోట్ల వసూళ్లు.. నేడు ఓటీటీలో స్ట్రీమింగ్

మాలీవుడ్ ఇండస్ట్రీ రికార్డ్ ను తన పేరుతో రాసుకున్న మోహన్ లాల్ ఇటీవల తుడరమ్‌తో బ్లాక్ బస్టర్ అందుకున్నాడు. ఆ సినిమా రిలీజ్ అయిన కొద్దీ రోజుల గ్యాప్ లోనే హృదయపూర్వం అనే మరో ఫ్యామిలీ ఓరియెంటెట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఓనమ్ కానుకగా హృదయ పూర్వం వరల్డ్ వైడ్ గ రిలీజ్ అయింది. ఎంపురాన్, తుడారమ్ తో డబుల్ హండ్రెడ్ క్రోర్ చిత్రాలను దింపిన లాలట్టన్.. హృదయపూర్వం హ్యాట్రిక్ హిట్ అందుకున్నాడు. ఓనం రోజు అనేక సినిమాలు రిలీజ్ అయిన కూడా హృదయపూర్వం సూపర్ హిట్ టాక్ తో రూ. 100 కోట్లకు పైగా కలెక్షన్స్ రాబట్టి బ్లాక్ బస్టర్ గా నిలిచింది. కాగా ఇప్పుడు ఈ సినిమా డిజిటల్ ప్రీమియర్ కు వచ్చేసింది. ఓటీటీలో మలయాళ సినిమాలకు ఉండే క్రేజ్ వేరు. అందుకే వీకెండ్ వస్తుందంటే.. మాలీవుడ్ మూవీస్ కోసం ఈగర్లీ వెయిట్ చేస్తుంటారు. ఎవ్రీ ఫ్రైడేలాగా ఈ వీకెండ్ కూడా మలయాళ స్టార్ మోహన్ లాల్ నటించిన హృదయ పూర్వం డిజిటల్ స్ట్రీమింగ్ కు వచ్చింది. రిలీజ్ కు ఈ ముందే ఈ సినిమా డిజిటల్ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ జియో హాట్ స్టార్ కొనుగోలు చేసింది. థియేటర్ సూపర్ హిట్ అయిన ఈ సినిమా ఆగస్టు 28న రిలీజ్ కాగా నాలుగు వారల అనంతరం సెప్టెంబర్ 26 అనగా ఈ రోజు నుండి జియో హాట్ స్టార్‌లో స్ట్రీమింగ్ కాబోతుంది. మలయాళంతో పాటు తెలుగు, తమిళ్. కన్నడ, హిందీ వంటి పాన్ ఇండియా భాషల్లో హృదయపూర్వంను స్ట్రీమింగ్ చేస్తోంది హాట్ స్టార్.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com